తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam,, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-3-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 51 పేజీలు: 16 వెల: 6.50

AM/NS INDIA





## శంకుస్థాపన మహోత్సవం

AM/NS INDIA సమీకృత ఉక్కు పరిశ్రమ, రాజయ్యపేట, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్

23 మార్చి 2026, సోమవారం



అవసరమయ్యే దాదాపు 700 రకాలకు పైగా ఉక్కు ఉత్పత్తులు తయారు చేసే అంతర్జాతీయ అగ్రగామి ఉక్కు ఉత్పత్తిదారులు ఆర్సెలార్ మిట్టల్ మరియు నిప్పాన్ స్టీల్స్ సంయుక్త భాగస్వామ్య సంస్థ AM/NS India, భారత ఉక్కు మంత్రిత్వ శాఖ నుంచి గ్రీన్ స్టీల్ సర్టిఫికేషన్ పొందిన సమీకృత ఉక్కు పరిశ్రమ ఇది. సురక్షితమైన, నూతన ఆవిష్కరణలతో కూడిన సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పని చేసే సంస్థ ఇది.

### ఈ బృహత్ ప్రాజెక్టు తొలి దశ:

- రూ.70,000 కోట్లకు పైగా పెట్టుబడితో ఎన్నో ప్రత్యేకతలు ఉన్న గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు ఇది.
- 8.2 MTPA సామర్థ్యంతో అధునాతన భారత దేశానికి ఉపకరించే నూతన ఉక్కు ఉత్పత్తి.
- 1,00,000 మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి కల్పన.

శ్రీ నరేంద్ర మోదీ
గౌరవ భారత ప్రధాని

శ్రీ నారా చంద్రబాబునాయుడు
గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి




SMARTER STEELS
BRIGHTER FUTURES

#ChooseSpeedChooseAP



ఆదివారం మగ్గం నేస్తున్న మంత్రి సవిత

# చేనేతల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ: మంత్రి సవిత

**విజయవాడ.మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని చేనేత కళాకారుల అభివృద్ధి, సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత, జౌళి మంత్రి ఎస్. సవిత తెలిపారు, స్థానిక శేషసాయి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న గాంధీ బునకర్ మేళా (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన) - 2026ను సాయంత్రం రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్. సవిత సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేరకు చేనేత రంగానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. చేనేత కార్మికుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం, వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు. చేనేత రంగ అభివృద్ధి కోసం ముడి సరుకులపై సబ్సిడీ, నెట్ ఫండ్ అందజేస్తూ, ఆధునిక డిజైన్లపై శిక్షణ అందిస్తున్నామన్నారు. పనిముట్ల కొనుగోలుకు 90 శాతం వరకు సబ్సిడీ కల్పించడం ద్వారా కార్మికుల ఉత్పాదకతను పెంచుతున్నామన్నారు.వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10 అవార్డులలో 4 అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం అన్నారు. ఈ ప్రదర్శనలో రాష్ట్రంలోని వెంకటగిరి, ధర్మవరం,ఉప్పాడ, మంగళగిరి, పొందూరు, చీరాల, పెడన, మాధవరం, మదనపల్లి ప్రాంతాల చేనేత కళాకారులు, దేశవ్యాప్తంగా ఇక్కడ 112 స్టాల్స్ ఏర్పాటు చేస్తే అందులో రాష్ట్రానికిచెందినవి 47 స్టాల్స్ ఉన్నాయన్నారు. ఎన్నికల హామీ మేరకు 50 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు నెలకు 4,000 పెన్షన్ అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 1 నుండి చేనేతలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్ మగ్గాలకు 500 యూ నిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తు న్నామన్నారు.

# ఇజ్రాయెల్ అణుకేంద్రాలపై ఇరాన్ దాడులు

>> ఇప్పటివరకూ అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు తమ దేశంలోని 88 వేల ఆవాసాలపై దాడులుచేసాయని, అందుకు ప్రతీకారం తప్పదని ఇరాన్ హెచ్చరించింది. బాగ్దాద్‌లోని ఇరాకి నిఘా కేంద్రంపై దాడి జరిగింది. ఒకఅధికారి కూడా చనిపోయినట్లు ఇరాక్ ప్రకటించింది. ఇదిలా ఉంటే హర్మూజ్ జలసంధిని పునరుద్ధరించకపోతే ఇరాన్‌లోని భారీ విద్యుత్‌కేంద్రాలన్నింటిపైనా దాడులుచేస్తామని, 48 గంటల్లో హర్మూజ్‌ను పునరుద్ధరించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇచ్చిన



అల్టిమేటమ్‌పై ఇరాన్‌కూడా అదే స్థాయిలోస్పందించింది. అమెరికా మిత్రదేశాల్లోని జలశుద్ధికేంద్రాలు, పర్యాటక స్థావరాలే లక్ష్యంగా దాడులుచేస్తామని హెచ్చరించింది. మరోవైపు అమెరికా యుద్ధం ముగింపువైపే ఆసక్తి చూపుతోంది. ఆయుధ సంపద కరిగిపోవడం, మరిన్ని కొత్త ఆయుధాలకు భారీ నిధులు అవసరమని సెంట్‌కామ్ ఇప్పటికే ప్రతిపాదనలుచేయడం, దీనికితోడు స్వదేశంలోనే ఇరాన్‌పై యుద్ధం పట్ల అమెరికాలో విముఖత పెరుగుతుండటం వంటివి ట్రంప్ యుద్ధవిరమణకు చర్చలవైపు మళ్లించింది. యుద్ధం మొదలైఆదివారానికి 23 రోజులు దాటినప్పటికీ ఎక్కడా తగ్గుతున్న దాఖలాలు కనిపించడంలేదు. ఇపుడు కొత్తగా ఇంధన కేంద్రాలు టార్గెట్ అవుతున్నాయి.

ఇజ్రాయెల్‌ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఆదివారం అరద్‌లోని ఇరాన్‌క్షిపణి దాడిచేసని ప్రాంతాన్ని సందర్శించారు. గడచిన 48 గంటల్లో కూడా ఇరాన్ పౌర నివాసప్రాంతాలను టార్గెట్‌గాచేసిందని, సామూహిక హత్యలను అస్త్రంగా మలుచుకుంటోందని నెతన్యాహు ఆరోపించారు. జెరూసలెంలో మతపరమైన కేంద్రాలపైనా దాడులుచేస్తోందని ఆరోపించారు. ఇపుడు ఖండాంతర క్షిపణులను నాలుగువేల కిలోమీటర్లదూరంలోని డీగో గార్షియపై కూడా ప్రయోగిస్తోందని అన్నారు. ఇప్పటికే యూరోపియన్ దేశాలు, సైప్రస్‌పైనా దాడులుచేసాయని, అంతర్జాతీయ రవాణారూటును నిలిపివేసి ప్రపంచాన్ని మొత్తం తమ గుప్పిట్లోకి తీసుకోవాలనిచూస్తోందని, ప్రపంచాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తోందని ఆరోపించారు. ఇందులోభాగంగానే ఇపుడు సమర్థుడైన కొత్త మధ్యవర్తికోసం అమెరికా అన్వేషిస్తోంది. నాతాంజ్‌లోని అణుశుద్ధికేంద్రంపై దాడి జరిగినప్పటికీ చుట్టుపక్కల్లో రేడియేషన్‌ప్రభావం ఏమీ లేదని అంతర్జాతీయ అణు ఏజెన్సీ ఛీఫ్ చెప్పడంతో ఇరాన్‌ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అలాగే డిగోగార్షియాలపై మేం దాడిచేయలేదని తమ క్షిపణులన్నీ రెండువేల కిలోమీటర్లపరిధిలోనివేనని ఇరాన్‌ప్రకటించింది.

ఇదిలా ఉంటే ట్రంప్ ఇచ్చిన 48 గంటల గడువు ప్రకటనకు ముందే ఇరాన్ సంచలనప్రకటన విడుదలచేసింది. శతృదేశాలు మినహా మిగిలిన అన్ని దేశాల నౌకలు హర్మూజ్‌నుంచి వెళ్లేందుకు అనుమతిస్తున్నట్లుప్రకటించింది. ఆదిశగానే ఏర్పాట్లుచేసుకోవాలని వెల్లడించింది. అమెరికా, గల్ఫ్‌దేశాల నౌకలను మాత్రం అడ్డుకుంటామని, ఉల్లంఘించి వెళ్లాలనుకుంటే పేల్చివేస్తామని ఇరాన్ ఐఆర్‌జిసి ప్రకటించింది. ఇదిలా ఉంటే హర్మూజ్‌జలసంధిని తెరిపించేక్రమంలో అమెరికాకు మద్దతుగా బ్రిటన్ అణుజలాంతర్గామిని పంపిస్తోంది. హర్మూజ్ జలసంధికి సమీపంలోనే ఈనౌకను లంగర్‌వేసారు. అదేవిధంగా భారత్‌కు వచ్చే నౌకలన్నింటికీ హర్మూజ్‌జ లసంధింలో ఎలాంటి ఆందోళన ఎదురుకాలేదు. భారత్‌కు సజావుగా నౌకల రాకపోకలు కొనసాగాయి.

# 25న జీవన్ రెడ్డి రాజీనామా

**హైదరాబాద్,మార్చి 22,ప్రభాతవార్త:**"ఆత్మాభిమానం చంపుకొని, అవమానాలను భరిస్తూ పార్టీలో కొనసాగలేను.మీకో దండం మీ పార్టీకోదండం, పార్టీలో గౌరవం లేని చోట ఉండటం కంటే బయటకు రావడమే మంచిదని నిర్ణయించుకున్నాను." అంటూ నిన్న మంత్రులకు తెగేసి చెప్పిన జీవన్‌రెడ్డి మార్చి 25న తన భవిష్యత్ కార్యకర్తలతో సమావేశం కాబోతున్నారు. 1984 నుంచి కాంగ్రెస్ పార్టీలో ఆయన కొనసాగుతూ వస్తున్నారు. 1983లో ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ఎక్సైజ్‌శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు.నాదెండ్ల భాస్కర్‌రావు మంత్రి వర్గంలో పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేశారు. 1985లో కాంగ్రెస్ అభ్యర్థిగా జగిత్యాలలో పోటీ చేసి టిడిపి అభ్యర్థి గొడిశాల రాజేశం గౌడ్ చేతిలో ఓటమిపాలైనా ఆయన కాంగ్రెస్‌లోనే కొనసాగినారు. 1989లో జీవన్‌రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచి,1994లో ఓటమిపాలైనారు.అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే రాష్ట్ర చేనేత జౌళీశాఖ మంత్రిగా వ్యవహరించిన ఎల్.రమణ పార్లమెంట్ సభ్యుడిగా కరీంనగర్ నుంచి ఎన్నిక కావడంతో జరిగిన 1996లో జరిగిన ఉప ఎన్నికలలో ఆయన తిరిగి ఆయన గెలిచి 2009వరకు వైఎస్ఆర్ కేబినెట్‌లో రోడ్లు భవనాలుశాఖ మంత్రిగా పనిచేశారు. 2009లో ఎల్ రమణ చేతిలో ఓటమిపాలైనారు. 2014లో టిఆర్ఎస్ ప్రభంజనం ఎదిరించి జీవన్‌రెడ్డి విజేతగా నిలిచారు. 2018లో జరిగిన ఎన్నికలలో ఓటమిపాలైనప్పటికి ఆదిలాబాద్,కరీంనగర్,నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఆయన ఎమ్మెల్సీగా గెలుపొందారు. 2023 శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యేగా, 2024 నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చినప్పటికి ఆయన ఓటమిపాలైనారు. దీనితో కాంగ్రెస్ జీవన్‌రెడ్డి నాయకత్వంపై విశ్వాసం కోల్పోయింది. జగిత్యాలలో బిఆర్ఎస్ నుంచి ఎన్నికైన డా.సంజయ్‌ను పార్టీలోకి తీసుకోవడంతో జీవన్‌రెడ్డికి ఆగ్రహం కలిగించింది. గత 20 నెలలుగా పార్టీ పిరాయింపులపై ఆయన పార్టీ అధినాయకత్వంపై విభేదిస్తూ వచ్చారు. ఇక పార్టీల ఇమడలేక ఆయన అనుచరులకు ఆదివారం పత్రికా ప్రకటనతో విజ్ఞప్తి చేశారు.నాలుగు దశాబ్దాలకుపైగా, నాతో కలిసి ప్రయాణం చేసిన రాజకీయ సహచరులు, కార్యాచరణ కోసం తనతో సమావేశం కావాలని కోరారు.

# ఇదో పరీక్ష.. పాస్ అవుదాం

>> గొలుసులను దెబ్బతీస్తున్న నేప థ్యంలో దేశీయంగా పెట్రోలియం, విద్యుత్, ఎరువుల లభ్యతను ప్రధాని నరేంద్ర మోడీ ఆది వారం కీలక సమీక్ష నిర్వహించారు. దేశవ్యాప్తంగా వనరుల పంపిణీ వ్యవస్థలో ఎక్కడా అంత రాయం కలగకూడదని అధికారులను ప్రధాని ఆదేశించారు. పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువుల కొరత రాకుండా చూడటం ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత. వనరుల రవాణాకు సంబంధించి సమర్థవంతమైన లాజిస్టిక్స్ వ్యవస్థను నిర్వహించాలని ప్రధాని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల హెచ్చుతగ్గులను నిశితంగా గమనిస్తూ, వినియోగదారులకు, పరిశ్రమలకు భారం కలగకుండా తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.దేశవ్యాప్తంగా నిరంతర సరఫరా, సమర్థ పంపిణీపై మంత్రులతో ప్రధాని మోదీ చర్చించారు. గ్యాస్, పెట్రోల్ , ఎరువుల సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలన్న ప్రధాని, సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సంక్షోభ పరిస్థితులపై ప్రధాని మోదీ స్పందిస్తూ. ఇది మన దేశ సామర్థ్యానికి, సహనానికి ఒక కీలక పరీక్ష అని అభివర్ణించారు. పశ్చిమ ఆసియా సంఘర్షణ వల్ల తలెత్తిన ఇంధన సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రజా చైతన్యం, ప్రభుత్వ కృషీ తోడవాలని ఆయన ఆకాంక్షించారు. సరఫరా గొలుసులో తలెత్తే అడ్డంకులను అధిగమించేందుకు నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన హామీ ఇచ్చారు. ప్రపంచ ఇంధన రవాణాలో దాదాపు 20 శాతం వాటా కలిగిన హర్మూజ్ జలసంధి ప్రస్తుతం ప్రధాన ఆందోళనకర అంశంగా మారింది. ఇరాన్ ఈ మార్గంపై పట్టు సాధించి నౌకల రాకపోకలను పరిమితం చేయడం వల్ల భారతదేశానికి చేరే చమురు సరఫరాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న దాడులు, ప్రతీకార దాడుల వల్ల ఈ కీలక జలమార్గం యుద్ధ భూమిగా మారింది. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రధాని మోదీ దౌత్యపరమైన వ్యూహాలను కూడా అమలు చేస్తున్నారు. సంఘర్షణ మొదలైనప్పటి నుండి ఆయన సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, కువైట్, జోర్డాన్ వంటి గల్ఫ్ దేశాలతో పాటు ఫ్రాన్స్, మలేషియా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల అధినేతలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రాంతీయ శాంతిని పునరుద్ధరించడం ద్వారా ప్రపంచ ఇంధన భద్రతను కాపాడాలని భారత్ కోరుతోంది. అత్యవసర కేబినెట్ సమావేశానికి కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, జైశంకర్, రామ్మోహన్ నాయుడు, హర్దీప్ సింగ్ పూరి, శరభానంద సోనోవాల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్‌లు హాజరయ్యారు.

# ఎపిఐఐసి భూముల తొలగింపు

>> పట్టా భూములు ఉండగా వీటి మ్యుటేషన్ కు అనుమతించారు. రెవెన్యూ రికార్డులు, లేదా వెబ్‌ల్యాండ్‌లో ఏపీఐఐసీ పేరుమీద భూములను మార్చాలని ఆదేశించారు. తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. సబ్ రిజిస్ట్రార్‌ల ద్వారా నిషేధిత జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. పారిశ్రామిక అవసరాల కోసం ఏపీఐఐసీ కేటాయించిన 70 వేల ఎకరాల భూములు రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ కింద ఖనిషేధిత ఆస్తుల జాబితాఖిలో ఉన్నాయి. వీటివల్ల ఈ భూముల్లో పరిశ్రమలు స్థాపిస్తున్న వారు వారి ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందలేకపోతున్నారు. అలాగే, అధికారికంగా భూ కొనుగోలు లేదా లీజు ఒప్పందాలు చేసుకోవడానికి వీలు పడకపోవడంతో పాటు, పరిశ్రమల నిర్మాణం పూర్తయ్యాక కూడా యాజమాన్య హక్కులపై అనిశ్చితి నెలకొంటోంది. ఈ సాంకేతిక ఇబ్బందుల వల్ల రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం బాగా ఆలస్యమై, పెట్టుబడులు రావడం, స్థానికులకు ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారింది.ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకుగాను ఏపీఐఐసీ భూములను 22ఏ జాబితా నుంచి తొలగించాలని ఇటీవల రాష్ట్ర మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. అందుభాగంగా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయంతో పారిశ్రామికవేత్తలకు లైన్ క్లియర్ అవ్వడమే కాకుండా, బ్యాంకుల్లో లోన్లు తెచ్చుకుని ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి వీలవుతుంది.

# ఉపరితల ఆవర్తనం: నేడు వర్ష సూచన

**విజయవాడ,మార్చి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఈ నెల 23న పలు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మరికొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. సోమవారం నాడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. అలాగే బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించింది. ప్రజలు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించింది.

# అమెరికా మాపై దాడులు చేస్తే మేం భారత్‌పై దాడులు చేస్తాం

## పాకిస్థాన్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్



**కరాచి, మార్చి 22:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ పాకిస్థాన్ మాజీ దౌత్యవేత్త అబ్దుల్ బాసిత్ భారత్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. ఒకప్పుడు భారత్‌లో పాక్ హైకమిషనర్‌గా పని చేసిన ఆయన ఏకంగా భారత మెట్రో నగరాలపై అణు దాడులు చేస్తామంటూ బహిరంగ హెచ్చరికలు చేసారు. అమెరికా తమ అణు కార్యక్రమాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తే భారత్‌లో ఢిల్లీ, ముంబైలపై బాంబులు వేస్తామని చెప్పారు. తాజాగా నిర్వహించిన ఒక చర్చా కార్యక్రమంలో పాల్గొన్న అబ్దుల్ బాసిత్ అమెరికా లేదా ఇజ్రాయెల్ నుంచి పాకిస్థాన్‌కు ఏదైనా ముప్పు వాటిల్లితే భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటామనిఅన్నారు. ఒకవేళ అమెరికా మా అణు కార్యక్రమాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తే ప్రతీకారంగా మేం ఢిల్లీ, ముంబై వంటి భారత నగరాలపై బాంబులు వేస్తామని నోరు పారేసుకున్నారు. అమెరికాపై కోపాన్ని భారత్‌పై చూపించాలనడానికి ఆయన ఒక వితండ వాదం చేసారు. అమెరికా మాపై దాడిచేస్తే గల్ఫ్ దేశాల్లో ఉన్న వారి స్థావరాలపై గానీ, ఇజ్రాయెల్‌పై గానీ దాడులు చేయడం మాకు భౌగోళికంగా కష్టతరం కావచ్చు. భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం మాకు చాలా సులువు. మరో ఆలోచన లేకుండా భారత్‌పై దాడులకు దిగుతాం. ఇందుకు పాకిస్థాన్ ఏ మాత్రం వెనకాడదని బాసిత్ వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ తన అణుకార్యాచరణపరంగా ఆందోళన చెందుతోంది. ఈ క్రమంలో బాసిత్ ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. గతంలోనూ ఆయన కాశ్మీర్ అంశంపై, భారత విదేశాంగ విధానంపై అనేకసార్లు విషం చిమ్మారు.

# ఇక ప్లాస్టిక్ రోడ్లు!

>> పిట్టాడ రోడ్‌లో 9.2 కి.మీ, శ్రీకాకుళం జిల్లాలోని ఉప్పినివలస నుంచి హనుమపేట, ఓవీ పేట, చీడివలస మీదుగా గుట్టవల్లి వెళ్లే రోడ్డులో 7.30 కి.మీ., అనకాపల్లి జిల్లాలోని తుమ్మపాల నుంచి దిబ్బపాలెం, వూడేరు మీదుగా వెళ్లే ఏపీ రోడ్డులో 7.60 కి.మీ., డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో శివకోడు మానేపల్లి రోడ్‌లో 1 కి.మీ., పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరంఎల్‌వీఎన్ పురం రోడ్‌లో 2.60 కి.మీ., ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ పొక్కునూరు రోడ్‌లో 5 కి.మీ., ప్రకాశం జిల్లాలోని పొదిలి మార్కాపురం రోడ్‌లో 5.7 కి.మీ., తిరుపతి జిల్లాలో బైరాజు కండ్రిగ రామాపురం రోడ్‌లో 4.10 కి.మీ. మేర ప్లాస్టిక్ రోడ్లు నిర్మించనున్నారు. ఇటీవలే వీటికోసం జిల్లాలవారీగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, కాంట్రాక్ట్ సంస్థలను ఎంపిక చేశారు. సాధారణంగా రోడ్డు నిర్మించాక రెన్యువల్ పనులు ఐదేళ్ల చేస్తారు. ఈ క్రమంలో పాత రోడ్డు మీద తారు, బిటుమిన్‌తో కొత్త లేయర్ వేస్తారు. డానిష్ ఫైబర్ టెక్నాలజీలో బిటుమిన్ మిక్స్‌లో అరమిడ్, పాలియోలెఫిన్ అనే ఫైబర్‌ను కలుపుతారు. దీనిని డానిష్ అస్ఫాల్ట్ రీఇన్ఫోర్సింగ్ టెక్నాలజీగా పేర్కొంటారు. ఈ విధంగా వేసిన రోడ్డు బలంగా ఉండటమే కాకుండా, వర్షపునీరు దానిలోకి ఇంకకుండా డానిష్ ఫైబర్ అడ్డుకుంటుంది. దీనివల్ల రోడ్డు ఎక్కువ కాలం ఉపయోగంలో ఉంటుంది. ఈ విధానాన్ని డెన్మార్క్‌లో అభివృద్ధి చేశారు. ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి నియోజకవర్గం బనగానపల్లె పరిధిలో గత సంవత్సరం జులైలో ముదిగేడుసంజామల రాకపోకలకు కి.మీ.లో ప్రయోగాత్మకంగా ఈ విధమైన రోడ్డు నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 16 రోడ్లలో ఈ టెక్నాలజీ వినియోగించనున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. రోడ్డు చాలా కాలంపాటు మన్నికగా ఉండేందుకు, వర్షాలకు రోడ్డుపై నీరునిలిచినప్పటికీ ఆ నీరు రోడ్డులోపలికి ఇంకిపోకుండా ఉండేందుకుప్లాస్టిక్ తోడ్పడుతుంది. దీనికోసం ప్లాస్టిక్ టెక్నాలజీలో వృథాగా పడేసిన ప్లాస్టిక్‌ను బిటుమిన్‌మిక్స్‌లో కలిపి వినియోగిస్తారు. 2 టెక్నాలజీలతో వేసినరోడ్లకు 7 నుంచి 8 ఏళ్ల వరకు రెన్యువల్ చేయాల్సిన అవసరం ఉండదు.వర్షాల ధాటికి రోడ్లమీద ఏర్పడే గుంతలను పూడ్చేందుకు ఈ సంవత్సరం ఎకోఫిక్స్ రెడీమిక్స్‌ను ఉపయోగించనున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. దీనికోసం స్టీల్ స్లాగ్ అనే వ్యర్థాన్ని ఉక్కు ఫాక్టరీల నుంచి సేకరించి, దానికి కొన్ని కెమికల్స్ జోడించి ప్రాసెస్ చేసి, తారు, కంకరతో కలిపి మోడిఫైడ్ బిటుమిన్‌గా మలుస్తారు. ఆ తర్వాత ఇలా తయారు చేసిన మిశ్రమాన్ని ఒక్కో సంచిలో 30 కిలోల వరకు నింపి పెడ్తారు. దీంతో గుంతలను పూడుస్తారు. ఈ ఎకోఫిక్స్ రెడీమిక్స్ వర్షాకాలంలో కూడా గుంతలను పూడ్చడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీని రుముక గ్లోబల్ ఎకోఫిక్స్ అనే కంపెనీ సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఆర్ఆర్ఐ)తో కలిసి అభివృద్ధిచేసింది. గుజరాత్ రాష్ట్రంలోని సూరత్‌లో ప్లాంట్ ఏర్పాటుచేసి, అక్కడి నుంచి సరఫరా చేస్తుంది. తయారైన 6 నెలల్లో ఈ ఎకోఫిక్స్ రెడీ మిక్స్ మిశ్రమాన్ని వినియోగించాలి. ఆర్అండ్‌బీ అధికారులు ఈ ఏడాది 50 వేల బ్యాగుల రెడీమిక్స్ బ్యాగ్‌లను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతించింది. వీటిని మే నెలలో రాష్ట్రానికి రప్పించనున్నారు. జూన్ నుంచి వర్షాలతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడిన చోట్ల దీనిని వినియోగించనున్నారు. ఒక్కో కేజీ ఎకోఫిక్స్ మిశ్రమానికి రూ.13చొప్పున వెచ్చిస్తున్నారు.



ఎదురెదురుగా ఢీకొన్న కార్లు

# యర్నగూడెం జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

## ముగ్గురు మృతి, నలుగురికి గాయాలు

**దేవరపల్లి,మార్చి 22ప్రభాతవార్త:**తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెం 16 నెంబర్ జాతీయ రహదారిలోని గండి చెరువు సమీపంలో ఫ్లైఓవర్ పై ఆదివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు ఘటనా స్థలంలోనే మరణించగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.రాజమండ్రి వైపు నుండి ఏలూరు వైపు వెళుతున్న ఎర్టికా కారు అదుపుతప్పి డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న మరొక కారు ను ఢీ కొట్టడంతో ఎర్టికా కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మరొక కారులో ప్రయాణిస్తున్న ఒకరు మృతిచెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న దేవరపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ఈ దుర్ఘటనలో కాకినాడకు చెందిన సియాదుల సత్యనారాయణ, మామిడాల నారాయణమూర్తి, ఏలూరుకు చెందిన మహమ్మద్ సయ్యద్ చిత్తి మరణించారు. కాకినాడకు చెందిన బళ్ల చిట్టిబాబు,యండకుదుటి విజయ, కోట్నీ వెంకటరావు, గొడుగుపాటి రాఘవులు గాయపడ్డారు.పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నెలాఖరుకు పోలవరం డయాఫ్రం వాల్ పూర్తి

>> ప్రకటించారని రామానాయుడు చెప్పారు. పోలవరం నిర్వాసితులకు సంబంధించి ఇప్పటివరకు ఇంటి నిర్మాణానికి 2,85,000 మాత్రమే చెల్లించేవారన్నారు. ఈ మొత్తాన్ని 3,57,000కు పెంచారని ఆయన చెప్పారు. అలాగే ఓ టి ఎస్ కింద అంటే కాలనీలో ఐదు సెంట్లు ఇళ్ల స్థలం అక్కర్లేకుండా వేరే చోటకి వెళదాం అనుకున్న వారికి అదనంగా ఇచ్చే లక్ష రూపాయాలను రెండు లక్షలకు పెంచినట్లు కూడా మంత్రి చెప్పారు. దీంతో ఓటీ ఎస్ మొత్తం 5.57 లక్షలకు పెంచిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అని అన్నారు.

# క్వాంటం దిశగా అడుగులు

>> రూపొందించామని, 15శాతం వృద్ధిరేటు నిలకడగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 2047 స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాభివృద్ధికి విజన్ రూపకల్పన చేశామని పేర్కొన్నారు. అమరావతిలో త్వరలో క్వాంటమ్ కంప్యూటర్ పనిచేయడం ప్రారంభిస్తుందని, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతుందని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో మూడు రీజియన్లుగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి తరువాత మరో పెద్ద ప్రాజెక్టు పోలవరం అని, 2019వరకు 72శాతం పనులు పూర్తి చేసినా గత పాలకులు దాన్ని పట్టించుకోక ధ్వంసం చేశారన్నారు. త్వరలోనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీని అనుసంధానించి స్మార్ట్ సిటీగా, బ్లూ, గ్రీన్ రాజదాని నగర నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడంలో ఎంతో కష్టపడ్డామని గుర్తుచేశారు. తాను ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజుల్లోనే ఢిల్లీ వెళ్లి బిల్‌గేట్స్‌ను కలిశానని, భారతీయులకు గణితం, ఇంగ్లీష్ మీద ఉన్న పట్టును ఆయనకు వివరించడం జరిగిందన్నారు. నగరంలో మైక్రోసాఫ్ట్ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు బిల్‌గేట్స్‌ను ఒప్పించామని, నాడు అమెరికా అధ్యక్షుడిగా ఉన్న బిల్ క్లింటన్ ఆహ్వానం లేకుండానే నగరానికి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయనసూచనతోనే టోనీ బ్లెయిర్ సైతం హైదరాబాద్ నగరాన్ని సందర్శించాడని తెలిపారు. ఐటీనినగరంలో విస్తరించేందుకు మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయి చేతుల మీదుగా హైటెక్‌సిటీ ప్రారంభోత్సవం చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. శంషాబాద్ వినానాశ్రయం కోసం 5వేల ఎకరాలభూసేకరణ చేశామని, నల్సార్, ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలను తామేఏర్పాటు చేశామన్నారు. హైదరాబాదా తాగునీటి ఇబ్బందులను గుర్తించి కేవలం 9 నెలల్లోనే క్రిష్ణానది నీటిని నగరానికి తీసుకువచ్చి తాగునీటిసమస్యను పరిష్కరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌బి అధికారులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికార పీఠంపై 8,931రోజులు

## పిఎం మోడీకి సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు

**విజయవాడ,మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారత చరిత్రలోనే సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న నేతగా అరుదైన ఘనత అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దేశానికి 8,931రోజుల పాటు సేవ చేసి చారిత్రక మైలురాయిని చేరుకోవడంపై చంద్ర బాబు హర్షం వ్యక్తం చేశారు. 'భారత ప్రధాని నరేంద్ర మోడీకి నా హృదయపూర్వక అభినం దనలు. ఈ అసాధారణ ఘనత, మన దేశ ప్రగతి, శ్రేయస్సు పట్ల ఆయనకున్న అంకిత భావానికి, దార్శనిక నాయకత్వానికి, అవిశ్రాంత నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చే ఈ ప్రయాణంలో ఆయనకు మరింత శక్తి, మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానంటూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

**23-03-2026, సోమవారం**
**శ్రీ పరాభవ నామ సంవత్సరం,**
**చైత్రమాసం, ఉత్తరాయణం**
**వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె**
పంచమి సా.6.40
కృత్తిక రా.8.50
వర్జ్యం : ఉ.9.46-ఉ.11.15
దు.ము.12.38-మ.1.27, 2)మ.3.04-మ.3.53
శుభసమయం:ఉ.6.30-7.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** భాగస్వాములతో కలిసి చేసే స్పెక్యులేషన్ వ్యవహారాలకు దూరంగా ఉండండి. ఋణాలు చేస్తారు.

**వృషభం:**రాజకీయ సంబంధమైనటువంటి స్నేహాలు, పరిచయాలు వృద్ధిచెందుతాయి. నూతన విద్యావకాశాలు కలవు.

**మిథునం:** దీర్ఘకాలిక సమస్యలు చికాకు కలిగిస్తాయి. ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కర్కాటకం:**పనులలో పురోగతి ఉంటుంది. సంతానంనకు విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.విలువైన వస్తువులు కొనుగోలు.

**సింహం:**ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. ఇంటిలో శుభకార్య ప్రస్తావన ఉంటుంది. స్థలాలు కొనుగోలు.

**కన్య :** పెండింగ్ కార్యక్రమాలు పూర్తిచేస్తారు. ఆర్థిక వ్యవహారాలు ఆశించిన రీతిలో ఉండవు. పరిశోధనలు ఫలిస్తాయి.

**తుల :** మాతృవర్గీయ బంధువుల ద్వారా ఆశించినటువంటి సహాయాన్ని పొందగలుగుతారు. కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**వృశ్చికం:**కోర్టు కేసులు పరిష్కారమై ఊరట చెందుతారు. కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ముఖ్యమైన వ్యవహారములను చక్కబెడతారు.

**మకరం:** ఆధునికత కన్న సనాతన సాంప్రదాయాలకు విలువనిస్తారు. ఆరోగ్యంలో క్రమవృద్ధి కనబడుతుంది.

**కుంభం:** అతికష్టం మీద ఋణ ప్రయత్నాలు కలసి వస్తాయి. ఉద్యోగాల పరంగా శ్రమ అధికంగా వుంటుంది.

**మీనం :** వ్యాపార విస్తరణకు అవసరమైన పెట్టుబడి విషయంలో స్తబ్దత నెలకొంటుంది. ఆరోగ్య విషయం జాగ్రత్త అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

23-3Pg3exHMNWJQE.qxd:23-3Pg3exHMNWJQE.qxd 1/1/02 6:32 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-3-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 51 పేజీలు: 16 వెల: 6.50

యర్నగూడెం జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం 2లో

చేనేతల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ: మంత్రి సవిత

# క్వాంటం దిశగా అడుగులు



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఐఎస్‌బి సమ్మిట్‌లో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

30యేళ్ల క్రితమే ఐటి రంగాన్ని అభివృద్ధి చేశా

ఎపిలో 15% వృద్ధిరేటు సాధించాం

విశాఖకు గూగుల్‌డేటా సెంటర్ వస్తోంది

హైదరాబాద్‌ను గ్లోబల్‌సిటీగా మార్చడానికి ఎంతోకష్టపడ్డా

ఐఎస్‌బి సమ్మిట్‌లో సిఎం చంద్రబాబు

**హైదరాబాద్(గచ్చిబౌలి), మార్చి 22 ప్రభాతవార్త:** నేడు ప్రపంచం ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, స్పేస్ టెక్నాలజీ దిశగా అడుగులు వేస్తుందని, డ్రోను ్ల, ఎయిర్ అంబులెన్సుల విస్తరణ వేగంగా జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చడంలో తాము ఎంతో కష్టపడ్డామని కీలక వ్యాఖ్యలు చేశారు. గచ్చిబౌలిలోని ఇండియాన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బి)లో నిర్వహిస్తున్న సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్‌లో ఆదివారం చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్తు సాంకేతికత, ఏఐ వినియోగం, డేటా భద్రతపై మాట్లాడుతూ ఐటి రంగం ప్రాముఖ్యతను గుర్తించిన తాము 30 ఏళ్ల క్రితమే ఐటి రంగం మీద ద ృష్టి కేంద్రీకరించామని అన్నారు. నేడు డ్రోన్ టెక్నాలజీకి అత్యధిక ప్రాధాన్యత ఉందని, ప్రస్తుత యుద్ధాల్లో డ్రోన్ టెక్నాలజీని ప్రపంచం గమనిస్తుందన్నారు. ప్రపంచం ద ృష్టిని ఆకర్షించేలా డేటా సెంటర్లు, పాలసీల రూపకల్పన చేపట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. విద్యుత్ సంక్షోభం నుంచి మిగులు విద్యుత్ సాధించే విధంగా నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పయనించిందని, ప్రస్తుతం గ్రీన్‌ఎనర్జీ, విండ్, సోలార్ విద్యుత్ రంగాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. గ్రీన్ ఎనర్జీ వినియోగంలో దక్షిణ భారత్‌లోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు. 2014 నుంచి 2019మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చామని, నేడు మరోసారి అభివ ృద్ధి, సంక్షేమాలను ముందుకు తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర స్థాయి ఆర్థికవ్యవస్థగా తీర్చిదిద్దేలా విజన్ డాక్యుమెంట్ >>2



ఆదివారం కేబినెట్ భేటీలో పాల్గొన్న ప్రధాని మోదీ. చిత్రంలో కేంద్రమంత్రులు, రాజ్‌నాథ్, అమిత్‌షా

# ఇదో పరీక్ష.. పాస్ అవుదాం

సరఫరా, పంపిణిలో అవరోధం లేకుండా చర్యలు తీసుకోండి

పెట్రోలు, గ్యాస్, ఎరువుల లభ్యతలో జాగ్రత్త వహించండి

అత్యవసర కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మార్చి 22:** అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధవాతావరణం ప్రపంచ సరఫరా >>2

మోడీ@8931 12లో

## 'గేట్'లో ఎపి ట్రిపుల్ ఐటి విద్యార్థుల ప్రతిభ

**విజయవాడ మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ ఫలితాల్లో ఏపీ రాజీవ్‌గాంధీ విజ్ఞాన,సాంకేతిక విశ్వవిద్యాలయం విద్యార్థులు అత్యుతత్తమ ప్రతిభ కనబరిచారు. ఇడుపులపాయ, ఒంగోలు, నూజివీడు, శ్రీకాకుళం క్యాంపస్‌లకు చెందిన మొత్తం 110 మంది విద్యార్థులు 1500లోపు ర్యాంకులు సాధించారు. నూజివీడు 42, ఇడుపులపాయ 34, ఒంగోలు 20, శ్రీకాకుళం క్యాంపస్‌లో 14మందికి ర్యాంకులు లభించాయి. వీరిలో కొందరికి గేట్ స్కోర్ ఆధారంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు లభించే అవకాశంఉంది. 610మంది విద్యార్థులు గేట్‌లో ఉత్తీర్ణులయ్యారు. సుమారు 300 మందివిద్యార్థులకు ఐఐటీల్లో పీజీ ప్రవేశాలకు సీట్లు లభించే అవకాశం ఉన్నట్లు ఆర్జీయూకేటీఛాన్సలర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కొత్త మధుమూర్తి తెలిపారు. గేట్ స్కోర్ ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఐఐటీలు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. కొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఈ స్కోర్ ఆధారంగా ఉద్యోగాలు సైతంకల్పిస్తాయి.ఆర్జీయూకేటీ ఆధ్వర్యంలో ట్రిపుల్ ఐటీల్లో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్ కోర్సు నిర్వహిస్తున్నారు.

# ఇజ్రాయెల్ అణుకేంద్రాలపై ఇరాన్ దాడులు



ఇజ్రాయెల్ అణుకేంద్రాలపై ఇరాన్ దాడి దృశ్యం

48గంటల్లో హార్ముజ్ జలసంధిని తెరవాల్సిందే: ట్రంప్

శత్రుదేశాల నౌకలు మినహా అన్నిటిని అనుమతిస్తాం: ఇరాన్

క్షిపణి దాడి కేంద్రాన్ని సందర్శించిన నెతన్యాహు

**టెహ్రాన్, జెరూసలెం, వాషింగ్టన్, మార్చి 22:** మధ్యప్రాచ్యంలో ఉధృతం అవుతున్న యుద్ధం ప్రపంచదేశాలను కలవరపరుస్తోంది. ఇరాన్ తన ఖండాంతర క్షిపణులతో కొనసాగిస్తున్న దాడులు అమెరికానుసైతం కలవరపెడుతున్నాయి. డిగోగార్షియాలోని యుఎస్ బేస్‌లపై దాడికి యత్నించింది. అంతేకాకుండా ఇజ్రాయెల్ లక్ష్యంగా తన దాడులు ముమ్మరంచేసింది. ఇజ్రాయెల్‌లోని డిమోనా నగరంలో ఉన్న అణుశుద్ధికేంద్రమే లక్ష్యంగా జరిపిన దాడిలో రెండు భవనాలు ధ్వంసం అయ్యాయి. అణుశుద్ధికేంద్రానికి కేవలం 20 కిలోమీటర్ల లోపే ఈ దాడులుజరిగాయి. ఇజ్రాయెల్‌లోనిమినీ ఇండియాగా పిలిచే ప్రాంతండిమోనా, అరద్‌నగరాలపై ఇరాన్ క్షిపణులు దాడిచేసాయి. 100 మందికిపైగా గాయపడ్డారు. ఇజ్రాయెల్‌పై జరిపిన దాడిలో సుమారు 80మందికిపైగా గాయపడినట్లు తేలింది. >>2

## కల్తీపాలు ఘటనలో 16కు చేరిన మృతులు

**రాజమహేంద్రవరం, మార్చి22,ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాప్రతినిధి:** తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం పట్టణంలో జరిగిన పాలు కల్తీ ఘటనకు సంబంధించిన ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న పి నాగేశ్వరరావు (77)మృతి చెందారు.దీంతో ఈ సంఘటన లో మృతుల సంఖ్య 16కి చేరింది.మొత్తం 20మంది కల్తీ బాదితులుగా గుర్తించగా ఆరోగ్యం కుదుటపడి ఒకరు ఆసుపత్రి నుంచి డిస్ చార్చి కాగా మరో ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం మిగిలిన రోగుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణలో ఉంచి, అవసరమైన అన్ని వైద్య చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని దగ్గరగా ఉండి పర్యవేక్షణ చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలియ చేశారు.

అమెరికా మాపై దాడులు చేస్తే మేం భారత్‌పై దాడులు చేస్తాం 2లో

## దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఇక రాష్ట్రపండుగ

### మంత్రి సవిత

**విజయవాడ,మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేసారు.ఇదే సందర్బంలో వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.

ఎన్నికలకు ముందు లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో ఈ మేరకు హామీ ఇచ్చిన మేరకు ప్రభుత్వం ఈ నిర్ణ యం తీసుకుందని మంత్రి సవిత వివరించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ హామీని అమలు చేస్తామని లోకేశ్ అప్పట్లో ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీని ప్రకారం, ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నాయి. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్త. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, 19వ శతాబ్దం తొలినాళ్లలోనే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటు పడ్డారు.

విద్యయొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలువేశారు. ఆయన సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## నెలాఖరుకు పోలవరం డయాఫ్రం వాల్ పూర్తి

### జలవనరుల మంత్రి నిమ్మల



**విజయవాడ మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** 2027 నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా శరవేగంగా పనులు జరుగుతున్నాయని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.. పోలవరం పూర్తయ్యే లోపుగానే నిర్వాసితులకు పునరావాసం, పరిహారం చెల్లించే విధంగా ప్రణాళికతో పని చేస్తున్నామన్నారు. 2014-19లో చంద్రబాబు ముఖ్యమంత్రి ఉండగానే 700 కోట్ల రూపాయలు నిర్వాసితులకు అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, గడిచిన 21నెలలో 1940 కోట్లు నిర్వాసితులకు అందజేసి, వారికి అండగా నిలిచిన ఘనత చంద్రబాబు నాయుడికి దక్కుతుందన్నారు. 2025 సంక్రాంతికి 800 కోట్లు దీపావళి 914 కోట్లు, 2026 ఉగాది సందర్భంగా నేడు 226 కోట్లు వెరసి 1940 కోట్లు నిర్వాసితుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకి 2014-19 తెలుగుదేశం హయాంలో కేంద్ర నిధులు సకాలంలో రాలేకపోయినా అప్పటి తెలుగుదేశంప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ నుంచి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి, పనులు సాగించిందన్నారు. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చు చేసిన 3880 కోట్లు జగన్ హయాంలో కేంద్రం రిఎంబర్స్‌చేయగా ఆ నిధులను, ప్రాజెక్టు పనులకు కేటాయించలేదు. నిర్వాసితులకు పరిహారము చెల్లించకుండా ఎక్కడికి మళ్ళించారో ఏం చేశారో కూడా తెలియకుండా చేశారని రామానాయుడు విమర్శించారు. మాట్లాడితే ఎస్సీలు, నా ఎస్టీలు అని మొసలి కన్నీరు కార్చే జగన్మోహన్‌రెడ్డి నిర్వాసితులు అత్యధికంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ సోదరులకు చేసిన అన్యాయం అంతా ఇంతా కాదన్నారు. ఈ విషయమై జగన్ రాష్ట్ర ప్రజానీకానికి, ముఖ్యంగా పోలవరం నిర్వాసితులకు సమాధానం చెప్పాలని మంత్రి నిలదీశారు. అప్పటివరకు పోలవరం ఊసెత్తేఅర్హత జగన్‌కి లేదని ఆయన అన్నారు. ఈ ఉగాది కానుకగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం నిర్వాసితులకు మరో కానుక >>2

## నిషేధిత జాబితా నుంచి ఎపిఐఐసి భూముల తొలగింపు

### ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ,మార్చి22.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి బూస్టింగ్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంది. పరిశ్రమల ఏర్పాటు కోసం ఏపీఐఐసీ ద్వారా భూముల కేటాయింపుల్లో అడ్డంకిగా మారిన కీలక అంశాన్ని ప్రభుత్వం తొలగించింది. 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న ఏపీఐఐసీ భూములను ఆ జాబితానుంచి తొలగింపునకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రజలకు పరిహారం చెల్లించిన అనంతరం ఏపీఐఐసీ చేతిలో ప్రభుత్వ భూములు, డీకెటీ భూములును నిషేధితజాబితా నుంచి తొలగించాలని ఉత్తర్వులు జారీచేసింది. ఎలాంటి అభ్యంతరాలు లేని 70వేల ఎకరాల ఏపీఐఐసీ భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించడానికి అనుమతించింది. రాష్ట్ర వ్యాప్తంగా పలుజిల్లాల్లో ఏపీఐఐసీ స్వాధీనంలో ఉన్నమొత్తం 51,603.46 ఎకరాల భూములమ్యుటేషన్‌కు ప్రభుత్వం అనుమతించింది.వీటిలో 32,723ఎకరాల ప్రభుత్వ భూములు, 12వేల 99ఎకరాల డీకెటీ భూములు,6,780ఎకరాల >>2



## కొత్త సాంకేతికతతో 24 రోడ్ల నిర్మాణానికి సిద్ధం

### ప్లాస్టిక్, డానిష్ ఫైబర్ టెక్నాలజీతో నిర్మాణం

# ఇక ప్లాస్టిక్ రోడ్లు!

**విజయవాడ,మార్చి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇక ప్లాస్టిక్ టెక్నాలాజీతో రోడ్లు నిర్మించనున్నారు.ఇందుకు అనుగుణం ప్రభుత్వం కార్యకరణ చేపట్టనున్నది.సీఎం ఆదేశాల మేరకు అధికారులు రోడ్ల నిర్మాణ కార్యకలాపాల్లో సరికొత్త సాంకేతికతను వినియోగించనున్నారు.రాష్ట్రంలో ఆర్అండ్‌బీశాఖ చేపట్టే రోడ్ల పనుల్లో కొన్నింటిని ప్లాస్టిక్, డానిష్ ఫైబర్ టెక్నాలజీలతో చేపట్టేందుకు సిద్ధమైంది. ప్రతి సంవత్సరం అధ్వానంగా తయారైన రోడ్లను రెన్యువల్ చెయ్యడం, గుంతలుపడ్డ రోడ్లకు మరమ్మతులు చెయ్యడమే పనిగా పెట్టుకోకుండా అటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కొత్త టెక్నాలజీలపై అవగాహన పెంచుకొని వాటిని వినియోగించుకోవాలని సిఎం చంద్రబాబు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ టెక్నాలజీ ఆధారంగా 24 రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. దీని ద్వారా అవి ఎక్కువ కాలం పాటు మరమ్మతులకు గురికాకపోవడం, వర్షాలకు దెబ్బతినకపోవడం వంటి ప్రత్యేకతలు కలిగి ఉంటాయి. 8 రోడ్లలో 42.51కి.మీ. మేర ప్లాస్టిక్ టెక్నాలజీ, 16 రోడ్లలో 122.34 కి.మీ.మేర డానిష్ ఫైబర్ టెక్నాలజీ వినియోగించనున్నారు. మొత్తం రూ.85.6కోట్లు వెచ్చించి 164.85 కిలోమీటర్ల మేర పనులకు సిద్ధమవుతున్నారు. సూరత్‌లో ఉన్న ఎకోఫిక్స్ రెడీమిక్స్ తయారీ ప్లాంట్‌ను,మన రాష్ట్రంలో అనకాపల్లి జిల్లా పరిధిలో ఏర్పాటు చేసేందుకు రుముక గ్లోబల్ కంపెనీ సిద్ధమైంది. దక్షిణాది రాష్ట్రాలు అన్నింటికీ ఇక్కడి నుంచే రెడీమిక్స్ బ్యాగ్‌లను సరఫరా చేయాలని భావి స్తోంది. విజయనగరం జిల్లాలో గజపతినగరం >>2

## ఎమ్మెల్యేకు సైబర్ నేరగాళ్ల టోపీ

**విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలోని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును సైబర్ నేరగాళ్లు తెలివిగా బుట్టలో వేసారు.ఆపై ఆయన బ్యాంకు అకౌంట్ నుంచి రూ.12 లక్షలు కాజేశారు. ఆర్టీఏ చలానా పేరుతో వచ్చిన లింక్‌ను ఎమ్మెల్యే క్లిక్ చేశారు. దీంతో బ్యాంకు ఖాతాలోని నగదు మాయమైంది. మోసపోయినట్లు గ్రహించిన ఎమ్మెల్యే బాలరాజు జీలుగుమిల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

23-3Pg7exHMNWJQE.qxd:23-3Pg7exHMNWJQE.qxd 1/1/02 6:21 AM Page 1



## వైద్యారోగ్య శాఖలో కీలక విభాగాలు ఖాళీ

విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: వైద్యారోగ్య-కుటుంబ సంక్షేమ శాఖలో కీలక విభాగాలు తాత్కాలికంగా ఖాళీ అయ్యాయి. వైద్యారోగ్య -కుటుంబ సంక్షేమ వాఖ కమిషనర్ వీరపాండియన్‌ను అస్సాం, సెకండరీ హెల్త్ సంచాలకులు కె.వి.ఎన్. చక్రధరబాబును తమిళనాడులో ఎన్నికల విధులకు కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. వీరపాండియన్ ఎపిఎంఎస్ఐడిసి ఎండిగా పూర్తి అదనపు బాధ్యతలు, చక్రధరబాబు ఎపి ఫార్మసీ కౌన్సిల్‌కు ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. వీరంతా ఎన్నికల విధులకు వెళ్లడంతో వారం రోజులుగా ఇక్కడి కుర్చీలు ఖాళీ అయ్యాయి. ఆయుష్ డైరెక్టర్, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ సిఇఓ బాధ్యతలు చూస్తున్న దినేష్‌కుమార్‌ను ప్రభుత్వం తాజాగా పోలవరం కలెక్టర్‌గా బదిలీ చేయడంతో ఈ రెండు పోస్టులూ ఖాళీ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ పిడి, ఆహార భద్రత శాఖ డైరెక్టర్ బాధ్యతలు చూసే నీలకంఠారెడ్డిపై ప్రభుత్వం బదిలీ వేటు వేయడంతో ఈ విభాగాలదీ అదే పరిస్థితి, వైద్యారోగ్య శాఖ కార్యదర్శిగా, ఔషధ నియంత్రణ పరిపాలన విభాగం డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరిస్తున్న సౌరభ్ గౌర్‌ను సైతం తమిళనాడు ఎన్నికల విధులకు వేశాక. కీలక శాఖ పరిస్థితి వివరించడంతో ఆయనకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇచ్చారు. మొత్తం మీద ఎన్నికల విదులు, బదిలీలు ప్రభావం వైద్యారోగ్య శాఖలోని ఎనిమిది విభాగాలపై పడింది. బదిలీ అయిన అధికారుల స్థానంలో ఇన్‌ఛార్జి ఏర్పాట్లపైనా ఉత్తర్వులు వెలువడకపోవడం ఇబ్బందిగా మారింది.

## విద్యార్థుల సంఖ్య ఆధారంగా రేషనలైజేషన్

విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఉపాధ్యాయ పోస్టుల రేషనలైజేషన్‌కు పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. మార్చి నెల ఒకటో తేదీ నాటికి ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా రేషనలైజేషన్ చేపట్టాలని సూచించింది. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో బోధన సిబ్బందిని సర్దుబాటు చేసేందుకు ఈ ప్రక్రియ చేపట్టింది. ఈ అంశంపై ఈ నెల 23న నిర్వహించే సమావేశానికి డిఇఓ కార్యాలయాల్లోని ఎఎస్ఓ, ప్లానింగ్ అధికారులను కమిషనరేట్‌కు పంపించాలని సూచించింది. బేసిక్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 20 మించితే రెండో ఎస్‌జిటి పోస్టు ఇస్తారు. ఇదే విధానాన్ని ఫౌండేషన్ పాఠశాలల్లోనూ కొనసాగిస్తారు. హైస్కూల్‌లో కొనసాగుతున్న ప్రాతమిక తరగతులకు 31 కంటే తక్కువ మంది విద్యార్థులున్న చోట పిఎస్‌హెచ్‌ఎం పోస్టు ఉండదు. ఎస్‌జిటిలను మాత్రమే కేటాయిస్తారు. ఉన్నత తరగతులకు మొదటి 49 మంది విద్యార్థులను ఒక సెక్షన్‌గా పరిగణించి 90 తర్వాత మూడో సెక్షన్‌గా నిర్ణయించి టీచర్లను కేటాయిస్తారు. ఉన్నత పాఠశాలల్లో 75 మంది కంటే తక్కువ విద్యార్థులు ఉంటే గ్రేడ్-2 హెచ్‌ఎం, పిఇటి పోస్టులు ఉండవు.



## యుద్ధం ఆపాలి... ప్రపంచ శాంతి వర్ధిల్లాలి

### మున్సిపల్ ప్రకాశం పార్క్ వాకర్స్ ఆధ్వర్యంలో క్యాండిల్స్ ప్రదర్శన

తిరుపతి, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన మొండితనంతో ఇతర దేశాల మీద ఆధిపత్యం చలాయించాలని భావిస్తూ అరబ్ దేశాల మీద యుద్ధం చేయడాన్ని ఖండిస్తూ వెంటనే యుద్ధం ఆపాలని డిమాండ్ చేస్తూ తిరుపతి ప్రకాశం మున్సిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్యాండిల్స్ ప్రదర్శన జరిగింది. పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు గోపీనాథ్, వెంకట్ రెడ్డి, లక్ష్మీ మ్రపతి, కేశవులు, గురునాథం, కొత్తపల్లి మునిరత్నం, వెంకట ముని, భక్తవత్సలం, రాజేశ్వరి, జగన్నాథం, సోనీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. గల్ఫ్ దేశాల మీద జరుగుతున్న యుద్ధం కారణంగా అన్ని దేశాల్లో ఇబ్బందులు పడాల్సి వస్తుంది అని ఈ ప్రభావం భారతదేశంలో అధికంగా కనిపిస్తోందన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజెల్‌తో సహా గ్యాస్ కష్టాలు మొదలయ్యాయని దీని కారణంగా ఆర్థికంగా పతనం కూడా జరుగుతుందని మానవాళి మనుగడకు ప్రపంచ శాంతి ఎంతో అవసరం అవుతుందని ఈ దిశగా అన్ని దేశాలతో పాటు మన భారతదేశ ప్రధానమంత్రి మోడీ కూడా చర్యలు తీసుకోవాలని అభిలాషించారు. "యుద్ధం వద్దు.. ప్రపంచ శాంతి ముద్దు" అంటూ నినాదాలు చేశారు.

## ఉద్యోగుల సమస్యలపై ఐక్యపోరాటం

### - సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వి నాగేశ్వరరావు

విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం పట్టణ ప్రాంత వైద్య ఉద్యోగులందరూ సంఘటితం కావాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఎవి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ (యుపిహెచ్‌సి) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభ విజయవాడలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ మహాసభను ఏవి నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. యుపిహెచ్‌సి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, హెచ్‌ఆర్ పాలసీ, మినిమం టైం స్కేల్, లీవ్ పాలసీ అమలు చేయకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా నేటికీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తాత్సారం వహిస్తుందని పేర్కొన్నారు. యుపిహెచ్‌సి ఎంప్లాయిస్ యూనియన్ మహాసభ చేసే తీర్మానాలు, భవిష్యత్ కార్యాచరణకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వెల్లడించారు. హక్కుల సాధన కోసం యుపిహెచ్‌సి ఉద్యోగులు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కోరారు. యుపిహెచ్‌సి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె సింహాచలం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టి రాజా రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.





## తిరుమల వెళ్తూ అనంతలోకాలకు

### - లారీని ఢీకొన్న కారు...

### ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

పూతలపట్టు, మార్చి 22 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం పి. కొత్తకోట సమీపంలో ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కర్ణాటక రాష్ట్రం మండ్య ప్రాంతానికి చెందిన కుటుంబ సభ్యులు తిరుమల దర్శనానికి వెళ్తుండగా, వారు ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తున్న గుర్తు తెలియని లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. మృతులు సతీష్ (50), భాగ్యలక్ష్మి (45)గా గుర్తించారు. కారులో ప్రయాణిస్తున్న శశాంక్ (23), పవని (10), మహాలక్ష్మి (12), తుషార (4)లకు స్వల్ప గాయాలు కావడంతో సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ వివరాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## పూర్తి సెక్యూరిటీతో తీరం గస్తీ

### - రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్

నెల్లూరు కలెక్టరేట్, మార్చి 22, ప్రభాతవార్త: రేపటి నుండి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నుండి తీరం వెంబడి 22 కి.మీ లోబడి గస్తీ పడవను పూర్తి సెక్యూరిటీతో ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ తెలియజేశారు. ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ మత్స్యశాఖ అధికారులు పోలీసు, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పటి నుంచో మన రాష్ట్రంలోని టెరిటోరియల్ వాటర్ లోకి చొరబడి పాండిచ్చేరి, తమిళనాడు నుంచి హై స్పీడ్ మరబోట్లు ద్వారా మత్స్య సంపదను తీసుకువెళ్లడం జరుగుతున్నదని, దానిని నివారించేందుకు టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేశామన్నారు. మెరైన్ పోలీసు, రెవెన్యూ, అటవీ శాఖలు, స్థానిక ఫిషర్మెంట్ సొసైటీ నుంచి ఒక్కొక్కరితో వెరసి నలుగురితో టాస్క్‌ఫోర్స్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ జెడి శాంతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎపి సముద్ర జలాల్లోకి తమిళనాడు మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్లు

## చొరబాట్లు నివారించండి

### తమిళనాడు ప్రభుత్వానికి రాష్ట్ర సర్కార్ లేఖ



విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాల్లోకి తమిళనాడుకు చెందిన మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్లు అక్రమంగా ప్రవేశించి వేట సాగించడంపై ఎపి ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై తమిళనాడు ప్రభుత్వ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపింది. తమిళనాడు బోట్ల చొరబాట్లను నివారించేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు ఎపి ఫిషరీస్ కమిషనర్ రామ శంకర్ నాయక్, తమిళనాడు ఫిషరీస్ అండ్ ఫిషర్‌మెన్ వెల్ఫేర్ డైరెక్టర్‌కు లేఖ రాశారు. తమిళనాడు బోట్ల అక్రమ ప్రవేశం యథేచ్ఛగా కొనసాగుతోందని, దీనివల్ల స్థానిక మత్స్యకారుల జీవనోపాధికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని లేఖలో పేర్కొన్నారు. ఈ చొరబాట్లు శాంతిభద్రతల సమస్యలకు కూడా దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 18న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన ఓ సంఘటనను ఆయన తమిళనాడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల అదుపులో ఉన్న నాలుగు ఫిషింగ్ బోట్లను పుదుచ్చేరికి చెందిన మత్స్యకారులు బలవంతంగా తీసుకెళ్లారని తెలిపారు. ఈ ఘటన కారణంగా తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని 162 మత్స్యకార గ్రామాల్లో తీవ్ర ఆందోళన నెలకొందని వివరించారు. ఇదే సమస్యపై 2022, 2023, 2025 సంవత్సరాల్లో కూడా లేఖలు రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తమిళనాడు బోట్లు ఎపి జలాల్లో ట్రాలింగ్ వంటి విధ్వంసకర పద్ధతుల్లో వేట సాగించడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని రామ శంకర్ నాయక్ తెలిపారు. దీనివల్ల తాబేళ్లు, ఇతర అంతరించిపోతున్న సముద్ర జీవుల మరణాలు పెరిగి, వాటి కళేబరాలు ఏపీ తీరానికి కొట్టుకొస్తున్నాయని లేఖలో వివరించారు.

# నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనుల జాతర

### - ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం

### - ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పడారుపల్లిలో అభివృద్ధి పనుల జాతరను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరుల సమిష్టి కృషితో రూ.27 కోట్ల వ్యయంతో చేపట్టిన 240 అభివీద్ధి పనులను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రశంసించారు. ఎమ్మెల్యేకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రూరల్ అభివృద్ధిలో అందరం భాగస్వాములమవుతామని స్పష్టంచేశారు. నగరాభివృద్ధి కోసం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమన్వయంతో మేయర్, డిప్యూటీ మేయర్ నిధులను సమీకరించి నగర కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచాలని సూచించారు. రాష్ట్రంలో జనగణన అనంత రం డీలిమిటేషన్ ప్రకారం అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉందని, నెల్లూరు మూడు నియోజక వర్గాలుగా మారే అవకాశం ఉందని సూచించారు. కష్టపడి పని చేసే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ఆమంచర్ల పెద్ద పెద్ద పరిశ్రమ రానుందని, దాని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ర్ష్టాంలో పర్శిమల స్థాపనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నా యని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో పూర్తి చేసిన టెండర్ దశలో ఉన్న, ప్రారంభించబోయే పనులు కలిపి రూ.613 కోట్ల వరకు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ అజయ్, నగర మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మేయర్ భానుశ్రీ, స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తే లీజు రద్దు

### - షాపు యజమానులకు ఇఓ వీకే శీనా నాయక్ హెచ్చరిక



షాపులు ఆక్రమణలు తనిఖీ చేసి హెచ్చరిస్తున్న ఇఓ

ఇంద్రకీలాద్రి, మార్చి 22 ప్రభాతవార్త: భక్తుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తే లీజు రద్దు చేస్తామని షాపు యజమానులకు ఇఓ వీకే శీనా నాయక్ హెచ్చరికలు చేశారు. ఇంద్రకీలాద్రిపై ప్రవేట్ దుకాణదారుల తీరు పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మహామండపంలోని 5వ అంతస్తులో వున్న షాపులపై ప్రైవేట్ పూజా సామాగ్రి దుకాణాలపై పెద్ద స్థాయిలో వస్తున్న వరుస ఫిర్యాదుల నేపథ్యంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణదారులు తమకు కేటాయించిన నిర్ణీత స్థలాన్ని దాటి, భక్తులు నడిచే దారిని ఆక్రమిస్తున్నారని ఇఓ గుర్తించారు. ఈ ఫ్లోర్‌లో ఏదైనా చిన్న ప్రమాదం జరిగినా బయట పడటానికి కూడా అడ్డంగా దురాక్రమణ చేస్తున్నారని ఇఓ ఆగ్రహించారు. పూజా సామాగ్రి, కొబ్బరికాయలను నిర్ణీత ధరల కంటే అధిక మొత్తానికి విక్రయిస్తున్నట్లు భక్తులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో, ఇఓ స్వయంగా ధరల పట్టికలను పరిశీలించారు. భక్తుల భక్తిని ఆసరాగా చేసుకుని అధిక ధరలు వసూల్ చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. "దుకాణదారునికి కేటాయించిన ప్రదేశం కంటే ఒక్క అడుగు ముందుకు వచ్చినా, వస్తువులను బయట ఉంచినా వారిపై భారీ జరిమానా విధించడమే కాకుండా, తక్షణమే లీజు రద్దు చేసి దుకాణాన్ని సీజ్ చేస్తాం" అని ఇఓ హెచ్చరించారు. నిరంతరం దుకాణాల కదలికలను గమనించాలని, ఆక్రమణలు చేసే వారిపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని లీజెస్ సెక్షన్ అధికారులను ఆదేశించారు. ప్రతీ షాప్ దగ్గర మార్కింగ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి దుకాణం వెలుపల వస్తువుల ధరల పట్టిక భక్తులకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని, ఆ ధర కంటే ఎక్కువ వసూలు చేస్తే లైసెన్సు రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమాదేవి, లీజెస్ సెక్షన్ ఏఇఓ రమేష్ బాబు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో జరుగుతున్న నిత్యఅన్నదానము పథకనికి పెనమలూరుకు చెందిన వనుకూరి వంశీ కృష్ణ ఆయన తండ్రి శ్రీ శివ రామ ప్రసాద్ రావులు రూ.1,25,000లు విరాళం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.

**దుర్గమ్మవారి సోమ, మంగళవారాల్లో ప్రవచనం:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో రెండు రోజుల పాటు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలచే విశేష ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష, ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. మహామండపం 7వ అంతస్తులోని "కళావేదిక" వద్ద సోమవారం సాయంత్రం 6.30 గంటల నుండి 8 గంటల వరకు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారిచే శ్రీదుర్గాతత్త్వం అనే అంశంపై ప్రవచన కార్యక్రమం, మార్చి 24, మంగళవారం సాయంత్రం 6:30 గంటల నుండి 8 గంటల వరకు శృంగేరి శారదా పీఠ ఆస్థాన పండితులు డా. బాచంపల్లి సంతోష్ కుమార శాస్త్రిచే ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ ఆధ్యాత్మిక ప్రవచనాలను ఆలకించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

**వేదోక్తంగా వసంత పుష్పార్చనలు:** దుర్గమ్మవారికి ఉగాది పర్వదినం నుండి జరుగుతున్న పుష్పార్చనలు ఆదివారం వేదోక్తంగా నిర్వహించారు. శ్రీ అమ్మవారికి ప్రతిరూపంగా భావించే మందార కుసుమాలతో, చామంతి పూలతో అర్చనలు నిర్వహించారు.



## ఆలయాల కమిటీల్లో బ్రాహ్మణులకు అవకాశమివ్వాలి



విజయవాడలో పూజారి లక్ష్మినరసింహశాస్త్రిని సత్కరిస్తున్న నేతలు

అనంతపురం, మార్చి 22 ప్రభాతవార్త బ్యూరో: రాష్ట్రంలో దేవాదాయ శాఖ కింద ఉన్న ఆలయాల కమిటీల్లో తప్పనిసరిగా బ్రాహ్మణులకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సర్వ సభ్య సమావేశం రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించుకుంది. విజయవాడలోని సత్యనారాయణపురంలో గాయత్రి భవన్‌లో ఆదివారం రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశం తీర్మాణాలను రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య గౌరవాధ్యక్షులు రామకృష్ణ శేషగిరి రావు తెలియజేస్తూ రాష్ట్రంలో బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం చంద్రబాబును కలిసి విన్నవించారని సమావేశం నిర్ణయించిందన్నారు. ఎండోమెంట్ బోర్డు కమిటీల్లో బ్రాహ్మణులకు తప్పనిసరిగా అవకాశం ఇవ్వాలని, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిలో అవకాశం ఇవ్వాలని, రాష్ట్ర రాజధాని అమరావతిలో దివంగత మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం, దేశ మాజీ ప్రధాని దివంగత పివి. నరసింహారావు విగ్రహాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరుతూ సమావేశంలో తీర్మాణించినట్లు ఆయన తెలిపారు. అనంతపురంకి చెందిన ప్రముఖుడు, బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్యులు ఎల్ఎన్.లక్ష్మినారాయణ శాస్త్రికి ఇటీవల ఢిల్లీలో ఓ విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ఘనంగా సన్మానించారు.

## నేడు డయల్ యువర్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి

తిరుపతి, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిధిలోని తొమ్మిదిజిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు "డయల్ యువర్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ సిఎండి సిఎండి శివశంకర్ లోతేటి స్వయంగా పాల్గొని వినియోగదారుల సమస్యలపై పరిష్కారం చూపుతారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 89777 16661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకు రావచ్చని తెలిపారు. వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు.

# సగం కాలిన మృతదేహం

### - 12 గంటల్లోగా మృతుడి వివరాలు సేకరించిన నవాబుపేట పోలీసులు



నెల్లూరు క్రైమ్, మార్చి 22, ప్రభాతవార్త: నెల్లూరు నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహాంను స్థానిక బోడిగాడి తోట ప్రాంతంలో స్థానికులు గమనించి నవాబుపేట పోలీసులకు సమాచారం అందించారు. సగం పైబడి కాలిపోయిన మృతదేహాన్ని గుర్తించి ఆనవాళ్ళ కోసం నవాబుపేట పోలీసులు ప్రయత్నించారు. మృతదేహం సగం పైబడి కాలిపోయి ఉండడం, హత్య లేదా ఆత్మహత్య తెలియని సందిగ్ధంలో నవాబుపేట సిఐ వేణుగోపాల్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి సమీపంలో దొరికిన సిమ్ కార్డు తదితర ఆనవాళ్ళతో మృతుని వివరాలు సాధించగలిగారు. ఈ సంఘటన వివరాలను నగర ఏఎస్పి దీక్ష వెల్లడించారు. వివరాలలోకి వెళితే.. మహారాష్ట్రకి చెందిన విక్రాంత్ రవికాంత్ మెష్రామ్(22) ఈ నెల 20వ తేదీ రాత్రి తన నివాసం నుండి అదృశ్యమయ్యాడు. దీనిపై ఈ నెల 21న నాగ్‌పూర్ జిల్లా బుటిబోరి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆదివారం ఉదయం సుమారు 7 గంటలకు నెల్లూరు నగరంలోని బొడిగాడితోట శ్మశానవాటిక సమీపంలో ఒక గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు స్థానికులు డయల్ 112కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే నవాబుపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. మృతుడి వద్ద లభించిన మొబైల్ ఫోన్, జియో సిమ్ కార్డు ఆధారంగా సాంకేతికంగా విచారణ చేపట్టిన పోలీసులు, ఆ సిమ్ ద్వారా కుటుంబ సభ్యులను సంప్రదించి మృతుడి గుర్తింపును విజయవంతంగా నిర్ధారించారు. ఈ సందర్భంగా నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష మాట్లాడుతూ పోలీసుల సమన్వయం, వేగవంతమైన సాంకేతిక దర్యాప్తు వల్ల ఈ కేసులో మృతుడి వివరాలు త్వరితగతిన గుర్తించగలిగామన్నారు. కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన నవాబుపేట పోలీసుల పనితీరును ఏఎస్పీ అభినందించారు.


AU SMALL FINANCE BANK

నమోదిత కార్యాలయం: 19-A ధులేశ్వర్ గార్డెన్, జైపూర్, రాజస్థాన్, ఇండియా, 302001.
www.au.bank.in

బంగారంపై రుణం-"ఏది ఎక్కడ ఎలా ఉన్నవీ అక్కడ అలా" ప్రాతిపదికపై వేలం ప్రకటన

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") నుండి బంగారంపై రుణ సౌకర్యాలు పొందిన క్రింద పేర్కొన బడిన రుణగ్రహీత/లు వారి రుణ బకాయి మొత్తాలను చెల్లించవలసినదిగా నోటీసులు జారీ చేయడమైనది. రుణ గ్రహీత/లు అతని/వారి బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున అందులో నిర్దేశించబడిన పద్ధతి ప్రకారం క్రింద పేర్కొనబడిన శాఖలలో 22 ఏప్రిల్ 2026న ఉ.11.00 మ.3.00 (సమయం) మధ్య తాకట్టు పెట్టిన బంగారు ఐటమ్‌లు/వస్తువులు యొక్క వేలం మేము బలవంతపు చర్యగా, నిర్వర్తించటానికి వస్తోంది. దివంగతులైన రుణగ్రహీతల విషయమై వారి చట్టబద్ధమైన వారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి. పై వేలం నిర్వర్తించడం ఒకవేళ విఫలమైతే బ్యాంక్ ముందస్తుగా తెలియపరచవలసిన అవసరం లేకుండానే మరొక వేలం నిర్వర్తించటానికి దానికి హక్కు రిజర్వ్ అయిఉన్నదని దయచేసి గమనించవలసినదిగా ఇందుమూలముగా తెలియజేస్తున్నాము.

భౌతిక వేలం శాఖ వివరాలు

పొన్నూరు - 25660000875408 | నందిగామ - 25660000223856 | కర్నూలు 25660000780086 25660000810512 25660001157893 | చిత్తూర్ - CB రోడ్ 25660001064577 | కనిగిరి 25660000837471 | నెల్లూరు - BV నగర్ 25660001501106 | మచిలీపట్నం - 25660000804014 25660001868945 25660001919430 | కోవూరు - 25660000896908 | రాజాం 25660000765655 | పెద్దాపురం - 25660000850255 25660001279693 | గిద్దలూరు - 25660001552399 25660000946255 25660000858591 25660001552069 | రాజంపేట - 25660000921163 | చీరాల - 25660000796546 25660000988065 25660000871275 | నరసారావుపేట - 25660000784989 తుని - 25660000798013 ఆల్లగడ్డ - 25660000806910 | గుంటూరు - 25660001907013 | బద్వేల్ - 25660000911632 | మదనపల్లి - CTM రోడ్ 25660000875128 | ఏలూరు - 25660000908088

గమనిక: 1. ఒకవేళ భౌతికంగా వేలం విఫలమైతే వెబ్‌లింక్ - https://gold.samil.in ఉపయోగించటం ద్వారా ఇ-వేలం నిర్వహించవచ్చును.
2. ఒకవేళ ప్రతిపాదించబడిన వేలం విఫలమైతే తర్వాతి వేలం కొరకు ఈ నోటీసును ముందస్తు-ప్రకటనగా దయచేసి పరిగణించవలెను.
3. వేలం యొక్క ప్రారంభానికి ముందు అందుబాటులో ఏర్పాటు చేసిన బిడ్ ఫారమ్‌లోని రూఢీ అయిన నియమాలు మరియు నిబంధనలకు లోబడి వేలం ఉంటుంది.

సం/- మేనేజర్
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# అధికార పీఠంపై 25 యేళ్లు...
# ప్రధాని మోడీకి సెల్యూట్ చేస్తున్నా



**- మంత్రి నారా లోకేష్ ట్వీట్**

విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త రికార్డు సృష్టించారు. దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు. 25 ఏళ్లుగా ఆయన అధికార పీఠంపై ఉన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేసిన ఆయన, ఆ తర్వాత 2014 నుంచి భారతదేశ ప్రధానిగా అధికారంలో కొనసాగుతున్నారు. దీనిపై ఏపి విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తనదైన శైలిలో స్పందించారు. ఈ చారిత్రక ఘనత సాధించిన ప్రధాని మోడీకి సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. "ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి, భారతదేశ చరిత్రలోనే సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా మీరు సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పిన ఈ చారిత్రక సందర్భంలో మీకు నా హృదయపూర్వక అభినందనలు. ఏకంగా 8,931 రోజులు అధికారంలో కొనసాగడం అనేది ఒక అద్భుతమైన, అసాధారణమైన మైలురాయి. దశాబ్దాలుగా ప్రజాసేవ, దేశ నిర్మాణం పట్ల మీకున్న అచంచలమైన నిబద్ధతకు, అంకితభావానికి ఈ ఘనత అద్దం పడుతోంది. మీ అవిశ్రాంత నాయకత్వం, స్పష్టమైన దార్శనికత, భారతదేశ ప్రగతిపై మీకున్న ఏకాగ్రత దేశవ్యాప్తంగా లక్షలాది మందిలో స్ఫూర్తిని నింపుతూనే ఉన్నాయి. అయ్యా, ఈ చారిత్రాత్మక విజయం సాధించినందుకు మీకు మరోసారి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ మంత్రి నారా లోకేష్ తన పోస్టులో పేర్కొన్నారు.

# బిసిలకు అండదండ టిడిపి

**● కేబినెట్‌లో 8 మందికి మంత్రి పదవులు తెలుగుదేశం ఘనత**

**● నూజివీడులో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ చేసిన మంత్రులు సవితమ్మ, పార్థసారధి**

నూజివీడు, మార్చి 22 ప్రభాతవార్త: బిసిలకు పెద్దపీట వేసి కేబినెట్‌లో 8 మందికి మంత్రి పదవులు ఇచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందని రాష్ట్ర మంత్రి సవితమ్మ అన్నారు. ఏలూరు జిల్లా నూజివీడులో ఆదివారం వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి సవితమ్మ మాట్లాడుతూ బిసిలకు వెన్నుముక తెలుగుదేశం పార్టీ అని, బిసి వర్గాలకు అణగారిన వర్గాలకు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా పునాది వేసింది నందమూరి స్వర్గీయ ఎన్‌టి రామారావు అని అన్నారు. ఆ పునాదుల మీద కోటను కట్టింది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గతంలో కూలీ, నాలీ చేసుకుంటూ జీవనం కొనసాగించిన వెనుకబడిన తరగతులు ఆనాడు నందమూరి తారక రామారావు పెట్టిన రాజకీయ భిక్షతో అనేకమంది చట్ట సభలకు ప్రవేశించి సమాజానికి ఎన్నో సేవలు చేస్తున్నారన్నారు. ఆనాడు నందమూరి తారక రామారావు ఆస్తి హక్కులో మహిళలకు రిజర్వేషన్ కల్పించడం కానీ చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించడం కానీ, అన్న నందమూరి తారక రామారావు చేసిన కృషి అని కొనియాడారు. వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ చేయడం నాకు ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. కొండలను పిండి చేసి ఎక్కడ కట్టడాలు కట్టిన దేశం నలుమూలల వడ్డెర జాతి శ్రమ ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నాడు చరిత్రకారులు చరిత్రను విస్మరించి చరిత్రలో కొంతమంది బిసి, ఎస్టీ, ఎస్సీ నాయకులను చరిత్రలో చేర్చకుండా కనుమరుగు చేశారని పేర్కొన్నారు. దానికి ఉదాహరణ పల్నాడుకి చెందిన యాదవ నాయకుడు, కర్నూలుకు చెందిన వడ్డే ఓబన్న



ఇలా చరిత్రలో పరిశీలిస్తే వెనుకబడిన తరగతుల పోరాట వీధులు నాయకులు ఒక్కొక్కటిగా బయటికి తీస్తున్నామని పేర్కొన్నారు. బిసిలు అంటే మాట మీద నిలబడే వ్యక్తిత్వం ఉన్న నాయకులు అని గుర్తు చేశారు. బిసి రక్షణ చట్టం అమలు చేసే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. బిసిలకు ముఖ్యంగా వడ్డెరకు మైనింగ్ వ్యాపారంలో రిజర్వేషన్ కల్పించడం కోసరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గౌడ్ సంఘ చైర్మన్, వడ్డెర సంఘ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలియని లింకులు క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలు ఖాళీ

**- యాండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు**

**అప్రమత్తంగా ఉండాలి: డిజిపి హారీష్ కుమార్ గుప్తా**

విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: యాండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ డిజిపి హారీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. ముఖ్యంగా "ఎపికె ఫైళ్ల" రూపంలో వస్తున్న కొత్త తరహా సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలని కోరుతూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సైబర్ నేరగాళ్లు ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని డిజిపి తెలిపారు. "గ్యాస్ కనెక్షన్ ఇకెవైసి చేయాలని, ప్రభుత్వ పథకాలకు అర్హులయ్యారని నమ్మించి ఎపికె ఫైళ్లు డౌన్‌లోడ్ చేయిస్తారు. ఆ తర్వాత మీ వ్యక్తిగత, బ్యాంకు వివరాలు సేకరించి ఫోన్‌ను తమ ఆధీనంలోకి తీసుకుంటారు. వెంటనే బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు మొత్తం కాజేస్తారు" అని ఆయన వివరించారు.

వాట్సాప్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో వచ్చే ఎపికె ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు. ఒకసారి ఈ ఫైల్స్ ఇన్‌స్టాల్ చేస్తే ఫోన్‌లోని ఎస్ఎంఎస్‌లు, కాంటాక్టులు, పాస్‌వర్డ్‌లు నేరగాళ్ల చేతికి చిక్కుతాయన్నారు. పొరపాటున ఎవరైనా ఇలాంటి మాల్వేర్ ఇన్‌స్టాల్ చేస్తే వెంటనే ఫోన్‌ను రీబూట్ చేయాలని సూచించారు. అలాగే, ఫోన్ సెట్టింగ్స్‌లో "ఇన్‌స్టాల్ ఫ్రమ్ అన్నోన్ సోర్సెస్" ఆప్షన్‌ను డిజేబుల్ చేసుకోవడం సురక్షితమని తెలిపారు.

"డిజిటల్ అరెస్ట్ పేరుతో ఎవరైనా వీడియో కాల్ చేసి బెదిరిస్తే భయపడ వద్దని, మన దేశ చట్టాల్లో అలాంటిదేమీ లేదని స్పష్టం చేశారు. ఎవరైనా మోసపోయినట్లు గుర్తిస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి" అని డిజిపి హారీష్ కుమార్ గుప్తా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# తిరుమల సమాచారం



## 30 నుండి శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

తిరుమల, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: వేసవి తాపం నుండి ఏడుకొండలు వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లుకు ఉపశమనం కల్పించే వసంతోత్సవాలు ఈ నెల 30 నుండి మూడురోజులు నిర్వహిస్తారు. వైఖానస ఆగమం ప్రకారం వసంతోత్సవాలు ఆలయానికి పడమర వైపు ఉన్న వసంత మండపంలో అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించనున్నారు. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మార్చి 30న ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు మార్చి 31న శ్రీ భూ సమేత శ్రీ మలయప్ప స్వామి వారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 01న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామి వారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు మూడురోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను, మార్చి 31న అష్టదళ పాద పద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది.



## శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూసంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరిహరణ్‌దాస్ శర్మ, రిజిస్ట్రార్ శ్రీనివాస్ శర్మ, హైకోర్టు జస్టిస్ హిమబిందు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గోవిందనామంతో ముక్తి: నైనా జైస్వాల్



తిరుమల, మార్చి 22 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరుడు అందరి దేవుడని మనసారా వేడుకుంటే కరుణిస్తాడని టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ విశ్వాసం వ్యక్తం చేశారు. గోవింద అని పిలిస్తే అందరి కష్టాలు తొలగిస్తాడని ఆమె భక్తిపారవశ్యం చెందారు. తన పుట్టినరోజు సందర్భంగా శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆదేవుని ఆశీస్సులు కలగాలని వేడుకున్నానన్నారు. కుటుంబ సభ్యులతో ఉదయం ఆమె విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదం అందచేశారు. ఆమెతోపాటు టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి, పారిశ్రామికవేత్త జి.పృథ్వీరెడ్డి ఉన్నారు.

# నీరు జీవనాధారం



## ప్రతి నీటి బొట్టును సంరక్షిద్దాం

**వరల్డ్ వాటర్ డే సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి వాసంశెట్టి సుభాష్ సందేశం**

విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: నీరు మనిషి జీవనానికి ప్రాణాధారమని, నీరు లేకుండా జీవనం అసాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలకు పలు సూచనలు చేశారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను తమ బాధ్యతగా తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తాగునీటి సమస్య రోజురోజుకి పెరుగుతోందని, ఈ పరిస్థితుల్లో నీటి వినియోగంలో మితవ్యయం పాటించడం అత్యంత అవసరమని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, నీటి వృథాను నివారించడం, చెరువులు, కాలువలు, నదులను పరిరక్షించడం ద్వారా నీటి వనరులను కాపాడుకోవచ్చునని చెప్పారు. ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో నీటి సంరక్షణపై, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలని, నీరు ఉన్నప్పుడే దాని విలువను గుర్తించి జాగ్రత్తగా వినియోగించుకోవాలని మంత్రి సుభాష్ సూచించారు. నీటిని ఆదా చేయడం అంటే మన భవిష్యత్‌ను కాపాడుకోవడమే అని మంత్రి సుభాష్ అన్నారు. నీటి సంరక్షణ ఒకరి బాధ్యత మాత్రమే కాకుండా సమాజం మొత్తం బాధ్యత అని, అందరూ కలిసి పనిచేస్తేనే భవిష్యత్ తరాలకు తగినంత నీటిని అందించగలమని మంత్రి పేర్కొన్నారు. ఈ వరల్డ్ వాటర్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ నీటిని సంరక్షించేందుకు సంకల్పం చేయాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

# తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్ ప్రజలను ఏం ఉద్ధరిస్తారు



వెంకటగిరి, మార్చి 22 ప్రభాతవార్త: సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్‌మోహన్ రెడ్డి ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నిలదీశారు. మహిళల ఆస్తి హక్కుల అంశాన్ని కేంద్రంగా చేసుకుని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నా ఆయనలో రవ్వంత కూడా చలనం లేకపోవడం దారుణమన్నారు. విజయమ్మ లేఖకు ప్రతిస్పందనగా వెలువడిన కౌంటర్ నోట్‌లో పలు ప్రశ్నలు లేవనెత్తుతూ, ఇది కేవలం కుటుంబ వ్యవహారం కాదని, మహిళల హక్కులకు సంబంధించిన విషయం అని పేర్కొన్నారు. తండ్రి అధికార కాలంలో భారీగా ఆస్తులు కూడబెట్టినట్టు ఆరోపణలు ఉన్న జగన్.. చట్టం ప్రకారం తల్లి, చెల్లికి వాటాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మహిళల ఆస్తి హక్కులను కాపాడాలంటే మహిళా లోకం స్పందించాలని పిలుపునిచ్చారు. తల్లి, చెల్లికి న్యాయం చేయని వ్యక్తి ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని ప్రజలు ఆలోచించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు.

# వేటగాళ్ల ఉచ్చులో పడి ఒకరి మృతి



పీలేరు/గుర్రంకొండ, మార్చి 22 ప్రభాతవార్త; వేటగాళ్ళ ఉచ్చులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఉమ్మడి చిత్తూరు జిల్లా వాల్మీకిపురం మండలం తరిగొండ గ్రామం ప్యారం పల్లి ఫారెస్ట్ బీట్‌లో చోటు చేసుకొంది. వివరాలు ఇలా వున్నాయి. అడవి పందుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ప్యారంపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం యాదవ్ అక్కడికక్కడే మృతి చెందారు. వేటగాళ్ళు నేరాన్ని తారుమారు చేసేందుకు మృతదేహం ప్రమాదం జరిగిన ప్రదేశం నుండి వ్యవసాయ పొలంలో పడేసి అనుమానం రాకుండా కుట్రలు పన్నినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని బోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కుటుంబ యజమాని మృతి చెందడంతో ప్యారంపల్లిలో విషాదఛాయలో అనుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిటకిట



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

శ్రీకాళహస్తి, మార్చి 22 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిక్కిరిసింది. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు వెంటకస్వామి, సుదర్శనం వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఇఓ బికె వెంకటేశు స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు. క్యూలైన్లలో దళారులను క్రమబద్ధీకరించాలని సిబ్బందికి సూచించారు.



## టిటిడికి కోటి విరాళం

తిరుమల, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: చెన్నైకు చెందిన సుబ్బారావ్ అపారల్స్ సంస్థ టిటిడి బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి ఆదివారం కోటి రూపాయలు విరాళంగా అందించింది. దాత జే.రాజా రమేష్ తిరుపతిలో టిటిడి అదనపు ఇఓ సి.హెచ్. వెంకయ్య చౌదరికి విరాళం చెక్కును అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్నకు రూ.7.19 కోట్ల ఆదాయం

శ్రీశైలంప్రాజెక్టు, మార్చి 22 ప్రబాతవార్త: అష్టదశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మల్లన్నకు రికార్డు స్థాయిలో ఆదాయం పెరిగింది. శ్రీశైల దేవస్థానంకు భక్తుల నుండి గత 30 రోజుల్లో హుండిల ఆదాయం రూ.7,19,58,064/-ల నగదు భక్తుల నుండి రాబడిగా లభించింది. శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థం భక్తుల సంఖ్య పెరగడంతో దేవస్థానం నిత్యం రద్దీని తలపిస్తున్నది. ఈక్రమంలోనే దేవస్థానంకు దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. దేవస్థానం హుండిల లెక్కింపుల్లో బంగారు, వెండి కూడా లభిస్తుండగా విదేశీ కరెన్సి కూడా వస్తోంది.

## హనుమంత వాహనంపై శ్రీరాముడి తేజసం



తిరుపతి, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు ఆదివారం ఉదయం స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు. గజరాజులు, వృషభాలు, అశ్వాలు ముందు కదులుతుండగా, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా స్వామివారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వాడు హనుంతుడు. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నాడు. అనంతరం శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరాములవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు గజ వాహనంపై రాములవారు భక్తులకు కనువిందు చేశారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, డిప్యూటీ ఇఓ నాగరత్న, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# కోర్టుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

**● రూ.8.5 కోట్ల నిధులతో ఎస్.కోటలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నిర్మాణం**

**● కోర్టు కాంప్లెక్స్‌కి భూమి పూజ చేసిన హైకోర్టు న్యాయమూర్తులు**



ఎస్.కోట (విజయనగరం జిల్లా), మార్చి 22 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గల వివిధ కోర్టులకు నూతన భవనాల నిర్మాణం మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర లోక్ అదాలత్ చైర్మన్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ స్పష్టం చేశారు. జిల్లాలోని ఎస్.కోట పట్టణంలో రూ.8.5 కోట్ల సిపిడబ్ల్యు (సెంట్రల్ పబ్లిక్ వర్క్స్) నిధులతో చేపట్టనున్న జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణానికి హైకోర్టు న్యాయమూర్తి జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి తర్లాడ రాజశేఖర రావు, హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి చీకటి మానవేంద్ర నాథ్ రాయ్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, జిల్లా కలెక్టర్ రామసుందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, పార్వతీపురం ఎస్పీ మాదవరెడ్డి, ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కనకలక్ష్మి ఆదివారం భూమి పూజ చేశారు. అనంతరం పట్టణంలోని శ్రీవెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సభలో హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్ మాట్లాడుతూ కోర్టులను ఆశ్రయించిన కక్షిదారులకు న్యాయం అందించే దిశగా కోర్టులను తీర్చిదిద్దుతున్నామని న్యాయవాదులు కూడా పెండింగులో ఉన్న కేసుల పరిష్కారానికి న్యాయమూర్తులకు సహకరించాలని ఆయన సూచించారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ హైకోర్టు న్యాయమూర్తి తర్లాడ రాజశేఖర్ రావు మాట్లాడుతూ కేసుల పరిష్కారంలో న్యాయవాదులు చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైకోర్టు న్యాయమూర్తులను ఉమ్మడి జిల్లాల్లోని ఎస్.కోటతో పాటు వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు, న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.




## శ్రీరామనవమికి మందిరాలు ముస్తాబు

శ్రీకాళహస్తి, మార్చి 22 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణంలోనూ, పరిసర గ్రామాల్లో శ్రీరామమందిరాలు నవమి ఉత్సవాలకు ముస్తాబౌతున్నాయి. ఈ నెల 27 శ్రీరామనవమి కావటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా శ్రీరాముని కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఏడాది కొత్త ఇఓ, కొత్త ధర్మకర్తల మండలి చైర్మన్ సారథ్యంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయ ఇఓ బికె వెంకటేశులు భారీ ఎత్తున నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. సాధారణంగా శ్రీరామ నవమి ఉత్సవాల్ని పట్టణంలోనే కాకుండా పల్లెల్లో కూడా వైభవంగా నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగం అజరామరం

**చెన్నైలోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన సందర్శనలో మంత్రి దుర్గేష్**

విజయవాడ, మార్చి 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవనాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందు దుర్గేష్ చెన్నైలో సందర్శించారు. ఈ సందర్భంగా భవనంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం 58 రోజుల పాటు కఠిన దీక్ష చేసి, తుదిశ్వాస వరకు పోరాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. చెన్నై మైలాపూర్‌లోని రాయపేట హైరోడ్డులో ఉన్న ఈ భవనం తెలుగు చరిత్రలో ఒక పవిత్ర క్షేత్రమని ఆయన పేర్కొన్నారు. 1956లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొనుగోలు చేసిన ఈ చారిత్రక కట్టడం, 2001లో పునర్నిర్మింపబడి నేటికీ తెలుగు వారి పోరాట స్మృతిగా నిలుస్తోందని గుర్తుచేశారు. శ్రీరాములు గారి త్యాగ ఫలితమే నేటి ఆంధ్రప్రదేశ్ అని ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా స్మారక భవనంలోని హాల్‌లో ఏర్పాటు చేసిన అరుదైన చారిత్రక ఛాయాచిత్రాలు ఆనాటి పత్రికా క్లిప్పింగులను మంత్రి తిలకించారు. తెలుగు సంస్కృతిని, శ్రీరాములు జ్ఞాపకాలను కాపాడుతున్న స్మారక సంఘం సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవన నిర్వహణ, తెలుగు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన సహకారం అందించాలని కోరుతూ సభ్యులు అందజేసిన వినతిపత్రాన్ని మంత్రి దుర్గేష్ స్వీకరించారు. దీనిపై స్పందిస్తూ ఈ భవనానికి వికాసానికి ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు ఉంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

ong-7_ong-7.qxd 3/23/2026 1:06 AM Page 1





విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త

# నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కేంద్ర మంత్రులు రాక.! భారీ ఏర్పాట్లు..

(నక్కపల్లి ప్రభాతవార్త)

నక్కపల్లి కేంద్రంగా మండలంలోని చందనాడ సమీపంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఆర్సిల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమం కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో పాటు కేంద్ర రాష్ట్ర మంత్రులు కుమార్ స్వామి, కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, లు వస్తున్నారు. పాయకరావుపేట నియోజకవర్గం నకు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రెండోసారి వస్తున్న నేపథ్యంలో హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేశారు. ఎక్కడ చూసినా ఫ్లెక్సీలతో నింపేశారు. ఇదే కాకుండా పాయకరావుపేట నియోజకవర్గం మొట్టమొదటిసారిగా కేంద్ర మంత్రులు రావడంతో వారికి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు పెద్ద ఎత్తున చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లిలో ఉన్న క్యాంపు కార్యాలయం నుంచి మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి మూడు గంటల 30 నిమిషాలకు మండలంలోని చందనాడ వద్ద ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు చేరుకుంటారు. అక్కడినుంచి వేదిక వద్దకు చేరుకొని భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని తిరిగి 5 35 నిమిషములకు తిరిగి ప్రయాణం అవుతారు. ఇప్పటికే కేంద్ర గనుల శాఖ మంత్రి హెచ్డీ కుమార్ స్వామి, సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మలు విశాఖపట్నం చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా సభ స్థలానికి చేరుకుంటారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, కేంద్ర రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ ,జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు ప్రజలకు పిలుపునిచ్చారు.



## నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట..

*- రెండేళ్లలో రూ.32 కోట్లు మంజూరు!*
*- మూడో విడత కింద తాజాగా మరో రూ.8 కోట్లు..*
*- నాణ్యతలో రాజీ పడొద్దు, పనులను ప్రజలే పర్యవేక్షించాలి*
*: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు*

నర్సీపట్నం, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, గత రెండేళ్లలో ఏకంగా 32 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఆదివారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ రెండేళ్ల కాలంలో మున్సిపాలిటీకి 24 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామని, ఈ నిధులతో 341 పనులను అనగా సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను విజయవంతంగా పూర్తి చేశామని వివరించారు. తాజాగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (జులీళిదీతి) ద్వారా నర్సీపట్నం మున్సిపాలిటీకి మూడో విడత కింద మరో 8 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు ఆదివారం ఉదయం తమకు అందాయని ఆయన స్పష్టం చేశారు. ఈ 8 కోట్ల రూపాయల నిధులతో నర్సీపట్నంలోని 28 వార్డుల్లో మొత్తం 81 పనులకు రూపకల్పన చేశామన్నారు. ఒకే మున్సిపాలిటీకి రెండేళ్లలో 32 కోట్ల రూపాయలు కేటాయించడం సాధారణ విషయం కాదని, కాబట్టి ఈ పనులన్నీ నాణ్యతతో జరిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వార్డుల్లో జరిగే ఈ అభివృద్ధి పనులను స్థానిక నాయకులు, పెద్దలు దగ్గరుండి పర్యవేక్షించాలని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు కోరారు. అలాగే ప్రజలు కూడా తమ వీధుల్లో వేస్తున్న రోడ్లు సక్రమంగా ఉన్నాయో లేదో గమనించాలని, ఎక్కడైనా పనుల్లో తేడాలు ఉన్నా, నాణ్యతా లోపాలు కనిపించినా నేరుగా తనకు మెసేజ్ ద్వారా లేదా ఇతర మార్గాల్లో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అలా వచ్చిన ఫిర్యాదులపై తాను బాధ్యత వహించి వెంటనే ఆ పనులను సరిచేయిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

## అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

అనకాపల్లి, మార్చి 22: ( ప్రభాతవార్త)



ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పుగా, కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో కొత్త అమావాస్య వార్షిక జాతర మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అమ్మవారిని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోం మంత్రి అనితకు ఆలయ అధికారులు, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు మంత్రి అనితకు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి, తీర్థప్రసాదాలు సమర్పించారు. నెల రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతున్న నూకాలమ్మ అమ్మవారి జాతరకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుండగా, వారి సౌకర్యాల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈ సందర్భంగా మంత్రి అనిత క్యూ లైన్లో ఉన్న భక్తులతో మాట్లాడి, ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## విశాఖ చేరుకున్న రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

- ఎయిర్ పోర్టులో ఉత్తరాంధ్ర టీడీపీ నేతల ఘనస్వాగతం

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



నేడు అనకాపల్లి సమీపంలోని నక్కపల్లి వద్ద దేశంలోనే అతిపెద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్స్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కుమంత్రి కుమారస్వామితో కలిసి కార్యక్రమానికి మంత్రి లోకేష్ హాజరు కానున్నారు. ఉదయం విశాఖ టీడీపీ కార్యాలయంలో శెట్టిబలిజ నేత దొమ్మేటి వెంకట రెడ్డి జయంతి సభలో మంత్రి లోకేష్ పాల్గొంటారు.



## ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధిలో మరో ముందడుగు

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త

ఉక్కు రంగంలో రాష్ట్రానికి అతి పెద్ద పెట్టుబడి రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న దిగ్గజ సంస్థలు అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు రేపు భూమి పూజ. కేంద్ర మంత్రులతో కలిసి ప్లాంటుకు రేపు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థం లక్ష మందికి ఉద్యోగావకాశాలు. గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ రెండు దశల్లో సాకారం. అనుబంధంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ మరో 6 వేల ఉద్యోగాలు. ఏఎంఎన్ఎస్ ఇండియా రాకతో పరిశ్రమల హబ్‌గా విశాఖ ఎకనమిక్ రీజియన్. జాతీయ, అంతర్జాతీయ ఉక్కు మార్కెట్‌లో ఏఎంఎన్ఎస్ ఇండియా భవిష్యత్ లో కీలక పాత్ర. ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని విధాలా సహకరిస్తున్న రాష్ట్ర ప్రభు త్వం.స్టీల్ ప్లాంట్‌ను ఎన్‌హెచ్16తో కలిపేలా శరవేగంగా 4 లేన్ రహదారి విస్తరణ పనులు, ముఖ్యమంత్రి చంద్రబాబు. మధ్యాహ్నం 3.40 గంట లకు ఎక్స్‌పీరియన్స్ జోన్ సందర్శన, ఏఎంఎన్ఎస్ ఇండియా స్టీల్ ప్లాంట్ మోడల్ పరిశీలన. అనంతరం కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన ఫలకం ఆవిష్కరించనున్న సీఎం. సాయంత్రం 4.50 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం. భూమిపూజకు వస్తున్న ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ నారాయణ మిట్టల్,ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్, నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రతినిధులు పాల్గొంటారు.

### ఆర్సిల్ మెటల్ స్టీల్ ప్లాంట్ భూమి పూజకు

# నక్కపల్లి సర్వం సిద్ధం.! భారీ బందోబస్తు..

(నక్కపల్లి, ప్రభాతవార్త)



అత్యంత ప్రతిష్టాత్మంగా రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని ఐదు గ్రామాలను కలుపుకొని చందనాడ కేంద్రంగా ఆర్సిల్ మెటల్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జరిగే భూమి పూజ కార్యక్రమానికి సంబంధించి సకల ఏర్పాట్లు చేశారు. గత వారం రోజుల నుంచి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో జిల్లా కలెక్టర్, అనకాపల్లి జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు, డిఐజి, జిల్లా ఎస్పీ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తూ సభ విజయవంతం చేసేందుకు సిద్ధమయ్యారు. 30 ఎకరాల్లో సభ వేదికను ఏర్పాటు చేయగా సభా వేదిక వద్దకు నేరుగా ముఖ్యమంత్రి తోపాటు కేంద్రమంత్రులు, ఉప ముఖ్యమంత్రి చేరుకునేటట్లు హెలికాప్టర్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు డిఐజి గోపినాథ్ జెట్టి ఆధ్వర్యంలో ఎస్పీ తుహిన్ సిన్హా సారథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతీయ రహదారి అనుకొని వేదిక వరకు అన్ని మూలల పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు. ఎక్కడకక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సభ విజయవంత అయ్యేంతవరకు ప్రత్యేక దృష్టితో పర్యవేక్షించే విధంగా ఏర్పాటు చేశారు .ముఖ్యమంత్రి తో పాటు కేంద్ర మంత్రులు పాల్గొనే ఈ కార్యక్రమంనకు సంబంధించి ముఖ్యమంత్రి దిగే హెలికాప్టర్ కు సంబంధించిన ప్రదేశంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రులకు జెడ్ కేటగిరి భద్రత ఉండడంతో అందుకు సంబంధించి సభా స్థలానికి భద్రత సిబ్బంది చేరుకున్నారు. దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. వారి స్వాధీనంలోకి సభా వేదికను తీసుకున్నారు. సుమారు 1500 మంది పోలీసులు ఇప్పటికే నక్కపల్లి మండలం భూమి పూజ కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా లక్షకు పైగా వాటర్ బాటిల్ 150000 మజ్జిక ప్యాకెట్లు సిద్ధం చేశారు. వచ్చే వాహనాల కోసం 80 ఎకరాల్లో పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు. ఆరోగ్యపరమైన చర్యలు చేపడుతున్నారు 750 మంది వైద్య సిబ్బందిని సభా ప్రాంగణం చుట్టూ ఏర్పాటు చేశారు. 400 పైగా బస్సులో ప్రజలు వచ్చేందుకు ఆయా గ్రామాల్లో కూటమి నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ప్రాంగణం వద్ద భద్రత చర్యలను కట్టుదిట్టం చేశారు. ఎటువంటి అనుమతి లేనిది ఎవరు లోపలికి వెళ్లడానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు. భారీ ఎత్తున బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలు సహకరించాలని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు..

### నర్సీపట్నం అభివృద్ధి మాకొద్దు..

# గ్రేడ్ 1 మున్సిపాలిటీ అస్సలొద్దు!

**- స్వహస్తాలతో రాసిచ్చిన వైకాపా చైర్పర్సన్, కౌన్సిలర్లు. ఫోన్ చేసి ఈ పని చేయించిన వారెవరో జవాబు చెప్పాలి**
**- గ్రేడ్1 మున్సిపాలిటీగా మారకుండా కుట్రలు చేస్తున్న వారిపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చింతకాయల విజయ్ ధ్వజం**

నర్సీపట్నం, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీని గ్రేడ్1గా అప్‌గ్రేడ్ చేయకుండా వైఎస్ఆర్సీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మొన్న 17వ తేదీన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో వైసీపీ కౌన్సిలర్లు, చైర్‌పర్సన్ నర్సీపట్నం అభివృద్ధిపై కక్షా విషం కక్కారని ఆయన విమర్శించారు. గ్రేడ్1 స్థాయి పెంపునకు సంబంధించిన నాలుగో ఎజెండా అంశాన్ని తాను ఆమోదించడం లేదని, మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి ఉద్దేశపూర్వకంగా వ్యతిరేక సంతకం చేశారని ఆయన ఆధారాలతో సహా బయటపెట్టారు. కేవలం రాజకీయ కక్షతో, నర్సీపట్నం ప్రజలపై ఉన్న పగతోనే మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్, వైసీపీ నాయకులు ఈ ప్రగతిని అడ్డుకుంటూ కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని విజయ్ ఆరోపించారు. 1983 నుంచి మంత్రి అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఇక్కడే పుట్టి పెరిగిన ఆయనకు ఈ ప్రాంతంపై అమితమైన ప్రేమ ఉందని విజయ్ గుర్తుచేశారు. డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలు, ఎన్టీఆర్ స్టేడియం, అలాగే ఎంబీ పట్నం, అన్నవరం, పొందురు తదితర ప్రాంతాల్లో వంతెనలు లాంటి ఎన్నో సదుపాయాలు కల్పించారని వివరించారు. 2011లో కాంగ్రెస్ హయాంలో నర్సీపట్నాన్ని థర్డ్ గ్రేడ్ మున్సిపాలిటీగా చేస్తున్నప్పుడు కూడా, ఊరికి నిధులు ఆగిపోకూడదనే సదుద్దేశంతో అయ్యన్నపాత్రుడు కోర్టులకు వెళ్లలేదని, కానీ నేడు వైసీపీ నాయకులు మాత్రం కేవలం పగతో అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 15వ ఆర్థిక సంఘం ద్వారా మున్సిపాలిటీకి కేవలం ఐదు కోట్ల నిధులు మాత్రమే వచ్చాయని, కానీ తమ కూటమి ప్రభుత్వంలో కొద్ది రోజుల్లోనే నియోజకవర్గ అభివృద్ధికి ఏకంగా 425 కోట్ల రూపాయల నిధులు సాధించామని ఆయన వెల్లడించారు. నిబంధనల ప్రకారం నాలుగు కోట్ల రూపాయల వార్షిక ఆదాయం దాటితే మొదటి గ్రేడ్ మున్సిపాలిటీగా పరిగణిస్తారని, ప్రస్తుతం నర్సీపట్నం మున్సిపాలిటీకి వార్షిక ఆదాయం సుమారు 15 కోట్ల రూపాయలకు పైగా వస్తోందని విజయ్ స్పష్టం చేశారు.



ఆ లెక్కన నర్సీపట్నం ఎప్పుడో గ్రేడ్1 హోదాకు అర్హత సాధించిందని పేర్కొన్నారు. గ్రేడ్1 హోదా వస్తే కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ప్రపంచ బ్యాంకు నిధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. సృష్టి క్షేత్రంలో ట్యాంక్ బండ్ సుందరీకరణను, పార్వతీ పరమేశ్వరుల విగ్రహాన్ని అక్రమ మార్గాల్లో దొంగ రైతుల ద్వారా అడ్డుకున్న వైసీపీ నాయకులు, ఇప్పుడు మున్సిపాలిటీ అప్‌గ్రేడేషన్‌ను కూడా ఆపాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధిని ఇలాగే అడ్డుకుంటే వైసీపీ నాయకులపై ప్రజలు తిరగబడే రోజు వస్తుందని విజయ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. వారు ఎన్ని కుట్రలు చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల సహకారంతో కూటమి ప్రభుత్వం నర్సీపట్నాన్ని కచ్చితంగా గ్రేడ్1 మున్సిపాలిటీగా మారుస్తుందని తేల్చి చెప్పారు. పారిశుధ్య కార్మికులను పెంచుకోవడానికి, నిధులు సాధించి మెరుగైన మౌలిక వసతులు కల్పించడానికి గ్రేడ్1 ఎంతో అవసరమని, దీనిని అడ్డుకోవడం ఎవరి తరమూ కాదని చింతకాయల విజయ్ ధీమా వ్యక్తం చేశారు.

## ఇన్ఫినెక్స్ గ్లోబల్ టెక్ సొల్యూషన్‌ను ప్రారంభించిన దక్షిణ నియోజకవర్గం శాసనభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త



శంకరమఠం రోడ్, డైమండ్ పెర్ల్ హోటల్ సమీపంలో ఇన్ఫినెక్స్ గ్లోబల్ టెక్ సొల్యూషన్‌ను దక్షిణ నియోజకవర్గం శాసనభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఈ గ్లోబల్ సొల్యూషన్స్ ద్వారా వీడియో మేకింగ్ తో పాటు అనేక నూతన ఫీచర్స్ పొందుపరిచారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు చంటి, టిడిపి అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి గారు, టీడీపీ సీనియర్ నాయకులు శివ, జనసేన పార్టీ 22 వ వార్డు అధ్యక్షులు పోతు ప్రసాద్, గణేష్, శ్రీధర్, ఇతర నేతలు పాల్గొన్నారు.

# కూటమి పాలన.. ప్రజారంజకం

*- ఎన్నికల హామీల అమలులో చంద్రబాబుది ప్రత్యేక ముద్ర*
*- గాజువాకలో రూ. 249 కోట్లతో అభివృద్ధి పనులు*
*- వైకాపాకు రాజకీయాల్లో కొనసాగే హక్కు లేదు*
*- ఏపీటీడీపి అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు*

గాజువాక,మార్చి 22,ప్రభాతవార్త



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా రంజకమైన పాలన అందిస్తోందని, ఎన్నికల వేళ ప్రజలకిచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు స్పష్టం చేశారు. ఆదివారం గాజువాకలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన కూటమి నాయకుల ఆత్మీయ సమావేశంఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న కూటమి కార్పొరేటర్లను పల్లా ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ధ్వజమెత్తారు. "కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారు. సాక్షాత్తు కలియుగ దైవం తిరుమల వేంకటేశ్వర స్వామిని కూడా మోసం చేసిన వైకాపాకు రాజకీయాల్లో కొనసాగే నైతిక హక్కు లేదు" అని విమర్శించారు. గాజువాక ముఖచిత్రం మార్చేస్తాం....నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఇప్పటివరకు రూ. 249 కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టామని, ప్రతి వార్డులోనూ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని వివరించారు. త్వరలోనే గాజువాక కూడలి నుంచి శ్రీనగర్ వరకు సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. ఆదర్శ గ్రౌండ్‌ను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కోన తాతారావు, భాజపా సమన్వయకర్త కర్ణంరెడ్డి నర్సింగరావుతో పాటు కార్పొరేటర్లు లేళ్ల కోటేశ్వరరావు, గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాసరావు, రాజాన రామారావు, బొడ్డు నరసింహ పాత్రుడు, బొండా జగన్, ఎల్లపు లక్ష్మి, పులి ఝాన్సీ లక్ష్మీబాయి, తిప్పల వంశీరెడ్డి, ముల్లి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. అలాగే కూటమి నేతలు గడసాల అప్పారావు, సిరిసపల్లి నూకరాజు, కర్రీ దసేంద్ర, మహమ్మద్ రఫీ, నల్లూరి సూర్యనారాయణ, గోమాడ వాసు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ong-8_ong-8.qxd 3/23/2026 12:31 AM Page 1



## విశాఖలో కూటమి సర్కార్ భూ రాబందుల కరాళ నృత్యం

*- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణం*

*- వైయస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కే.కే రాజు ధ్వజం*

**విశాఖపట్నం మార్చ్ 22 ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ముఖద్వారమైన విశాఖపట్నంలో అధికార పార్టీ అండతో సాగుతున్న భూ దోపిడీపై వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు కే.కే. రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం విశాఖలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గీతం యూనివర్సిటీ సాగిస్తున్న బరితెగింపు చర్యలను, అధికారుల నిర్లక్ష్యాన్ని ఆధారాలతో సహా ఎండగట్టారు. సీఎం బంధువు, అధికార పార్టీ ఎంపీకి చెందిన గీతం యూనివర్సిటీ రూ.5వేల కోట్ల ప్రభుత్వ ఆస్తిని కబ్జా చేసి, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు మొద్దునిద్రపోతున్నారని మండిపడ్డారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణమని తేల్చి చెప్పారు. విశాఖ నడిబొడ్డున ఉన్న అత్యంత ఖరీదైన రూ 5వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని గీతం యూనివర్సిటీ యాజమాన్యం ఆక్రమించుకోవడం అరాచకానికి పరాకాష్ట. గడిచిన కొద్ది రోజులుగా గీతం ఆధీనంలో ఉన్న 54.49 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూములను క్రమబద్ధీకరించాలన్న కలెక్టర్ ఆదేశాలను, విశాఖ కార్పొరేషన్ కౌన్సిల్ ఎజెండాలో చేర్చి ఎలాంటి చర్చ లేకుండా అప్రజాస్వామికంగా ఆమోదించడం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. ఈ భూములపై కోర్టులో కేసులు నడుస్తున్నా, మేధావులు గొంతెత్తుతున్నా లెక్కచేయ కుండా ఒక ఎంపీ తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకున్నా రన్నారు. సమావేశంలో సమన్వయకర్తలు తిప్పల శ్రీనివాస్ దేవాన్ రెడ్డి, మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

## దివంగత పాత్రికేయుడు రవికుమార్ కు సేవారత్న పురస్కారం

**ఆనందపురం, మార్చి 22, ప్రభాతవార్త**



మండలంలోని గొట్టిపల్లి గ్రామానికి చెందిన దివంగత పాత్రికేయుడు డబ్బీరు రవికుమార్ సేవలకు విశిష్ట గౌరవం దక్కింది. సమాజ సేవలో అంకితభావంతో నిలిచిన అమర సేవామూర్తులను స్మరించుకుంటూ కీర్తిశేషులు అమ్మాజమ్మ సూర్య ప్రకాశ్ రావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, సేవారత్న పురస్కార కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సేవారత్న పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం విశాఖపట్నం రామనగర్‌లోని వి.ఎం.ఆర్.డి ఫంక్షన్ హాల్ లో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీతి, నిజాయితీ, నిస్వార్థ సేవలతో సమాజంలో ఆదర్శంగా నిలిచిన ప్రముఖ పాత్రికేయుడు, రాజకీయవేత్త, దివంగత డబ్బీరు రవికుమార్ సేవలను కొనియాడుతూ సేవారత్న పురస్కారాన్ని ప్రకటించారు. ఈ పురస్కారాన్ని ఆయన సోదరుడు ఆనందపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డబ్బీరు విజయ్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం, పంచాంగం అందజేశారు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.ఎన్.కే మహంతి, అధ్యక్షులు కే. అనూష పట్నాయక్, ఉపాధ్యక్షులు కే. అమృత పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సంగీత స్వరకర్త, నేపథ్య గాయకుడు, చిత్ర దర్శకుడు ఆర్.పీ. పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై పురస్కారాలను అందజేశారు.

## ట్రాఫిక్ కట్టడి కంటే చలానాల పైనే దృష్టి..!

- విశాఖ రోడ్లపై పెరుగుతున్న రద్దీ - నియంత్రణలో కనిపించని కట్టుదిట్టం
- ఫోటోలు, చలానాలు ఎక్కువ.. కూడళ్లలో క్రమబద్ధీకరణ తక్కువ అన్న విమర్శలు..!

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



విశాఖ నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతున్నా, దాని నియంత్రణ కంటే చలానాల విధింపుపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకృతమవుతోందన్న అభిప్రాయం వాహనదారుల్లో వ్యక్తమవుతోంది. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాల్సిన సమయంలో కొందరు సిబ్బంది వాహనాల ఫోటోలు తీసి నిబంధనల ఉల్లంఘనలను నమోదు చేయడానికే పరిమితమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో రద్దీ తగ్గకపోగా, ట్రాఫిక్ సమస్య మరింత పెరుగుతోందని ప్రజలు అంటున్నారు. విశాఖ నగరంలోని హనుమంతవాక, ఇసుకతోట, ద్వారకా నగర్, మద్దిలపాలెం, ఎన్ఏడి, గాజువాక, గోపాలపట్నం, పెందుర్తి, ఆనందపురం, భీమిలి, కాంప్లెక్స్, జగదాంబ, సిరిపురం తదితర కూడళ్ల వంటి ప్రధాన ప్రాంతాల్లో పీక్ అవర్స్‌లో వాహనాలు నెమ్మదిగా కదలడం, కొన్నిచోట్ల పూర్తిగా నిలిచిపోవడం సాధారణమైపోయింది. ఇలాంటి సమయంలో ట్రాఫిక్‌ను సర్దుబాటు చేయాల్సిన సిబ్బంది రోడ్డు పక్కన నిలబడి మొబైల్ పరికరాలతో చలానాల నమోదు చేస్తుండటం వాహనదారుల అసంతృప్తికి కారణమవుతోంది. చలానా విధింపే ప్రధాన కర్తవ్యమైందా? నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చర్యలు అవసరమే అయినప్పటికీ, అదే సమయంలో రోడ్డు ప్రవాహాన్ని సక్రమంగా కొనసాగించే బాధ్యత కూడా ట్రాఫిక్ విభాగానిదేనని ప్రజలు గుర్తుచేస్తున్నారు. సిగ్నల్ వద్ద వాహనాలు వరుసగా నిలిచిపోతున్నా, యూ టర్న్ ప్రాంతాల్లో అడ్డంకులు ఏర్పడుతున్నా, కొన్ని కూడళ్ల వద్ద సిబ్బంది ప్రత్యక్షంగా జోక్యం చేసుకునే పరిస్థితి కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. కెమెరాలకే పరిమితమవుతున్న పర్యవేక్షణ సీసీ కెమెరాలు, హ్యాండ్‌హెల్డ్ పరికరాల ద్వారా చలానాలు నమోదు చేయడం పెరిగినప్పటికీ, ప్రత్యక్ష నియంత్రణలో లోపాలు ఉన్నాయని అంటున్నారు. సిగ్నల్ పడినా ఆగకుండా దూసుకెళ్లే వాహనాలు, రాంగ్‌రూట్‌లో వెళ్లేవారు, జిగ్‌జాగ్‌గా డ్రైవింగ్ చేసే యువకులు కనిపిస్తున్నా, వారిని వెంటనే ఆపి నియంత్రించే చర్యలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రమాదాలకు దారితీస్తున్న నిర్లక్ష్యం హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడపడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, సీట్‌బెల్ట్ లేకుండా కార్లు నడపడం, డ్రంక్ అండ్ డ్రైవ్ ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వీటికి తోడు ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో లోపాలు ప్రమాదాల ముప్పును మరింత పెంచుతున్నాయి. కొన్ని కూడళ్ల వద్ద సిగ్నల్ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం, మరికొన్ని ప్రాంతాల్లో సిబ్బంది లేమి పరిస్థితిని క్లిష్టతరం చేస్తోంది. సీపీ బాగ్చి ప్రయత్నాలు.. ఫీల్డ్‌లో అమలు కీలకం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ కోసం పలు చర్యలు చేపడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మరింత కట్టుదిట్టమైన అమలు అవసరమని ప్రజలు భావిస్తున్నారు. అవగాహన కార్యక్రమాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతున్నా, రద్దీ కూడళ్లలో ప్రత్యక్ష పర్యవేక్షణ పెరగాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. చలానాలు కాదు.. ముందుగా కట్టడి: ప్రజల డిమాండ్ చలానాలు విధించడం కంటే ముందు ట్రాఫిక్‌ను సజావుగా నడిపే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని, కీలక కూడళ్ల వద్ద అదనపు సిబ్బంది నియమించాలని, రూల్ బ్రేకర్లపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు. "రోడ్లపై క్రమశిక్షణ పెరిగితేనే చలానాల అవసరం తగ్గుతుంది" అనే అభిప్రాయం వినిపిస్తోంది.

## శుభ బలరాం ట్రస్ట్‌కు ఉత్తమ సేవా పురస్కారం

**ఆనందపురం, మార్చి 22, ప్రభాతవార్త**



అమ్మాజమ్మ సూర్య ప్రకాశరావు స్మారక సేవా ధార్మిక ట్రస్ట్ శిష్ట కరణ సేవా రత్న పుస్కారం ఆనందపురం మండలం వెల్లంకిలోగల శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ దక్కించుకుంది. ఉత్తమ సేవలకు గుర్తింపుగా నగరంలోని రాంనగర్ లో గల విఎం ఆర్ డిప ఫంక్షన్ హాల్ లో ప్రముఖ సంగీత, చిత్ర దర్శకుడు ఆర్.పి. పట్నాయక్, ఎస్.ఎన్.కె.మహంతి, అనుష పట్నాయక్, కె.అమృత పట్నాయక్ చేతుల మీదుగా ట్రస్ట్ అధ్యక్షుడు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ కి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ శుభ బలరాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పి. జానకే శ్వరరావు, చైర్మన్ ప్రసాదరావు పట్నాయక్, కోశాధికారి పి. బాల గోవిందరావు లతోపాటు సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్లకు గదులిస్తే కఠిన చర్యలు

*- నిబంధనలు తప్పనిసరి.. ఉల్లంఘిస్తే కేసులు, సీజ్*

*- లాడ్జీల యజమానులు, నిర్వాహకులకు పోలీసుల హెచ్చరిక*

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**



మైనర్ల రక్షణ, అనైతిక కార్యకలాపాల నివారణ దృష్ట్యా లాడ్జ్ యజమానులు, నిర్వాహకులు చట్టబద్ధ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పెందుర్తి సీఐ సతీష్ కుమార్ హెచ్చరించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జ్ యజమానులు, నిర్వాహకులతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రత్యేక సూచనలు జారీ చేశారు. ప్రతి అతిథి నుంచి చెల్లుబాటు అయ్యే ప్రభుత్వ గుర్తింపు పత్రం తీసుకుని వయస్సు నిర్ధారించిన తర్వాతే గదులు కేటాయించాలని సూచించారు. తల్లిదండ్రులు లేదా సంరక్షకులు లేకుండా వచ్చిన మైనర్లకు గదులు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అతిథుల పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయడం, ఆన్‌లైన్ బుకింగ్స్ ద్వారా వచ్చిన వారి వివరాలను కూడా ధృవీకరించడం తప్పనిసరి అని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, రాత్రివేళల్లో వచ్చే అతిథులు, జంటలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గదుల్లో ఉన్నవారిని కలిసేందుకు వచ్చే వారి వివరాలను విజిటర్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. లాడ్జ్ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఫుటేజ్‌ను భద్రపరచాలని, గెస్టుల ఐడీ ప్రూఫ్ కాపీలు సురక్షితంగా ఉంచాలని పేర్కొన్నారు. లాడ్జ్ సిబ్బందికి పోలీస్ వెరిఫికేషన్ చేయించి వారి వివరాలు నమోదు చేయాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యభిచారం, మానవ అక్రమ రవాణా, మైనర్ల దుర్వినియోగం వంటి చట్టవిరుద్ధ చర్యలు జరగకుండా యజమానులు బాధ్యతగా వ్యవహరించాలని చెప్పారు. మైనర్లకు గదులు ఇవ్వబడవు" అనే బోర్డులు స్పష్టంగా ప్రదర్శించాలని, అత్యవసర సేవల నంబర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పోలీస్ తనిఖీల సమయంలో పూర్తి సహకారం అందించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో భారత న్యాయ సంహిత, జువైనల్ జస్టిస్ యాక్ట్, పోక్సో యాక్ట్, ఎమోరల్ ట్రాఫిక్ (ప్రివెన్షన్) యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే సంబంధిత లాడ్జ్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సీజ్ చేసే చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కొల్లేరు సరస్సు విధ్వంసాన్ని అరికట్టకపోతే పర్యావరణ వినాశమే!

- జల బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ హెచ్చరిక

**విశాఖ పట్నం, మార్చి 22. ప్రభాతవార్త**



గత 50 సంవత్సరాలుగా తీవ్రమైన విధ్వంసానికి గురవుతున్న కొల్లేరు సరస్సును యుద్ధ ప్రాతిపదికన రక్షించక పోతే పర్యావరణం వినాశనమయ్యే ప్రమాదం ఉందని జల బిరాదరి నేషనల్ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో 1975వ సంవత్సరం నుంచి 2025వ సంవత్సరం వరకు కొల్లేరు సరస్సులో జరిగిన విధ్వంసం, వినాశనం అత్యంత ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1000 సంవత్సరాల పాటు అనేక రాజవంశాల పాలనలోనూ, ఆ తరువాత వచ్చిన బ్రిటిష్ వారి పాలనలోనూ చెక్కుచెదర కుండా ఉన్న ఈ సరస్సు 1975వ సంవత్సరం తరువాత తీవ్రమైవ విధ్వంసానికి గురవుతోం దన్నారు. ఆనాడు సుమారు 2,22,600 ఎకరాల సుదీర్ఘ విస్తీర్ణంలో ఉండే ఈ సరస్సు ఇప్పుడు పలు ఆక్రమణలు, విధ్వంసాల అనంతరం కేవలం 90,000 ఎకరాలకే పరిమిత మవ్వడం పర్యావరణ ప్రియులకు అత్యంత ఆందోళనకర మన్నారు. గత ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో ప్రారంభమైన ఈ సరస్సు క్షీణత ఆ తరువాత వచ్చే ప్రభుత్వాల్లో మరింత ఎక్కువైందన్నారు. వై ఎస్ రాజ శేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆపరేషన్ కొల్లేరు అనే పేరుతో చేసిన హడావుడి సుప్రీం కోర్టు కళ్లకు గంతలు కట్టడమే తప్ప వాస్తవంగా కొల్లేరు సరస్సును రక్షించే చర్య కాదన్నారు. ఇదే విధంగా కొల్లేరు సరస్సుకు గల సుదీర్ఘ, విస్తారమైవ సరిహద్దులను రక్షించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ నాటి, నేటి ప్రభుత్వాలు అపహాస్యం చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శాటిలైట్ ఆధారాలతో సహా దేశంలోని అన్ని వ్యవస్థల అధినేతలకు ఫిర్యాదులు చేస్తున్నా మన్నారు. ఈ భూమి మీద ప్రాణ కోటి మనుగడకు ప్రాణాధారమైవ ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 48ఎ చెబుతోందని దాన్ని కూడా మన పాలకులు కాలరాయడం క్షమార్హం కాదన్నారు. కొల్లేరు సరస్సుకు జరుగుతున్న విధ్వంసం వల్ల పక్షుల అంతం మానవ యుగాంతానికి ఆరంభమయ్యే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. దీన్ని అరికట్టేందుకు సమాజంలోని అన్ని వర్గాల వారు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు.

## ఉత్తమ సేవలకు సేవ పురస్కారం

**చోడవరం, మార్చి 22, ప్రభాతవార్త**



సుదీర్ఘకాలంగా చోడవరం , కసింకోట గ్రూప్ దేవాలయాల దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారిగా పనిచేస్తూ ఉత్తమ అధికారిగా పేరొందిన ఎస్వి సత్యనారాయణమూర్తికి ఉత్తమ సేవ ఉగాది పురస్కార అవార్డు లభించింది. మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వారు ఆదివారం విశాఖ ప్రెస్ క్లబ్లో జరిగిన కార్యక్రమంలో ఈ జీవిత సాఫల్య పురస్కార అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఇది దైవ సంకల్పమని భగవంతుని చేస్తున్న సేవకు ఆశీర్వచనమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కే కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**చోడవరం, మార్చి 22, ప్రభాతవార్త**



చోడవరం గవర్నమెంట్ చోడవరం తాలుకా యూనిట్ పెన్సనర్ల సంఘం, వాకర్ ఫ్రెండ్స్ హెల్త్ ఆధ్వర్యంలో ఆదివారం వాకర్స్ క్లబ్ భవనంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో 40 మంది సీనియర్ సిటిజన్స్ కు కంటి, షుగర్, బిపి వంటి పరీక్షలతో పాటు ప్యాకేజీ టెస్ట్స్ విశాఖ నుంచి వచ్చిన డాక్టర్స్ చే నిర్వహించారు. ఆనంతరం ఫిజియో థెరఫీ పై అవగహన కల్పిస్తూ డా. ఓరుగంటి చైత్ర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవనాంద్, సూరిబాబు, రాజశేఖర్, టీవీ రమణ, దేముడు , ప్రభుత్వ పంఛనుదారుల చోడవరం తాలకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు వి చిన్నబాబు, బి దక్షిణామూర్తి, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఓ. రాంబాబు, జాజుల జగ్గారావు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ భూమి పూజకు ఆహ్వానం

**చోడవరం, మార్చి 22, ప్రభాతవార్త**



చోడవరం పట్టణంలో చోడవరం ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి బంగారయ్య పేటలో జరగనున్న దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరుకావాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు విజ్ఞప్తి చేశారు ఆదివారం ఆయన చోడవరం పట్టణంలో రేవళ్లు, అన్నవరం వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ఎస్ రాయవరం మార్చి 22 ప్రభాతవార్త**



మండలంలోని ధర్మవరం అగ్రహారం గ్రామంలో ఆదివారం అచ్యుత్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 61 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరికి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో 15 మందికి కంటి ఆపరేషన్ అవసరం కావడంతో విశాఖపట్నం తీసుకువెళ్తున్నామని ఫౌండేషన్ అధ్యక్షులు అచ్యుత్ కుమార్ తెలియజేశారు. ఈ వైద్య పరీక్షలు హైమా నేత్రాలయం వైద్య సిబ్బంది నిర్వహించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర శ్రీను, లింగంపల్లి జ్యోతి కుమార్, బండి నాగేశ్వరరావు, శీను తదితరులు పాల్గొన్నారు.

## నిఘాలో రౌడీషీటర్లు..!

మార్పు చూపండి... లేదంటే చట్టం చూపిస్తుంది

సత్ప్రవర్తనకే ప్రాధాన్యం... తప్పితే చర్యలు

రౌడీషీటర్లకు పోలీసుల హెచ్చరిక

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



నగరంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడితే రౌడీషీటర్లపై పీడీ యాక్ట్, నగర బహిష్కరణ వంటి కఠిన చర్యలు తప్పవని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు. ఆయన ఆదేశాల మేరకు నగరంలోని రెండు జోన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఆదివారం రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. జోన్1 పరిధిలో లా అండ్ ఆర్డర్ డీసీపీ మణికంఠ ఆదేశాలతో నార్త్ ఏసీపీ అప్పలరాజు, ఈస్ట్ ఏసీపీ లక్ష్మణమూర్తి, ద్వారక ఏసీపీ నరసింహమూర్తి పర్యవేక్షణలో సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు జోన్2లో డీసీపీ మేరీ ప్రశాంతి ఆదేశాలతో హార్బర్ ఏసీపీ చిట్టిబాబు, వెస్ట్ ఏసీపీ పృథ్వీరాజ్, సౌత్ ఏసిపి తదితరుల పర్యవేక్షణలో సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఇదే తరహా కౌన్సిలింగ్ చేపట్టారు. టాస్క్‌ఫోర్స్ పోలీస్ స్టేషన్‌లో సీఐలు భాస్కరరావు, అప్పలనాయుడు ఆధ్వర్యంలో రెండు జోన్లకు చెందిన రౌడీషీటర్లకు మార్గదర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమ కార్యకలాపాలపై గట్టి నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు. ప్రతి ఆదివారం పోలీస్ స్టేషన్లకు వచ్చి సంతకాలు చేయాలని, జీవనోపాధి వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. సత్ప్రవర్తనతో ఉంటే రౌడీషీట్లు తొలగింపునకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. అదేవిధంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరి ప్రస్తుత జీవన విధానం, ఉపాధి పరిస్థితులను తెలుసుకుంటూ మంచి ప్రవర్తనతో కుటుంబానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. చట్టాన్ని గౌరవిస్తే భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని, మరోసారి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే పీడీ యాక్ట్‌తో పాటు నగర బహిష్కరణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీసులు ప్రతి ఒక్కరి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని రౌడీషీటర్లను కోరారు. మంచి మార్పు చూపిన వారికి ఉపాధి అవకాశాల కల్పనలో కూడా సహకారం అందిస్తామని అధికారులు తెలిపారు.

## మోడేకుర్తి సత్యనారాయణకు ఉగాది పురస్కారం

**గాజువాక,మార్చి 22,ప్రభాతవార్త**



గాజువాక కు చెందిన మోడేకుర్తి వీరవెంకట సత్యనారాయణ కవి, రచయిత, రేడియో, టి వి ఆర్టిస్ట్ గానే కాకుండా సామాజిక సేవలో భాగంగా సింహాచలం, అన్నవరం, అరసవిల్లి వంటి అనేక పుణ్యక్షేత్రాల్లో కంట్రోల్ రూమ్ నుండి పోలీస్ ,దేవస్థానం విభాగాల తరపున స్వచ్ఛందంగా అనౌన్సర్ గా సేవలు అందిస్తున్న నేపథ్యంలో ఉక్కునగరం లో గల స్టీల్ క్లబ్ వారు ఉగాది పురస్కారాన్ని అందజేశారు. స్టీల్ క్లబ్ ఆడిటోరియం లో నిర్వహించిన శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది వేడుకలలో భాగంగా ముఖ్యఅతిథి ఉక్కు డైరెక్టర్(పర్సనల్)డాక్టర్ రాకేష్ నందన్ సహాయ్ చేతుల మీదుగా మోడేకుర్తి సత్యనారాయణకు ఈ ఉగాది పురస్కారాన్ని అందజేసి ఆయన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉక్కు జి ఎంస్టీల్ క్లబ్ ప్రెసిడెంట్ ఎం. మధుసూదన్, స్టీల్ క్లబ్ కార్యదర్శి పెంటకోట రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి వై. రవికుమార్, కోశాధికారి వేణుగోపాల్, ఈసీ సభ్యులు కె.ఎల్. నరసింహం, జె. రమేష్ కుమార్, రంగనాధం, అడే రమేష్, కృష్ణయ్య, భువన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3న రాకాస్త విడుదల

**విశాఖపట్నం, మార్చి 22 ప్రభాతవార్త**



మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా, యంగ్ హీరో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన సరికొత్త చిత్రం "రాకాస్త. ఫాంటసీ కామెడీ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 3వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఆదివారం విశాఖపట్నంలోని దశపల్ల హోటల్‌లో చిత్ర యూనిట్ మీడియా సమావేశాన్ని నిర్వహించింది. విశాఖ అంటే ఎంతో ఇష్టం: నిర్మాత నిహారి కఈ సందర్భంగా నిర్మాత నిహారిక కొణిదెల మాట్లాడుతూ, "కమిటీ కుర్రాళ్ళు వంటి భారీ విజయం తర్వాత తమ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై వస్తున్న మరో వైవిధ్యమైన చిత్రం "రాకాస్త అని తెలిపారు. విశాఖపట్నం బీచ్ అంటే తనకు ఎంతో ఇష్టమని, అందుకే ఇక్కడికి షిఫ్ట్ అయిపోవాలని ఎప్పుడూ అనుకుంటానని ఆమె చమత్కరించారు. ఈ చిత్రంలో కామెడీ చాలా నిజాయితీగా ఉంటుందని, బ్రహ్మాజీ, తనికెళ్ళ భరణి వంటి సీనియర్ నటుల రాకతో సినిమా స్థాయి పెరిగిందని పేర్కొన్నారు. హీరో సంగీత్‌తో తనకు ఇది రెండో సినిమా అని ఆమె గుర్తు చేశారు. చందమామ కథలాంటి సినిమా: హీరో సంగీత్ శోభన్ హీరో సంగీత్ శోభన్ మాట్లాడుతూ, ఇది ఒక ఫాంటసీ కామెడీ చిత్రమని, ఇందులో హారర్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయని తెలిపారు. దర్శకుడు విఠలాచార్య తీసిన పాత చిత్రాల మాదిరిగా, ఒక "చందమామ కథ విన్నట్టుగా ఈ సినిమా ఉంటుందని, ఫైనల్‌గా ఇదొక క్యూట్ లవ్ స్టోరీ అని వివరించారు. అందరినీ అలరిస్తుంది: చిత్ర యూనిట్ హీరోయిన్ నయన్ సారిక మాట్లాడుతూ, సినిమా ప్రమోషన్స్ విశాఖ నుంచే ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సినిమాను పిల్లలు, పెద్దలు అందరూ కలిసి ఎంజాయ్ చేయవచ్చని తెలిపారు. నటుడు గెటప్ శ్రీను మాట్లాడుతూ, ఫాంటసీ కామెడీ బాగా పండిందని, హీరో సంగీత్ తన నటనతో అదరగొట్టారని కొనియాడారు. దర్శకురాలు మానస శర్మ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారని చిత్ర బృందం ప్రశంసించింది. జీ స్టూడియోస్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రం సమ్మర్ కానుకగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మిక నాయకుడు నక్క వెంకటరమణ జన్మదిన వేడుకలు

**గాజువాక,మార్చి 22,ప్రభాతవార్త**



వైఎస్ఆర్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క వెంకటరమణ 58వ పుట్టినరోజు వేడుకలు గాజువాక నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వెంకటరమణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ.. వెంకటరమణ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో సాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనను, భూకబ్జాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. 2029లో మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్డుపూడి పరదేశి, పల్లా చిన్నతల్లి, కొయ్య భారతి, రాజాన వెంకటరావు, అండి బోయిన అప్పారావు, గోందేశీ శ్రీనివాస్ రెడ్డి, పిట్టా రెడ్డి, కాకినాడ పెంటరావు, వాసా అప్పలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దార భోగాపురంలో శుద్ధ జలాల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**(రాంబిల్లి మార్చి 22 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం దారాబోగాపురం గ్రామములో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించినందుకు ప్లాంట్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు, ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం ఆధారంగా ఏర్పాటుచేసిన ఈ ప్లాంట్ పెద్ద మొత్తంలో నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తుందని యాజమాన్యం తెలిపింది, ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు అడ్మిన్ భవనం వద్ద విశ్రాంతి ఉద్యోగుల నిరసన

**మెడికల్ ఇన్సూరెన్స్ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్**

**గాజువాక,మార్చి 22,ప్రభాతవార్త**

విశాఖ స్టీల్ ప్లాంట్ విశ్రాంతి ఉద్యోగుల మెడికల్ ఇన్సూరెన్స్ గడువు ముగుస్తున్నా, యాజమాన్యం నుంచి సర్క్యులర్ రాకపోవడంపై రిటైర్డ్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై నిరసన తెలిపేందుకు సోమవారం (మార్చి 23) ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు అడ్మిన్ భవనం వద్దకు తరలిరావాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తెప్పల సాంబశివరావు పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నా, ఇన్సూరెన్స్‌పై మేనేజ్మెంట్ నుంచి ఎటువంటి సమాచారం లేకపోవడంతో వేలాది మంది విశ్రాంతి ఉద్యోగులు గందరగోళానికి గురవుతున్నారు. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా తక్షణమే సర్క్యులర్ జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నేతలు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఘనంగా మధు జిమ్ ఇన్స్టిట్యూట్ వార్షికోత్సవం

**విశాఖపట్నం, మార్చి 23 ప్రభాతవార్త**





రక్తదానం ప్రాణదానం గా భావించి తమ జిమ్ స్టూడెంట్స్ ప్రతీ ఏటా రక్త దాన కార్యక్రమం నిర్వహించుకోవడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని మధు జిమ్ నిర్వాహకుడు మధు తెలిపారు. ఈ సందర్భంగా జిమ్ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన రక్తదానం, అన్న వితరణ కార్యక్రమం తన తండ్రితో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ ఇంచార్జ్ వాసుపల్లి గణేష్ కుమార్ ప్రోత్సహం తో తాము అనేక సేవ కార్యక్రమాలు చేయడుతున్నన్నారు. గత ఐదు ఏళ్లుగా నిర్విరమం గా రక్తదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతేకాక 800 మందికి అన్నదానం పిల్లలకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుంధన్నారు. రానున్న రోజుల్లో దైవనుగ్రహం తో మరిన్ని సేవా కార్యక్రమానికి చెప్పడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొండమ్మ, జిమ్ సిబ్బంది, స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు

## మెరైన్ డీజిల్ ధరల పెంపుపై ఆందోళన

**- మత్స్యకార రంగాన్ని ఆదుకోవాలని వాసుపల్లి జానకీరామ్ ప్రభుత్వానికి విన్నపం**

**విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఫిషింగ్ హార్బర్లలో మెరైన్ డీజిల్ ధరలను అకస్మాత్తుగా పెంచడం పట్ల ఈస్ట్ కోస్ట్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ (ఇండియా) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. లీటరు ..97.72 ఉన్న డీజిల్ ధరను ఒక్కసారిగా ..121.42 కు పెంచడం వల్ల వేల సంఖ్యలో మత్స్యకార కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెట్రోలియం శాఖ మరియు తిశిదివీసీ మెరైన్ డీజిల్‌ను కమర్షియల్/ఇండస్ట్రియల్ కేటగిరీ కింద వర్గీకరించడం వల్లే ఈ భారం పెరిగిందన్నారు. సాంప్రదాయకంగా మత్స్యకార రంగం వ్యవసాయ అనుబంధ రంగంగా గుర్తింపు పొందిందని, దీనిని వెంటనే "వ్యవసాయ రంగం" కింద పునర్ వర్గీకరించాలని వారు డిమాండ్ చేశారు. ప్రకటనలోని ముఖ్యాంశాలు: .. ధరల భారం: లీటరుకు దాదాపు ..24 వరకు పెరగడం వల్ల మెకనైజ్డ్ మోటరైజ్డ్ బోట్ల యజమానులు మరియు మత్స్యకారులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్నారు. జీవనోపాధిపై దెబ్బ: పెరిగిన ఖర్చుల వల్ల మత్స్యకారులు వేటకు వెళ్లలేక పోతున్నారు, దీనివల్ల లక్షలాది మంది ఆధారపడిన ఈ మత్స్యరంగం కుదేలయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యమంత్రికి విన్నపం: గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వెంటనే జోక్యం చేసుకుని, డీజిల్ ధరలను పాత ధరకు (..9798) తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా డీజిల్ సబ్సిడీ కార్డులపై .9/సబ్సిడీ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అసోసియేషన్ తరపున లేఖ రాసి నమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు . ఈ మేరకు మత్స్యకార శాఖ మంత్రికి, సంబంధిత అధికారులకు మరియు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలను అందజేసినట్లు జానకిరామ్ తెలిపారు. మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడటం కోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించాలని వారు కోరారు.

## ఈ ఔటిపిఎల్ క్రికెట్ లీగ్ సీజన్ 1 విన్నర్స్ ఖాసిం రైడర్స్

**ఆరిలోవ,మార్చి 22, ప్రభాతవార్త**



ఆరిలోవ అపోలో గ్రౌండ్ నందు కనకల నాని, నాగూర్ హరి కలిసి నిర్వహించిన ఈస్ట్ టెన్నిస్ బాల్ ప్రీమియర్ లీగ్ (ఈ టి పి ఎల్ )లో విన్నర్ గా ఖాసిం రైడర్స్ జట్టు నిలిచారు. ఈ టోర్నీ విజేతకు 13వ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు విచ్చేసి విన్నర్స్ గా నిలిచిన ఆరిలోవకు చెందినటువంటి ఖాసిం రైడర్స్ కు ట్రోఫీతో పాటు ప్రైజ్ మనీ 45 వేల నగదును అందజేశారు. టోర్నీ రన్నర్స్ గా తోటగరువు ప్రాంతానికి చెందిన సెహ్వాగ్ 11 టీమ్ కి ట్రోఫీతో పాటు 30 వేల రూపాయల ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో 13 వ వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, 12వ వార్డు తెలుగుయువత అధ్యక్షులు సిరియాల కృష్ణ, కనకల శ్రీను, కల్లూరి వెంకటేష్, తురకపూడి మోహన్, గురజాపు వాసు, వెంపడాపు చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఉగాది ఉత్సవం

**- ఆకట్టుకున్న రాష్ట్రీయ స్వయంసేవ సంఘు సంచలనం**

**ఆనందపురం, ప్రభాతవార్త**



దేశానికి స్వాతంత్రం ఎలా పోయిందో అన్న ఆలోచన నుంచే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ జన్మించిందని ఆంధ్ర రాష్ట్ర ప్రాంత సేవా ప్రముఖ కేశవయ్య అన్నారు. ఆదివారం ఆనందపురం గాయత్రి డిగ్రీ కాలేజ్ క్రీడా మైదానంలో ఆర్ఎస్ఎస్ ఉగాది ఉత్సవం నిర్వహిం చారు. ఈ మేరకు స్వయం సేవకులు ఆనందపురం కూడలి, బంటుబిల్లి వారి కల్లాల రోడ్డు, వేములవలస గ్రామాల్లో పద సంచలనం (రూట్ మార్చ్) చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశవయ్య మాట్లాడుతూ రత్న రాశులతో పాడి పంటలతో తులతూగుతున్న భారతదేశాన్ని విదేశీ దాడులు బానిసత్వంలోకి నెట్టాయన్నారు. దేశంలో ఉన్నటువంటి హిందువులను కులం, గోత్రం పేరిట విడదీసి హిందూ సమాజంలో అస్థిత్వాన్ని నెలకొల్పారని చెప్పారు. జాతీయ భావంతో భారతీయులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ళ శతాబ్ది ఉత్సవాల్లో ఈ తరం దేశం ఔన్నత్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. భూమిని రసాయన ఎరువులతో కలుషితం చేయడం వలన నేలతల్లి నేడు అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం లోని ఆనందపురం పద్మనాభం భీమిలి మధురవాడ ప్రాంతాల నుంచి స్వయం సేవకులు పాల్గొన్నారు.

## సభ ఏర్పాట్లపై నేతలు పూర్తిస్థాయిలో సమీక్ష!

**(నక్కపల్లి ప్రభాతవార్త)**

అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అర్సెలార్ మిట్టల్ - నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను సహచర మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్ , సీఎం టూర్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ రాజు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు ,ఆర్టీసీ ఎండీ కృష్ణ బాబు,



ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ,డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించాను. సుమారు రూ.1.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో, దాదాపు లక్ష మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించబోతున్న ఈ మెగా ప్రాజెక్ట్ మనకూటమి ప్రభుత్వ సమర్థవంతమైన పనితీరుకు పారిశ్రామిక విజన్ కు నిదర్శనం అని అన్నారు. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఆర్థిక పురోగతిలో ఈ స్టీల్ ప్లాంట్ కీలక భూమిక పోషించబోతుందని అన్నారు. అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారితో పాటు సభా ప్రాంగణం వద్ద మాజీ ఎమ్మెల్సీ నాగ జగదీశ్వర్ రావు ,జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు, జిల్లా పార్టీ నాయకులు దాడి రత్నాకర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, కూటమి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, పోలినాటి నానాజీ, గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం తదితరులు ఉన్నారు.

## ప్రజల మనిషి ఎమ్మెల్యే వెలగపూడి

**- ఎమ్మెల్యే వెలగపూడి 100 కోట్ల భూ కుంభకోణం ఆరోపణలు అవాస్తవం**

**- 13వ వార్డు టిడిపి నాయకులు, గిరిజనులు**

**ఆరిలోవ, మార్చి 22, ప్రభాతవార్త**



రైల్వే జోన్ కొరకు శ్రీకృష్ణాపురం నిర్వాసితుల పరిహారంలో తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు 100 కోట్ల భూ కుంభకోణం చేశారంటూ వైకాపా జిల్లా అధ్యక్షులు కేకే రాజు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం 13వ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు, శ్రీకృష్ణాపురం నిర్వాసితులు, గ్రామ ప్రజలు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తూర్పు నియోజకవర్గంలో వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలు మన్ననలు పొందిన వెలగపూడి రామకృష్ణ బాబు పై వైకాపా నాయకులు 100 కోట్ల భూ కుంభకోణం చేసి ప్రభుత్వ భూములు మింగేసారంటూ ఆరోపణలు చేయడం అన్యాయమని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే దానికి ఒక విలువ ఉంటుందని, ఇష్టానుసారంగా ప్రజల మనిషి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పై దుష్ప్రచారాలు చేస్తే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా గ్రామంలో రైల్వే జోన్ రాకతో మా భూములన్నీ తీసుకొని మా జీవన ఉపాధి మీద దెబ్బ కొట్టడం వలన మేమందరం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుని కలవడం జరిగిందని, వెంటనే ఆయన స్పందించి జిల్లా కలెక్టర్, స్థానిక కార్పొరేటర్, రూరల్ ఎమ్మార్వో తో పాటు ఆర్ఐ, వీఆర్వో, సంబంధిత అధికారులు కలిసి గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో క్షేత్రస్థాయిలో సర్వే చేసి, గ్రామసభలు నిర్వహించి 47 మంది ఉపాధి కోల్పోయిన గిరిజనులకు మాత్రమే 250 గజాల స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. అంతేగాని స్థలాలు కేటాయింపులో ఎటువంటి అవినీతి జరగలేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు పాత్రికొండ ధర్మారావు, కార్యదర్శి తురకపూడి బాలస్వామి, వార్డ్ ఉపాధ్యక్షులు జక్కన్న, యల్లమిల్లి సురేష్ , గ్రామ అధ్యక్షులు పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలమాంబ అమ్మవారి పందిరి రాట మహోత్సవం

**ఆరిలోవ, మార్చి 22, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం స్థానిక 9వ వార్డ్ సంజయ్ గాంధీ కాలనీలో కొలువైన కల్పవల్లి శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర సందర్భంగా శనివారం ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు ఆధ్వర్యంలో పందిరి రాట మహోత్సవం ఆద్యంతం ఆధ్యాత్మిక వాతావరణం నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా 9వ వార్డు టీడీపీ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ విచ్చేసారు. ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ పర్యవేక్షణలో జరుగుతున్న మహోత్సవానికి స్థానిక మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి ఉత్సవ పందిరి రాటను పసుపుకుంకుమలతో అలంకరించారు. సదరంపట్టు నుండి మేళతాళాలతో పోలమ్మ ఘటాలను, రాటను ఊరేగింపుగా తీసుకొచ్చారు. దశాబ్దాల చరిత్ర కలిగిన అమ్మవారి ఆలయ విశిష్టతను బుడుమూరి గోవింద్ వివరించారు. అత్యంత మహిమాన్వితమైన పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవం పేదవాల్తేరు కరకచెట్టు పోలమాంబ అమ్మవారి పండుగ మాదిరిగా అంగరంగ వైభవంగా అమ్మవారి జాతర జరుగుతుందని, అదేవిధంగా ఐదు రోజులు పాటు జరిగే అమ్మవారి ఉత్సవాలు వివరాలను ఆలయ అధ్యక్షులు ఒమ్మి రాజు తెలియజేశారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న పోలమాంబ అమ్మవారి జాతరలో పాల్గొని తరించాలని భక్తులకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు దొండపాటి హరినాధ్, శబరిపీఠం అధ్యక్షులు సీతారాం, సలహాదారులు చీపురుపల్లి ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ తేలు అప్పారావు, కోశాధికారి కంచుమూర్తి శ్రీను తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వవ్యాప్త సేవలు.. దేశ ప్రగతికి సోపానాలు

**- కీర్తి ప్రతిష్ట లే ప్రతి ఒక్కరికి శాశ్వతం**

**- నిష్ణాతులకు విశ్వగురు అవార్డుల ప్రధానం**

**- సినీ నటుడు రాజీవ్ కనకాలతో పాటు..**

**తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన ప్రముఖులు**

**మహారాణిపేట, మార్చి 22, ప్రభాతవార్త**



సమాజంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ వారి పరిధి మేరకు విశ్వవ్యాప్తంగా సేవలు అందించి దేశ ప్రగతికి సోపానముగా నిలవాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బాగ్చి అన్నారు.. ఆదివారం హోటల్ దసపల్లలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు నిష్ణాతులకు ఉగాది పర్వదిన సందర్భంగా విశ్వ గురు అవార్డులను అతిథిలు చేతుల మీదుగా ప్రధానం చేశారు.. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో కీర్తి ప్రతిష్టలు శాశ్వతంగా నిలుస్తాయన్నారు.. ప్రతిరోజు ఒక్కరు.. ఒక్కరికైనా సహాయం అందించగలిగినప్పుడు దేశవ్యాప్తంగా అది ఎంతోమందికి ఆపన్న హస్తంగా మారుతుందన్నారు.. వివిధ రంగాల్లో సేవలు అందిస్తూ ఎంతోమందికి సహాయ పడుతున్న నిష్ణాతులను ఎంపిక చేసి వారందరినీ సత్కరించుకోవడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు.. గౌరవ అతిథిగా హాజరైన ప్రముఖ సినీ నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ వేర్వేరు రంగాల్లో నిరంతరం సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమందికి చేదోడు వాదోడుగా నిలిచే సేవకులతో తాను పురస్కారం స్వీకరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు.. గౌరవ అతిథిలు .. ఐ ఆర్ ఎస్ కస్టమ్స్ అధికారి రవిశంకర్ మలిశెట్టి.. తుమ్మిడి బ్రదర్స్ అధినేత తుమ్మడి రామ్ కుమార్ లు మాట్లాడుతూ నిరంతరం సమాజానికి సేవలందిస్తున్న అవార్డు గ్రహీతలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం అన్నారు.. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండి ఇతరులకు సహాయ పడితే అది దేశ ప్రగతికి తోడ్పడుతుందన్నారు.. విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఫౌండర్ సీఈవో డాక్టర్ సత్యవోలు రాంబాబు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా అత్యున్నతమైన సేవకులకు విశ్వగురు అవార్డ్స్ ప్రతి ఏటా అందజేస్తున్నామన్నారు.. దేశవ్యాప్తంగా నిజమైన సేవకులు ఎక్కడ ఉన్నారో అటువంటివారిని తమ సంస్థ సభ్యులు ద్వారా గుర్తించి అవార్డులు అందజేస్తున్నామన్నారు.. తమ సంస్థ అవార్డులు స్వీకరించిన ఎంతోమంది సేవకులు నేడు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న పద్మశ్రీ ..పద్మ విభూషణ్ అవార్డులు కూడా స్వీకరించారన్నారు.. నిజమైన సేవకులను గుర్తించడమే తమ సంస్థ ఏకైక లక్ష్యం అన్నారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్ కుమార్.. రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు. తో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు కళాకారులు.. నటీనటులు ఉన్నతాధికారులు ఇలా ఎంతో మందిని విశ్వగురు అవార్డులతో సత్కరించారు ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు వారి కుటుంబ సభ్యులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు

## బడి పిల్లలు శోభనం పెళ్లి కొడుకులా?

**మాధవధార :మార్చ్ 22,ప్రభాతవార్త**



పేద పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం పథకంపై గరికపాటి నరసింహారావు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని, అమానవీయమని జనతా వారధి కో కన్వీనర్ మూల వెంకటరావు అన్నారు. కోడిగుడ్ల కోసమే బడికి వస్తున్నారని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని ఆయన అన్నారు. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు దోహద పడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయని అన్నారు. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, దాన్ని బిచ్చమని పిలవడం సిగ్గుచేటని వెంకటరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడి పిల్లలను శోభనం పెళ్లికొడుకులు అంటూ గరికిపాటి వ్యాఖ్యలు చేయడం, పేదల పట్ల ఆయనకు ఉన్న చులకన భావాన్ని తెలియజేసింది. మనుషుల యొక్క మానవీయ వేదనలు, పిల్లల ఆకలి కేకలు తెలియకుండా అమానవీయంగా మాట్లాడారు. అందరికీ ప్రాథమిక విద్య అందించాలని రాజ్యాంగ సవరణ చేసి 14 సంవత్సరాల లోపు పిల్లల చదువును ప్రాథమిక హక్కుగా మార్చడంలో ప్రధాన ఉద్దేశం ఇదేనని అన్నారు. మధ్యాహ్న భోజనం వంటి పథకాలను కేవలం ఖర్చుగా చూడకూడదు. ఇది స్కూల్ పిల్లల భవిష్యత్తు మీద ప్రభుత్వం చేస్తున్న పెట్టుబడిగా చూడాలి. ఇది అక్షర సత్యం. దీనివలన శక్తివంతమైన మానవ వనరులను తయారు చేయగలుగుతాం. సమాజంలో అన్ని వర్గాలకు సమానమైన అవకాశాలు దక్కినప్పుడు కుల మతాలకు అతీతంగా, ప్రతీ పేద కుటుంబం ఎదిగినప్పుడే భారతదేశం శక్తివంతంగా మారుతుందని ప్రధానమంత్రి మోదీ ఎన్నో సార్లు చెబుతున్నారు. యూనిసెఫ్, ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ నివేదికల ప్రకారం భారత్ లోని పిల్లలలో 35 శాతం పైగా వయసుకు తగ్గ పొడవు లేరు. 19 శాతం తీవ్ర పోషకాహార లోపంతో ఉన్నారు. పదవ తరగతి పూర్తయ్యే లోపు పేదవాళ్ల పిల్లలు 12 నుండి 17 శాతం వరకు డ్రాప్ అవుట్ అవుతున్నారు. కావున గరికపాటి వారు దేశ భవిష్యత్తులో కీలకపాత్ర పోషించే యువత విషయంలో ఆయన పాలు పంచుకోకపోవడం అందరికీ మంచిదని మూల వెంకటరావు అభిప్రాయపడ్డారు.

## భాగ్యలక్ష్మికి సామాజిక సేవా రత్న ఎక్సలెన్సీ అవార్డు

**గాజువాక,మార్చి 22,ప్రభాతవార్త**



సామాజిక సేవా రంగాలలో విశేష కృషి చేస్తున్న జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి ని,నాట్య పరిమళ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ సంస్థ "సామాజిక సేవా రత్న ఎక్సలెన్సీ అవార్డు" తో సత్కరించింది. బి. హెచ్.పి.వి గేటు ఎదురుగా ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన అష్టోత్తర శత సంగీత నాట్య ఉత్సవంలో భాగంగా నిర్వాహకులు ఈ అవార్డును భాగ్యలక్ష్మి కి అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 69వ, వార్డు మాజీ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ భారత సంస్కృతి, సాంప్రదాయాలను ముందు తరాలకు అందిస్తున్న నాట్య పరిమళ సేవలు ప్రశంసనీయమని అన్నారు. సంస్థ వ్యవస్థాపకులు కె. సత్యనారాయణ రెడ్డిని, డాక్టర్ లిపికా రెడ్డిని, కార్యక్రమ నిర్వాహకులు బాల గణేష్ ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో భాగంగా సమాజ సేవకులను సత్కరించడం గొప్ప విషయం అని కొనియాడారు. కార్యక్రమంలో నాట్య పరిమళ అకాడమీ విద్యార్థినులు గానంతో, నృత్యంతో ఆహుతులను అలరించారు.

## సర్ప సంరక్షకుడు కిరణ్ కుమార్‌కు ఘన సన్మానం

**గాజువాక,మార్చి 22,ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం అందుకున్న ప్రముఖ సర్ప సంరక్షకుడు రొక్కం కిరణ్ కుమార్‌ను ఆదివారం విశాఖ స్టీల్ ప్లాంట్ సెక్టర్ 6లో ఘనంగా సన్మానించారు. వరసిద్ధి వినాయక పూజ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీఐ దాలిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కిరణ్ కుమార్ గత 22 ఏళ్లుగా సుమారు 32,000 పాములను పట్టుకుని అటు ప్రజలను, ఇటు మూగజీవాలను కాపాడుతున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర ఉగాది పురస్కారం అందుకోవడం విశాఖపట్నంకే గర్వకారణమని పేర్కొన్నారు. కిరణ్ కుమార్ మరిన్ని ఉన్నత అవార్డులు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వీర్రాజు, మణికుమార్, విల్లా రామ్మోహన్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే అస్త్రం

**గాజువాక,మార్చి 22,ప్రభాతవార్త**



విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో పాటు ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో దోహదపడుతుందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్, గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) పేర్కొన్నారు. ఆటోనగర్‌లోని ఒక ప్రైవేటు పాఠశాలలో వెడాకాయ్ కరాటే డు అసోసియేషన్ విశాఖ అధ్యక్షుడు రాము మాస్టర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఖీకరాటే గ్రేడ్ టెస్ట్‌ఖీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ.. నిత్యం గంటపాటు కరాటే సాధన చేయడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తాయని తెలిపారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు ఉన్నత చదువుల్లోనూ, ఉద్యోగాల్లోనూ ప్రాధాన్యత ఉంటుందని, తద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షించారు. అనంతరం గ్రేడ్ టెస్టులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెల్టులు, సర్టిఫికెట్లను పంపిణీ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్‌లు కిషోర్, గోవర్ధన్, అగస్త్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆలుఫ్లోరైడ్..శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ములగాడలో కంటి వైద్య శిబిరం

**గాజువాక,మార్చి 22,ప్రభాతవార్త**



పేదలకు నాణ్యమైన కంటి వైద్యం అందించే లక్ష్యంతో ఆలుఫ్లోరైడ్ లిమిటెడ్, శంకర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ములగడలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభించింది. సంస్థ సామాజిక బాధ్యత లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఆలుఫ్లోరైడ్ లిమిటెడ్ డైరెక్టర్ కె. పురుషోత్తం నాయుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎ. చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంధత్వ రహిత సమాజం కోసం శంకర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలకు తమ సంస్థ తరపున పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు, కళ్లద్దాలను పంపిణీ చేశారు. వైద్యులు దిత్యా, గౌతమి నేతృత్వంలోని బృందం మొత్తం 503 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 354 మందిని కళ్లద్దాల కోసం ఎంపిక చేయగా, 285 మందికి అక్కడికక్కడే అద్దాలను అందజేశారు. మరో 100 మందికి మందులు పంపిణీ చేయగా, తీవ్ర సమస్యలతో ఉన్న 55 మందిని ఉచిత శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేసినట్లు శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జీఎం కె. బంగార్రాజు తెలిపారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఎన్. అప్పలరాజు,ఈశ్వర్‌రావు, రత్నం రాజు, అరుణ్‌కుమార్,శృతి పాల్గొన్నారు.

## వైకాపా నేతలకు ఘన సత్కారం

**గాజువాక,మార్చి 22,ప్రభాతవార్త**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక పదవులు పొందిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, సీనియర్ నేత తిప్పల నాగిరెడ్డిలను ఆదివారం 87వ వార్డు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టిన అమర్నాథ్‌ను, పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సభ్యునిగా నియమితులైన నాగిరెడ్డిని వారు ఘనంగా సత్కరించారు. వార్డు పార్టీ జిల్లా కార్యదర్శి ప్రగాఢ వేణుబాబు, సీనియర్ నాయకుడు ఇల్లపు రాము ఆధ్వర్యంలో నేతలకు శాలువాలు కప్పి, పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇల్లపు రాము మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయానికి వీరి నియామకాలు ఎంతో తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు అమూజుల వెంకట్రావు, దబ్బాల సత్తిబాబు, మార్పు గోవిందా, గుంట్ల శ్రీను, కె.వెంకటరమణ, పి.జగన్నాధం, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ పరిధిలో అద్భుతంగా హ్యాపీ సండే

**- హ్యాపీ సండే కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్న కాలనీవాసులు, నివాసిక సంక్షేమ సంఘాలు, సీనియర్ సిటిజెన్లు, యువతీ యువకులు, చిన్నారులు, నగర ప్రజలు**

**విశాఖపట్నం, మార్చి 22, ప్రభాతవార్త**



రాష్ట్ర మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆదేశాలు, మార్గదర్శకాలతో విశాఖ నగరంలో అన్ని జోన్ల పరిధిలో "హ్యాపీ సండే" కార్యక్రమాలు ఆదివారం జీవీఎంసీ అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించారు. హ్యాపీ సండే కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా ప్రజలు, నివాసిత సంక్షేమ సంఘాలు, విద్యార్థిని విద్యార్థులు, సీనియర్ సిటిజనులు, ప్రజాప్రతినిధులు పాల్గొని హ్యాపీ సండే కార్యక్రమాన్ని జయప్రదం చేశారని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి, సామాజిక ఐక్యత మరియు కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజల నుండి మంచి స్పందన లభిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్, పార్క్ అసోసియేషన్స్, సామాజిక సంస్థలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, రిసోర్స్ పర్సన్స్, వృద్ధులు, విద్యార్థులు, చిన్నారులు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారన్నారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు పార్కులు, ఓపెన్ స్పేసులు, బీచ్ ప్రాంతాలు, కమ్యూనిటీ హాల్స్, కళ్యాణ మండపాలు, బహిరంగ ప్రదేశాలు వంటి ప్రదేశాలలో కార్యక్రమాలు నిర్వహించారని, ఈ సందర్భంగా క్రీడలు, యోగా, నృత్యం, పాటలు, మిమిక్రీ, వేసవి అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక మరియు వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించి ఉత్సాహభరిత వాతావరణం కల్పించామన్నారు.

ong-11..ong-11..qxd 3/23/2026 12:32 AM Page 1






## పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి వెండి భరిన బహుకరణ

**పాడేరు,మార్చి22, ప్రభాతవార్త:**
గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం గిరిజన ప్రాంత విలవేల్పుగా పేరుగాంచిన పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయానికి పాడేరు తలార్సింగి వాస్తవ్యులు గుడిస భానుమతి కుటుంబ సభ్యులు అమ్మవారికి వెండి నూతన కుంకుమ భరిన తయారు చేయించి ఆ బారిన ను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేయగా వారి సమక్షంలో అమ్మవారి చేతిలో వెండి భరిన పెట్టి అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పాల్గొన్నారు.





## మాదల గ్రామంలో మీకోసం మీ పోలీస్

**అరకులోయ, మార్చి 22, ప్రభాతవార్త**
అరకులోయ మండలం, మాదల పంచాయితీ మాదల గ్రామం లో ఆదివారం పాడేరు డిఎస్పి అభిషేక్ నేతృత్వంలో , అరకులోయ సబ్ ఇన్స్పెక్టర్ జి గోపాలరావు ఆధ్వర్యంలో మీకోసం.... మీ పోలీస్...అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పి అభిషేక్ మాట్లాడుతూ గంజాయి, నాటుసారా, సైబర్ క్రైమ్ మరియు రోడ్ ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ గంజాయి కి దూరంగా ఉండాలని, గంజాయి పండించడం గాని అమ్మడం గాని గంజాయి స్మగ్లర్లకు సహకరించడం గానీ చేయవద్దని, అలా చేసినట్లయితే తగు చర్యలు తీసుకొని జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. అలాగే నాటు సారా కు బానిసై మీ ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, నాటు సారా ఎవరైనా అమ్మినా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే సైబర్ క్రైమ్ వాల్లు పెట్టే వాట్సాప్ లో లింకుల కు రిప్లై చేయవద్దని అలాగే ముఖ్యంగా రోడ్ యాక్సిడెంట్లు కు ఎక్కువగా మైనర్లు చనిపోతున్నారని తెలిపారు. బైకులు మైనర్లకు ఇవ్వొద్దని అలాగే మైనర్లు బైకులు మీద ఉన్నట్లయితే వాళ్లపై కేసు లు పెడతామని, అలాగే మైనర్లకు బైకులు ఇచ్చిన ఓనర్లు మీద కూడా కేసులు కట్టడం జరుగుతుందని అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వితంతువులుకు హెచ్ ఆర్ ఏ సి ఏ నిత్యావసర సరుకులు పంపిణీ

**అరకులోయ, మార్చి 22, ప్రభాతవార్త :**
అరకులోయ కొండ వీధిలో ఆదివారం మానవ హక్కుల నేల నిరోధక సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కే కృష్ణకుమారి ఆధ్వర్యంలో వితంతువులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది. అల్లూరి జిల్లాలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెచ్ ఆర్ ఏ సి ఏ తన సేవా కార్యక్రమంలో భాగంగా వితంతువులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రజల సహాయ సహకారాలతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతానని స్పష్టం చేశారు . సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉందని, పదిమందికి ఉపయోగపడాలన్న ఉద్దేశంతో అందరి సహకారంతో ముందుకు వెళుతున్నానని కృష్ణకుమారి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఏ సి ఏ అరకులోయ మండల మహిళా ఉపాధ్యక్షురాలు కే సింహాచలం పాల్గొన్నారు.



## సూపర్ స్టార్ కృష్ణ ప్రెస్టేజీయర్ అవార్డు అందుకున్నకొట్టగుళ్ళి రామారావు

**పాడేరు,మార్చి22, ప్రభాతవార్త:**
గుంటూరు జిల్లా కల్చరల్ ఆర్గనేజేర్ పార్వేజ్ చీష్టి సూపర్ స్టార్ కృష్ణ, కృష్ణ ప్రెస్టేజీయర్ అవార్డు ప్రధానోత్సవ పురస్కారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ అవార్డు ప్రధానోత్సవ పురస్కారంలో అల్లూరి సీతారామరాజు జిల్లా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు అభిమాన సంఘం అధ్యక్షులు కొట్టగుళ్ళి రామారావు కు కృష్ణ ప్రెస్టేజీయర్ అవార్డు ను అ్నదజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కల్చరల్ ఆర్గనేజేర్ పార్వేజ్ చీష్టి సూపర్ స్టార్ కృష్ణ ప్రతినిధులకు అవార్డు అందుకున్న కొట్టగుల్లి రామారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## అమ్మవారి భక్తులకు అన్న సమారాధన

**పాడేరు,మార్చి22, ప్రభాతవార్త**
గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆదివారం ఆలయ కమిటీ మరియు స్వాతిక సాయి వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి రొబ్బ ఉషారాణి,దేశిది గంగాభవాని చేతుల మీదగా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, కిల్లు చంద్రమోహన్ కుమార్,దుర్గా పూజారి రంజిత్ కుమార్, కొణతాల సతీష్, బింగినపల్లి హరిబాబు, పిట్టనవీన్, కూర రాము, లకె రత్నబయి,పలాసి రమణమ్మ, మోద స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అమలగుడలో సీసీరోడ్డు నిర్మాణం చేయాలి

**డుంబ్రిగుడ: మార్చి :22: (ప్రభాతవార్త):**
మండలంలోని సొవ్వా పంచాయతీ అమలగుడలో సీసీరోడ్డు నిర్మాణం చేయాలని గసభ పంచాయితీ మాజీ సర్పంచి పీ .సురేష్ డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులతో ఆ గ్రామంలో ఆదివారం సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధిరోడ్డు లేక వర్షకాలంలో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీధిరోడ్డు నిర్మాణ పనులు ఆ రకో రగా పనులు చేపట్టి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. అసౌకర్యం నడును వీధితో గిరిజనులు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అమలగుడకు సీసీరోడ్డు నిర్మాణం చేపట్టి కష్టాలను తీర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మత్తు మహేష్ సుబ్బారావు, వసంత్ తదితరులు పాల్గొన్నారు.



## జలగలగడ్డ రోడ్డు ప్రదేశాన్ని పరిశీలించిన గిరిజన ఉద్యోగుల సంఘం ప్రతినిధుల బృందం

**పాడేరు,మార్చి22, ప్రభాతవార్త:**
చింతపల్లి మండలం జలగల గడ్డ గ్రామస్తులు గత 20 రోజులుగా రోడ్డు విషయం గురించి ఐటిడిఏ ఎదుట దీక్ష చేస్తున్న నేపథ్యంలో అక్కడ వస్తవ పరిస్థితు లు తెలుసుకోవటానికి గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మసాడా ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఆ ప్రదేశాన్ని సందర్శించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం కోశాధికారి వలసనైని కొండలరావు కార్యదర్శి కూడ ఈశ్వరరావు, చప్పాలి యూవరాజు, మర్రి చిన్నయ్య మరియు ప్రజా సంఘాలు పాల్గొన్నారు.



# హైవేపై గోర రోడ్డు ప్రమాదం..

- రోడ్డుకి దిగువున ఉన్న ఇంట్లోకి దూసుకెళ్లిన కారు...
- మూడేళ్ల బాలుడు మృతి...

**గూడెం కొత్తవీధి మార్చి 22 (ప్రభాతవార్త)**
మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలో తోటమామిడి వీధి వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ ఉద్యోగి సిరిబల సత్యనారాయణ వరప్రసాద్ తన భార్యతో వస్తుం డగా రింతాడ తోటమామిడి వీధి 516(ఈ) జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న కారు అదుపుతప్పిన కారు డివైడర్‌ను బలంగా ఢీకొట్టి పల్టీలు కొడుతూ రహదారి కింద ఉన్న ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో తల్లి ఒడిలో ఉన్న మూడేళ్ల బాలుడు వంతల లోకేష్ మృతి చెందగా,బాలుడు తల్లి దేవి తీవ్రంగా గాయ పడింది. ప్రాథమిక సమాచారం మేరకు పెదవలస వైపు నుంచి రింతాడ దిశగా వస్తున్న కారు ఒక్కసారిగా అదుపుతప్పింది. వేగంగా వస్తున్న వాహనం ముందుగా జాతీయ రహదారి డివైడర్‌ను బలంగా ఢీకొట్టి, ఆపై రోడ్డుకి కింద వైపు ఉన్న ఇంటి వద్దకు దూసుకెళ్లినట్లు తెలుస్తోంది.ఫోటోలో కూడా కారు ఇంటి ముందుభాగాన్ని ఢీకొట్టి నట్లు, షెడ్ భాగం దెబ్బతిన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.అపఘాతం జరిగిన సమయంలో ఇంట్లో దేవి తన కుమారుడు లోకేష్‌కు పాలు ఇస్తున్నట్లు స్థానికులు తెలిపారు.ఈ క్రమంలో ఒక్కసారిగా దూసుకొచ్చిన కారు తల్లి, కుమారుడిని బలంగా ఢీకొట్టడంతో ఇద్దరికీ



తీవ్ర గాయాలయ్యాయి. సమీపంలో ఉన్న స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను బయటకు తీశారు.అక్కడే ఉన్న అల్లూరి జిల్లా వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్ తన వాహనంలో గాయపడిన వారిని హుటాహుటిన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.వైద్యులు ప్రథమ చికిత్స అందించి బాలుడు లోకేష్ పరిస్థితి విషమంగా ఉందని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. వైద్యాధికారుల సూచనల మేరకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా ఆసుపత్రి ఆవరణంలోకి వెళ్లేసరికి మూడేళ్ల బాలుడు లోకేష్ పరిస్థితి



విషమించి ప్రాణాలు కోల్పోయాడు. దేవి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఈ విషాద ఘటనతో రింతాడ తోటమామిడి వీధిలో విశాదఛాయలు అలుముకున్నాయి.బాలుడి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు,గ్రామస్తులు కన్నీరుమున్నీర య్యారు. ఒక్కసారిగా ఇంట్లోకే కారు దూసుకురావడంతో గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదానికి అతివేగమే కారణమా, లేక డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమేనా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై జీకే వీధి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## రాజకీయ పార్టీల లోగోలు
## ఉందామా..? ఊరుకుందామా...?ఉరికెద్దామా...?

**స్థానిక ఎన్నికల వేళ స్థానికనేతల మనో పంచాయితీ**

**కొయ్యూరు మార్చి 22 ప్రభాతవార్త**




ఇక రేపో మాపో స్థానిక, మరియు పంచాయితీ ఎన్నికలు రానున్న వేళ, స్థానిక నేతలు ఉన్న పార్టీలో ఉండాలా? ఎదుటి పార్టీలోకి దూకేయ్యాలా? అనే మనో పంచాయితీలో పడ్డట్టు తెలుస్తోంది. మండలంలోని 33 గ్రామ పంచాయతీలకు, 14 ఎంపీటీసీ స్థానాలకు త్వరలో పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్వరలో గ్రామపంచాయతీ, స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఎన్నికలవేళ గ్రామాలలో తాముున్న పార్టీ పరిస్థితి ఏంటి? ప్రజలలో అనుకూలత ఎం? వ్యతిరేకత ఎం? తాము స్వపార్టీలో ఉంటే టిక్కెట్ వస్తుందా? రాధా? ఒకవేళ వచ్చినా గెలుస్తామా? గెలవమా? స్వపార్టీలో ఉంటే మంచిదా? అవకాశం బట్టి ఎదుటి పార్టీకి దూకేస్తే మంచిదా? అనే మీమాంసలో స్థానిక నేతలు మనస్సులో మల్ల గుల్లాలు పడుతున్నట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా కొన్ని ప్రధాన పార్టీలకు ఒక్కో పంచాయితీలో రెండు, మూడు గ్రూపులు ఉన్న వేళ ఏ గ్రూపు తరఫు అభ్యర్థిగా బరిలోకి దిగితే తాము గెలుస్తామో? అన్న అంచనాలను కూడా స్థానిక నేతలు వేసుకుంటున్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో గెలిచిన ఒకరిద్దరు సర్పంచులు కూడా ఈసారి అధికార పార్టీ నుంచి అవకాశం కోసం ఆశ పడుతున్నట్టు తెలుస్తోంది. గతంలో వైసిపి గాలి అధికంగా వీచినందున గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు ఈసారి ఏమేరకు తమ సత్తా చాటుతారేమో? అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. ఏది ఏమైనా ఈసారి స్థానిక, పంచాయతీ ఎన్నికల ముందు గ్రామాలలో పార్టీ ఫిరాయింపులు అధికంగా ఉంటాయని స్థానిక రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా మండల టిడిపిలో ఉన్న విభేదాల కారణంగా ఈసారి కూడా మండలంలో తామే ఆదిపత్యం చలాయించడం ఖాయమన్న ధీమాలో వైసీపీ నేతలు ఉన్నట్టు కనబడుతోంది.

## జాబ్ క్యాలెండర్‌లో ఆదివాసుల ఉద్యోగ,ఉపాధ్యాయ ప్రస్తావన లేకపోవడం తగదు

- ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ హామీ ఎప్పడు అమలు చేస్తారు
- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్

**అరకులోయ, మార్చి 22, ప్రభాతవార్త**




రాష్ట్ర ప్రభుత్వం ఉగాది సందర్భంగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్ 10,060 ఉద్యోగాల్లో ఆదివాసుల ఉద్యోగ,ఉపాధ్యాయ నియామక పోస్టు ప్రస్తావన లేకపోవడం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసులకు అనేక సందర్భాల్లో ఇచ్చిన హామీ 100 శాతం రిజర్వేషన్ గురించి కనీసం ప్రస్తావన చేయకపోవడం ఆదివాసులకు తీవ్రని అన్యాయం చేయడమేనని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక రిజర్వేషన్ చట్టం చేయాలని, ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేసారు. అరకులోయ గిరిజన సంఘం భవనంలో ఆదివారం ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు బురిడి దశరథ్ తో కలిసి పొద్దు బాలదేవ్ మీడియాతో మాట్లాడారు. ఆదివాసీ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తామని ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో హామీ ఇవ్వడం జరిగిందని, హామీ అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన ఆదివాసీ నిరుద్యోగులు గత మెగా డీఎస్సీలో సుమారు 5 వేల ఉపాధ్యాయ పోస్టులు కోల్పోయారని, దీని ఫలితంగా ఆదివాసీ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయి ఆదివాసీ నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురియ్యారన్నారు. ఆదివాసీ ప్రాంతంలో ఐటీడీఏ ల పరిధి లో ప్రాజెక్ట్ అధికారి పర్యవేక్షణలో ఆదివాసీ ప్రత్యక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసి ప్రాంతంలోఆదివాసీ అభ్యర్థులకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ప్రభుత్వం ఆదిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు తరలిరండి

- ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర

**డుంబ్రిగుడ: మార్చి: 22:( ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధితోపాటు లక్షలాది నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకు దోహదపడే ఆర్సిలార్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు తరలిరావాలని ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర పిలుపునిచ్చారు. మండలంలోని కొర్రాయి పంచాయతీ సాయినగర్, బోందుగుడ, బలుగుడలో విస్తత ప్రచారాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం నిర్వహించారు. దేశంలోనే అతిపెద్ద ఆర్సిలార్ మిట్టల్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంతి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కాళ్యాణ్ ఈనెల 23న శంకుస్థాపన చేయనున్నారని ఆయన చెప్పారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో 30వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు తీరునున్నాయని, ప్రత్యేక్షంగా, పరోక్షంగా 1లక్ష మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని ఆయన తెలిపారు. మహోన్నత శంకుస్థాపనకు తరలివచ్చి శంకుస్థాపన కార్యక్రమానికి భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరావు, ఎస్టీసెల్ నియోకవర్గ అధ్యక్షుడు కొములునాయుడు, క్లస్టర్ ఇన్చార్జి మోహన్ దాసు, నాయకులు సుబ్బారావు, వెంకటరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు

## ముందే కష్టం.. దానికి తోడు మరింత నష్టమా?

**అగ్ని ప్రమాదంలో కిడ్నీ బాధితుని పూరిల్లు దగ్ధం - కొయ్యూరు ఎస్ఐ ఆర్థిక సాయం**

**కొయ్యూరు మార్చి 22 ప్రభాతవార్త**



ముందే నిరుపేద కుటుంబం, రెక్కాడితే గాని డొక్కాడదు.. దీనికి తోడు కుటుంబ యజమానికి కిడ్నీ సమస్య, క్రమం తప్పకుండా డయాలసిస్ చేయించుకోవాల్సిందే. ఇటువంటి కష్టంలో ఉన్న కుటుంబానికి మరొక నష్టం వచ్చి పడింది. శనివారం అర్ధరాత్రి మండలంలోని చీడి పాలెం పంచాయితీ, సింగవరం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గ్రామానికి చెందిన పాము రాజు పూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. ఇంట్లోని సామాగ్రి, రూ. 1.50వేల నగదు, డయాలసిస్ పత్రాలు ఇతరత్రా పూర్తిగా కాలిపోయి బాధితుడు పాము రాజు, భార్య ఇద్దరు పిల్లలు కట్టుబట్టలతో మిగలడం చూపరులను తీవ్ర విచారానికి గురిచేసింది. కుటుంబ యజమాని పాము రాజు గత కొంతకాలంగా రెండు కిడ్నీల సమస్యతో డయాలసిస్ చేయించుకుంటూ చేతనైన కూలీ పని చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఇటువంటి ఇంట్లో ఈ విషాదకర సంఘటన జరగడం అందరినీ కంట నీళ్ల పెట్టిస్తోంది. విషయం తెలుసుకున్న కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ ఆదివారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తన వంతు సాయంగా కొంత ఆర్థిక సాయం అందించారు. అంతేకాక ఇటువంటి కష్టకాలంలో దాతలు ముందుకు వచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఎస్సై తో పాటు స్థానిక నేతలు జలుమూరి గోవిందు, ముచ్చల రాజు తదితరులు పాల్గొన్నారు.

## 25వ తేదీన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**పాడేరు,మార్చి22, ప్రభాతవార్త:**
పాడేరు గిరి కైలాస క్షేత్ర ప్రాంగణంలో " శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి " నూతన ఆలయ నిర్మాణానికి ఈ నెల 25వ తేదీ బుధవారం ఉదయం 9గ నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నామని ఆలయ ధర్మక ర్తకొట్టగుల్లి సింహాచలం నాయుడు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున భక్తులందరూ విచ్చేసి స్వామివారి పూజా కార్యక్ర్రమలో పాల్గొని ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిందిగా ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం కోరారు.

## చపగెడ్డ రహదారిపై 15 అడుగుల కొండచిలువ

- హతమార్చిన గ్రామస్థులు..



**గూడెం కొత్తవీధి మార్చి 22 (ప్రభాతవార్త)**
చింతపల్లి జీకే వీధి ప్రధాన రహదారి చాపగడ్డ సమీపంలో భారీ కొండచిలువ సంచరించింది. చాపగడ్డ ప్రాథమిక పాఠశాల సమీప రహదారిపై ఆదివారం సాయంత్రం రోడ్డు దాటుతూ భారీ కొండచిలువ కనిపించడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు, సుమారు 15 అడుగుల పొడవు ఉన్న ఆ కొండచిలువ జనావాసాల్లోకి రావడంతో అక్కడున్న గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు, మరి ముఖ్యంగా అక్కడే పాఠశాల ఉండటంతో విద్యార్థులకు ప్రమాదం ఉంటుందని భావించి స్థానికులు దాన్ని హతమార్చారు.

## ఎంవివి ప్రసాద్.. మీ స్పందనకు ఓ వందనం..!

- అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన జిసిసి మాజీ చైర్మన్



**కొయ్యూరు, మార్చి 22, ప్రభాతవార్త**
అగ్ని ప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన ఓ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతుగా తక్షణమే స్పందించిన జిసిసి మాజీ చైర్మన్, టిడిపి నేత ఎంవివి ప్రసాద్ ను ఉద్దేశించి స్థానికులు మీ స్పందనకు వందనం అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చీడి పాలెం పంచాయితీ, సింగవరం గ్రామంలో శనివారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన ఓ అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు పాము రాజు, భార్య నాగమణి చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధమై, అందులోని రూ. లక్ష యాభై వేలు నగదు, బంగారు ఆభరణాలు, ఇతర సామాగ్రి, డయాలసిస్ రిపోర్టులు అగ్నికి బూడిదయ్యాయి. ఇది తెలుసుకున్న జిసిసి మాజీ చైర్మన్ టిడిపి నేత ఎంవివి ప్రసాద్ తక్షణమే స్పందించి ఆదివారం సింగవరం గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించి, రూ. 5 వేలు ఆర్థిక సాయం, 50 కిలోల బియ్యం అందించారు. అంతేగాక ప్రభుత్వం నుండి తగు నష్టపోయారని వచ్చేలా తన వంతు కృషి చేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. టిడిపి నేత ఎంవిపి ప్రసాద్ స్పందన తీరుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో మెడిబోయిన చిన్న, జలుమూరి గోవింద్, ముచ్చల రాజు, గజ్జి అప్పలరాజు, మామిడి గిరి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వల గడువు మరో రెండు రోజులే

- సంకాడ పంచాయతీ అధ్యక్షులు ఈశ్వరరావు

**గూడెం కొత్తవీధి,మార్చి 22 (ప్రభాతవార్త):**
మరో రెండు రోజుల్లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ఉత్సవాలు ముగియనున్నాయని సంకాడ పంచాయతీ అధ్యక్షులు ఊళం ఈశ్వర్ తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రారంభమైన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకోవడం అంటే సమాజంలో మంచి వైపు నిలబడటం అని ఈశ్వరరావు అన్నారు. గౌరవాన్ని పెంపొందించడం,వ్యవస్థలో మార్పు కోసం ఉద్యమించే వారే జనసేన ఉద్యమి అని అన్నారు. సాధారణ కార్యకర్త నుండి నాయకులు ఆయే అవకాశం కల్పనా ఈ సభ్యత్వంతో సాధ్యం రాజకీయ సామాజిక అంశాలపై శిక్షణ పొందే అవకాశాలు సభ్యత్వం ఉన్న వారికే పార్టీ కమిటీలో అవకాశం మీ కుటుంబానికి భరోసా కల్పించిన ప్రతి ఉద్యమికి ఐదు లక్షల ప్రమాద బీమా పార్టీ కల్పిస్తుందన్నారు. ఉద్యమి సభ్యత్వం రెన్యువల్ కోసం ఆధార్ కార్డు నూతన సభ్యత్వం కొరకు మీ ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు ఫోటో ఫోన్ నెంబరు రుసుము చెల్లించవలసి ఉంటుందిని ఈ నెంబర్‌కు 9493970615 ఫోను చేయవలసిందిగా ఆయన కోరారు.

## వైయస్ జగన్ నమ్మకానికి తగిన విధంగా పనిచేద్దాం

- జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ పిలుపు

**అనకాపల్లి మార్చి 22 :(ప్రభాతవార్త)**
వైసిపి అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ నమ్మకానికి అనుగుణంగా పనిచేద్దామని వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం మునగపాక మండల పార్టీ కార్యాలయంలో మునగపాక మండలంలో 26 పంచాయతీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తనపై ఉంచిన నమ్మకంతో మూడవసారి అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమించారని తెలిపారు. ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మునగపాక మండలానికి చెందిన ప్రతి నాయకుడు, కార్యకర్త, అభిమాని అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తిగత విభేదాలను పక్కనబెట్టి పార్టీ అభివృద్ధి కోసం ఒక్కటిగా ముందుకు సాగితేనే విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తరించి, ప్రజలకు చేరువగా ఉండేలా కృషి చేయాలని సూచించారు పార్టీపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని బొడ్డేడ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు,26 గ్రామాల పంచాయతీల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్

**పాయకరావుపేట మార్చి 22 ప్రభాతవార్త:**
పాయకరావుపేట నియోజకవర్గంలో ఏర్పాటైన, ఏర్పాటు అవుతున్న పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీసీసీ జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నక్కపల్లి మండలంలో ఆర్సి లర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటును స్వాగతిస్తున్నామన్నారు. పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం ఎన్నో రకాల రాయితీలు కల్పిస్తున్నారని, రాయితీ పొందిన పరిశ్రమలు చుట్టుపక్కల ఉన్న గ్రామాల అభివృద్ధి, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు పట్టించుకోవటం లేదని విమర్శించారు. ఇప్పటికే ఏర్పాటైన డక్కన్, హెటెరో పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చేందుకు పరిశ్రమల యాజమాన్యం చర్యలు తీసుకోలేదన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నారే గాని ఆచరణ మాత్రం నోచుకోవటం లేదన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇక్కడ పరిశ్రమల్లో ఉద్యోగాలు చేస్తుంటే, ఇక్కడ వారు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. ఉన్న పరిశ్రమలతో పాటు, కొత్తగా ఏర్పాటు అయ్యే స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమ యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని, స్థానికులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చర్యలు తీసుకోవాలని జగతా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

23-3Pg8exHMNWJQE.qxd:23-3Pg8exHMNWJQE.qxd 1/1/02 6:09 AM Page 1



## మంత్రి పదవి ఊడగొట్టిన సీనియర్ ఐఎఎస్ ఆత్మహత్య

**అమృత్‌సర్,మార్చి 22:** పంజాబ్‌లో రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్యాలయంలో పనిచేసే సీనియర్ అధికారి గగన్‌దీప్ సింగ్ రణ్‌ధావా ఆత్మహత్య కేసు ఆ రాష్ట్ర మంత్రి లల్జీత్ సింగ్ భుల్లర్ మంత్రి పదవిని ఊడగొట్టింది. మంత్రి లల్జీత్ సింగ్ వేధింపుల కారణంగానే ఒత్తిడి తట్టుకోలేక తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని సదరు అధికారి తన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. దాంతో ఆయన భార్య ఉపిందర్ కౌర్ రంజిత్ అవెన్యూ పోలీస్‌స్టేషన్‌లో మంత్రిపై ఫిర్యాదు చేసింది. మంత్రి లల్జీత్ సింగ్ భుల్లర్, ఆయన తండ్రి సుఖ్‌దేవ్ సింగ్ భుల్లర్, మంత్రి పీఏ తన భర్తను శారీరకంగా, మానసికంగా వేధించారని కౌర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ముగ్గురు కలిసి వేధింపులతో తన భర్తను ఆత్మహత్య చేసుకునే స్థితికి తీసుకెళ్లారని ఆరోపించారు. ఉపిందర్ కౌర్ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఆ ముగ్గురిపై కేసు నమోదు చేశారు. పంజాబ్ సిఎం నిష్పాక్షిక విచారణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేయాలని మంత్రి లల్జీత్‌సింగ్‌ను ఆదేశించారు. దాంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. రంధావా ఆత్మహత్య పంజాబ్ రాజకీయాల్లో ఒక్కసారిగా కలకలం రేపింది. ఈ ఘటనపై ప్రతిపక్షాలైన కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ తీవ్రంగా స్పందించాయి.

# మోడీ @ 8931

## పాలనలో నరేంద్ర మోడీ సరికొత్త రికార్డు

### ముఖ్యమంత్రి, ప్రధాని పదవిలో నిర్విరామంగా కొనసాగింపు



**న్యూఢిల్లీ, మార్చి 22:** ప్రధాని నరేంద్ర మోడీ భారత రాజకీయాల్లో ఓ చారిత్రక మైలురాయిని అందుకున్నారు. ఎన్నికైన ప్రభుత్వానికి అత్యధిక కాలం అధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోడీఅధి గమించారు. ప్రజా జీవితంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఆయన 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. పవన్ కుమార్ చామ్లింగ్ సిక్కిం సీఎంగా 8,930 రోజులు పదవిలో కొనసాగగా, మోదీ ఆ రికార్డును దాటి 8,931రోజులు పూర్తి చేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగాను, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు. ఈ అరుదైన మైలురాయి ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి, నిరంతర ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నరేంద్ర మోడీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ సిఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. 2014 మే 21 వరకు, దాదాపు 13 ఏళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగి, గుజరాత్‌కు అత్యధిక కాలం పనిచేసిన సీఎంగా నిలిచారు. ఆతర్వాత 2014 మే 26న 14వ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్వాతంత్రం తర్వాత జన్మించి ప్రధాని అయిన తొలి వ్యక్తిగా, వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నేతగా ఆయనకు పలు రికార్డులు ఉన్నాయి. పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తిచేసి మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా ఆయన ఘనత సాధించారు. రాజకీయ రికార్డులతో పాటు, డిజిటల్ ప్రపంచంలోనూ మోడీ తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ ఏడాది ఆయన సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లను దాటారు. ఇటీవలే తన యూట్యూబ్ ఛానెల్‌లో 3 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించు కుని, ప్రపంచ నేతల్లో అగ్రస్థానంలో నిలిచారు. గత ఫిబ్రవరిలో ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల మంది ఫాలోవర్లను దాటిన తొలి ప్రపంచ నేతగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాలో 10.1 కోట్ల మంది, ఎక్స్‌లో 10.64 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

# పుదుచ్చేరి రంగంపై మళ్లీ 'స్వామి?'

- కొలిక్కి వచ్చిన సీట్ల సర్దుబాటు.. ఎన్‌డియే అభ్యర్థుల ప్రకటన
- నేడు డిఎంకె-కాంగ్రెస్ జాబితా
- ఒంటరిగానే బరిలోకి విజయ్ పార్టీ టివికె అభ్యర్థుల జాబితా విడుదల




**చెన్నై, మార్చి 22:** పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. ముఖ్యమంత్రి ఎస్.రంగస్వామి నేతృత్వంలోని ఎఐఎన్ఆర్‌సి-బిజెపి-ఎఐఎడిఎంకె కూటమి మరోమారు అధికారం చేజిక్కించుకోవాలని వ్యూహాలు రచిస్తోంది. అటు డిఎంకె-కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈసారి ఎలాగైనా విజయం సాధించాలని పట్టుదలతో ఎన్నికల బరిలోకి దిగింది. రంగస్వామి చుట్టూనే రాజకీయాలు కొనసాగడం విశేషం. రంగస్వామి దాదాపు మూడు దశాబ్దాలపాటు కాంగ్రెస్‌లో కొనసాగారు. అటు ఎఐఎడిఎంకె, ఇటు డిఎంకెలతో కలిసి పుదుచ్చేరిలో ప్రభుత్వాల ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించారు. ఓ సారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. కాంగ్రెస్ నుంచి బయటకొచ్చి ఎఐఎన్ఆర్‌సి పేరుతో పార్టీ చేసి 41 రోజుల్లోనే ఎన్‌డియే అండతో పార్టీని అధికారంలో తెచ్చారు. రెండోసారి సిఎం పగ్గాలు చేపట్టారు. మరోమారు అధికారం తమదేనన్న ధీమాతో సీట్ల సర్దుబాటును పూర్తి చేసుకుని, ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అటు ఇండియా కూటమి సీట్ల సర్దుబాటు అయిపోయింది. ఎన్‌డిఏ కూటమిలో సిఎం రంగస్వామి పార్టీ ఎఐఎన్ఆర్‌సి 16 స్థానాల్లో పోటీ చేస్తుండగా, బిజెపి 10, ఎఐఎడిఎంకె 2, ఎల్‌జెకె 2 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. అటు కాంగ్రెస్- డిఎంకె చెరో 15 స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దించుతున్నాయి. ఇక నామినేషన్లకు సోమవారం ఆఖరి రోజు కావడంతో అన్ని పార్టీల అభ్యర్థులు ఆ బిజీలో ఉన్నారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీలో ఐదు ఎస్‌సి రిజర్వు స్థానాలు. సిఎం రంగస్వామి తత్తాంచ వడి, మంగళం స్థానాల నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే మంత్రులు ఎ.నమశ్శివాయం, జాన్ కుమార్, స్పీకర్ ఆర్.సెల్వం, కాంగ్రెస్-డిఎంకె సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఆయా స్థానాల్లో మరోమారు తమ భవితవ్యం తేల్చుకోనున్నారు. ఎఐఎన్ఆర్‌సి నేతృత్వంలోని ఎన్‌డియే ప్రభుత్వంలో ఏ శాఖ లేని మంత్రిగా కొనసాగిన ఎ. జాన్ కుమార్ (బిజెపి) కామరాజ్ నగర్ నుంచి ముడలియర్‌పేట్ నుంచి పోటీ చేస్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్-డిఎంకె మధ్య సీట్ల సర్దుబా టుపై ఎడతెగని చర్చలు ఆయా పార్టీల్లో గందరగోళం సృష్టించింది. ఆదివారం రాత్రి వరకు సీట్ల సర్దుబాటుపై సమాలోచనలు జరిగాయి. ఎఐసిసి తరఫున కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం నేరుగా ముఖ్యమంత్రి స్టాలిన్‌తో చర్చలు జరపడంతో సమస్య కొలిక్కి వచ్చిందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇరు పార్టీలు 15:15 స్థానాల్లో పోటీ చేయాలని ఓ అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని ఎఐసిసి పెద్దలకు చిదంబ రం వివరించడంతో, అభ్యర్థుల జాబితాపై దృష్టి సారించినట్లు సమాచారం. సోమవారం ఉదయం నేరుగా అభ్యర్థులకు సమాచారం అందజేస్తామని ఎఐసిసి కార్యాలయ వర్గాలు తెలిపాయి. అటు సినీనటుడు, టివికె పార్టీ అధినేత విజయ్ పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. ఆదివారం సాయంత్రం అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. సోమవారం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో కలిసి నామినేషన్ల ప్రక్రియలో స్వయంగా పాల్గొంటారని, అయితే ఏ నియోజక వర్గంలో నామినేషన్ల ప్రక్రియకు హాజరవుతారని మాత్రం తెలియదని టివికె పార్టీ తెలిపాయి. నేటితో నామినేషన్ల ప్రక్రియ ముగియనుండగా ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. ఓటరు తీర్పు ఎలా ఉంటుందో వేచిచూడాలి.

## గోల్డ్ స్మగ్లింగ్‌కేసులో రూ.2 కోట్లు పోగొట్టుకున్న రన్యారావు

**బెంగళూరు, మార్చి 22:** గోల్డ్ స్మగ్లింగ్ కేసు లో నిందితురాలిగా ఉన్న నటి రన్యారావుకు సంబంధించి ఓ నమ్మలేని నిజం వెలుగులోకి వచ్చింది. అక్రమ మార్గంలో కోట్లు సంపాదించాలని స్మగ్లింగ్ మొదలుపెట్టిన రన్యారావు అదే ప్రయత్నంలో ఏజెంట్ చేతిలో మోసపోయి రూ.2 కోట్లు పోగొట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణలో వెల్లడైంది. ఈ విషయాన్ని ఈడీ తన చార్జిషీట్‌లో వివరించింది. తక్కువ ధరకు నేరుగా ఆఫ్రికా గనుల నుంచి బంగారం కొనుగోలు చేయాలని రన్యా ముందుగా ప్లాన్ చేసింది. ఇందుకోసం బెన్ అనే ఉగాండా ఏజెంట్‌ను నమ్మింది. ఆ ఏజెంట్ ఆమె నుంచి రూ.2 కోట్లు తీసుకుని బంగారం ఇవ్వకుండా మోసం చేశాడు. ఆఫ్రికాలో మోసపోయిన తర్వాత, రన్యా తన పంథా మార్చింది. దుబాయ్ మార్కెట్లో బంగారం కొని భారత్‌కు అక్రమంగా తరలించడం ప్రారంభించింది. తన సవతి తండ్రి సీనియర్ పోలీస్ అధికారి కావడంతో ఎయిర్‌పోర్టులో లభించే ప్రోటోకాల్ సౌకర్యాన్ని దుర్వినియోగం చేసింది. ఈసౌలభ్యంతో కస్టమ్స్ అధికారుల కళ్లుగప్పి సులభంగా తప్పించుకునేది. 2024 మార్చి నుంచి 2025 మార్చి మధ్య కేవలం ఏడాది కాలంలోనే ఆమె 15 సార్లు దుబాయ్ వెళ్లివచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ పర్యటనల్లో సుమారు 127 కిలోల బంగారాన్ని స్మగ్లింగ్ చేసినట్లు ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నది. ప్రస్తుతం ఈ కేసులో రన్యారావు బెంగళూరు సెంట్రల్ జైలులో ఉంది.

## ఇంధన భద్రత, స్టోరేజిపైనే భారత్ ఫోకస్

### మంగుళూరు పోర్టుకు చేరిన అమెరికా, రష్యా చమురునౌకలు!

**న్యూఢిల్లీ, మార్చి 22:** మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు, ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులో ఆటంకాలు కొనసాగుతున్న నేపథ్యంలో భారత్ తన ఇంధన భద్రతను పటిష్ఠం చేసుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా అమెరికా నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్‌ని, రష్యా నుంచి ముడి చమురును రాబట్టింది. ఆ రెండు దేశాలకు చెందిన భారీ నౌకలు మంగళూరు పోర్టుకు చేరుకున్నాయి. అమెరికాలోని టెక్సాస్ నుంచి ఎల్పీజీతో బయలుదేరిన పైక్సిస్ పయనీర్ అనే కార్గో నౌక విజయవంతంగా మంగళూరు పోర్టులో లంగరేసింది. ఇదే సమయంలో రష్యా నుంచి ముడి చమురును తీసుకొచ్చిన మరో నౌకను కూడా పోర్టుకు 18 నాటికల్ మైళ్ల దూరంలో నిలిపి ఉంచారు. సింగిల్ పాయింట్ మూరింగ్ వ్యవస్థ ద్వారా ఈ చమురును పైప్‌లైన్‌లోకి, అక్కడి నుంచి మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రోకెమికల్స్ లిమిటెడ్‌కు తరలించనున్నారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ ఇంధన ధరలను స్థిరీకరించే లక్ష్యంతో సముద్రంలో అప్పటికే ప్రయాణంలో ఉన్న రష్యా ముడి చమురు అమ్మకాలకు అమెరికా తాత్కాలికంగా అనుమతి ఇచ్చింది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను గణనీయంగా పెంచింది. ఇరాన్ ప్రమేయంతో నెలకొన్న వివాదాలవల్ల సరఫరాలో ఆటంకాలు ఏర్పడటంతో భారత్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదే క్రమంలో ఈ వారం గుజరాత్‌లోని వాడినార్, ముంద్రా పోర్టులకు నందా దేవి, శివాలిక్ అనే రెండు భారత ఎల్పీజీ ట్యాంకర్లు కూడా సురక్షితంగా చేరుకున్నాయి.

## ఖతార్ సముద్ర జలాల్లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్

**దోహా, మార్చి 22:** ఖతార్‌లో దేశానికి చెందిన ఒక సైనిక హెలికాప్టర్ ఆదివారం సముద్ర జలాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు సిబ్బంది మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. గల్లంతైన వ్యక్తి కోసం అధికారులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడమే ప్రమాదానికి కారణమని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఖతార్‌కు చెందిన హెలికాప్టర్ రొటీన్ డ్యూటీలో ఉండగా సాంకేతిక సమస్య కారణంగా దేశ జలాల్లో కూలిపోయిందని తెలిపింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు సిబ్బంది ఉన్నారని ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వీరిలో ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన ఏడో వ్యక్తి కోసం కోస్ట్ గార్డ్, బోర్డర్ సెక్యూరిటీ, అంతర్గత భద్రతా దళాలకు (లెఖ్వియా) చెందిన ప్రత్యేక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈ ఘటన జరగడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఇది కేవలం సాంకేతిక లోపం వల్ల జరిగిన ప్రమాదమేనని, దీని వెనుక ఎలాంటి శత్రుచర్య లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రమాదానికి గురైన హెలికాప్టర్ రకం, అది కూలిపోయిన కచ్చితమైన ప్రదేశం వంటి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## డొనాల్డ్‌ట్రంప్ ఆరోగ్యంపై మళ్లీ వెల్లువెత్తిన సందేహాలు



**ఫ్లోరిడా, మార్చి 22:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యం మరోసారి చర్చల్లోకి వచ్చింది. ఫ్లోరిడాలోని మార్‌ఎలాగోకు చేరుకున్న ఆయన, ఎయిర్ ఫోర్స్ వన్ విమానం నుంచి దిగుతున్నప్పుడు తీసిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడమే ఇందుకు కారణం. ఈ వీడియోలో ఆయన మెట్లు దిగుతున్నప్పుడు కాస్త నెమ్మదిగా, జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు కనిపించారు. 79 ఏళ్ల ట్రంప్, విమానం మెట్లకు ఉన్న రెయిలింగ్‌ను పట్టుకుని నిదానంగా కిందకు దిగడం ఈ క్లిప్‌లో రికార్డయింది. ఈ వీడియోను ఎక్స్(ట్విట్టర్) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో చాలా మంది షేర్ చేశారు. ట్రంప్ నిజంగా వయసు పైబడినట్లు, అలసిపోయినట్లు కనిపిస్తున్నారు. ఎయిర్ ఫోర్స్ వన్ మెట్లు కూడా సరిగా దిగలేకపోతున్నారనే క్యాప్షన్‌తో ఒక పోస్ట్ విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. ఈ వీడియోపై నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొందరు ట్రంప్ అలసిపోయినట్లు, అస్థిరంగా ఉన్నారని ఆందోళన వ్యక్తం చేయగా, మరికొందరు ఈ వాదనలను కొట్టిపారేశారు. ఆయన ఆరోగ్యం గురించి నిజం చెప్పాల్సిన సమయం వచ్చిందని ఒకరు వ్యాఖ్యానించగా, మరికొందరు ఆయన వయసు, ఆహారపు అలవాట్లను ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. గత కొద్ది నెలలుగా ట్రంప్ ఆరోగ్యంపై విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. ఆయన చేతులు రంగుమారాయని, కాళ్లు వాచినట్లు కనిపిస్తున్నాయని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. వైట్ హౌస్ వైద్యుడు రోనీ జాక్సన్ ఇచ్చిన నివేదికను ఉటంకిస్తూ, తాను అత్యంత ఆరోగ్యవంతుడైన అధ్యక్షుడినని ట్రంప్ గతంలో స్పష్టం చేశారు. తాజా వీడియోతో ఆయన శరీర దారుఢ్యంపై మరోసారి చర్చ మొదలైంది.

## మధ్యప్రాచ్య దేశాల్లో ఇరాన్ దాడులు తక్షణమే నిలిపివేయాలి

- హార్ముజ్ జలసంధిలో రవాణాను పునరుద్ధరించాలి
- ఇరాన్‌కు జీ7 దేశాల డిమాండ్




**ప్యారిస్, మార్చి 22:** మధ్యప్రాచ్యంలోని అనేక దేశాలపై ఇరాన్ మౌలికవనరులపై దాడులు చేయడం, పౌరుల నివాసాలపైనా దాడులు చేయడాన్ని జి-7 దేశాలకూటమి తీవ్రంగా ఖండించింది. కెనడా, ఫ్రాన్స్,జర్మనీ, ఇటలీ, జపాన్; యుకె, యుఎస్ఎ దేశాలు, యూరోపియన్ యూనియన్‌ప్రతినిధులు ఇరాన్ దాడులను తీవ్రంగా ఖండిస్తూ తక్షణమే దాడులు ఆపివేయాలని కోరారు. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్; సౌదీ అరేబియా,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, జోర్డాన్, ఇరాక్‌లపై దాడులుచేయడం గర్హణీయమని పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి 2817 తీర్మానం ప్రకారం ఒప్పందాల ఉల్లంఘనేనని పేర్కొన్నారు. ఇరాన్ దాడులు కేవలం ప్రాంతీయ భద్రతకే కాకుండా ప్రపంచ భద్రతకు కూడా ముప్పుతెస్తాయని ఆందోళన వ్యక్తంచేసారు. ఇరాన్ తక్షణమే ఈ సైనిక చర్యలు దాడులు నిలిపివేయాలనికోరారు. మౌలికవనరులపైనా, పౌర నివాసాలపైనా దాడులు తక్షణమే నిలిపివేయాలని డిమాండ్‌చేసారు. అలాగే హార్ముజ్ జలసంధినుంచి రవాణాను పూర్తిస్థాయిలో సడలించాలని వారు కోరారు. హార్ముజ్ జలసంధి మూసివేత కారణంగా ప్రపంచ సరఫరా చెయిన్ దెబ్బతింటుందని, ఇంధన మార్కెట్లలో అస్థిరత చోటుచేసుకుంటుందని తెలిపారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను సాధించలేదని, ఇప్పటికే తన బాలిస్టిక్ క్షిపణి పథకం కూడా నిలిపివేయాలని, ఈ ప్రాంతీయంగా అస్థిరత కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాలని జీ7 దేశాలు కోరాయి. ఈ దాడులనుంచి రక్షణపొందే హక్కు ఆ దేశాలకు ఉంటుందనేది గుర్తుంచుకోవాలని ఈ దేశాలు కోరాయి. గల్ఫ్‌దేశాలకు తమ సంపూర్ణ మద్దతిస్తామని, ఆదేశాల భద్రత, సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు తాము మద్దతిస్తామన్నారు. దౌత్య కార్యాలయాలు, ఇంధన మౌలికవనరులపై దాడులు అత్యంత అమానవీయమని జిసెవెన్‌దేశాలు పేర్కొన్నారు. ఇరాఖీ కుర్దిస్తాన్ రీజియన్‌లో ఇరాన్‌చేస్తున్నదాడులు అత్యంత హేయకరమని ఈ దేశాల అధినేతలు పేర్కొన్నారు.

## హార్ముజ్ జలసంధి సమీపంలోకి బ్రిటన్ జలాంతర్గామి



**లండన్, మార్చి 22:** హార్మూజ్ జలసంధి వద్ద ఇరాన్‌ను కట్టడి చేసేందుకు ఇతర దేశాలు కలిసి రావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పిలుపునిచ్చారు. అమెరికా ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో హార్మూజ్ జలసంధి గుండా శత్రుదేశాల వాణిజ్య నౌకల రవాణాను ఇరాన్ అడ్డుకుంటున్న నేపథ్యంలో ట్రంప్ ఈవిధంగా అప్పీల్ చేశారు. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. బ్రిటన్‌కు చెందిన అణు జలాంతర్గామి హెచ్ఎంఎస్ ఆన్సన్ హార్మూజ్ జలసంధి వద్దకు చేరుకున్నట్లు సమాచారం. దీనిని ఉత్తర అరేబియన్ సముద్రంలో మోహరించినట్లు బ్రిటిష్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇందులో తోమ్‌హాక్ క్షిపణులు, భారీ టోర్పడోలు, శక్తిమంతమైన ఆయుధ సంపత్తి ఉన్నట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఘర్షణలు మరింత తీవ్రరూపం దాలిస్తే ఇరాన్‌పై బ్రిటన్ దళాలు దాడులు చేయవచ్చనే సంకేతాలు కనిపిస్తున్నాయి. బ్రిటన్ రాయల్ నేవీకి చెందిన ఈ జలాంతర్గామిలో 1000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం అత్యంత కచ్చితత్వంతో ఛేదించగల క్రూయిజ్ క్షిపణులు ఉన్నాయి. శత్రువుల కంట పడకుండా నీటి అడుగు నుంచి దాడి చేయగల సామర్థ్యం దీని సొంతం. ఈ చర్య ద్వారా తన మిత్రదేశమైన అమెరికాకు మద్దతు తెలపడంతో పాటు, ఇరాన్ దూకుడుకు అడ్డుకట్ట వేయాలని యూకే భావిస్తోంది. హార్మూజ్ జలసంధి, ఎర్ర సముద్రం వంటి కీలక వాణిజ్య మార్గాల్లో నౌకాయానానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటమే తమ ఉద్దేశమని రక్షణ వర్గాలు పేర్కొన్నాయి. బ్రిటన్ చర్యపై ఇరాన్, రష్యాలు తీవ్రంగా స్పందించాయి. తమ జలాల్లోకి విదేశీ శక్తులు ప్రవేశిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ హెచ్చరించింది. ఇది యుద్ధాన్ని మరింత రెచ్చగొట్టే చర్య అని, ఉద్రిక్తతలను మరింత పెంచుతుందని రష్యా విమర్శించింది

# మంటల్లో పశ్చిమాసియా

## ఇజ్రాయెల్ అణు పరిశోధన కేంద్రం లక్ష్యంగా ఇరాన్ తీవ్రదాడులు

**జెరూసలేం, మార్చి 22:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. డిమోనా నగరంలోని ఇజ్రాయెల్ కు అత్యంత కీలకమైన అణు పరిశోధనా కేంద్రం లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. అణు పరిశోధన కేంద్రం సమీపంలోని భవనాలపై ఈ క్షిపణులు పడ్డాయి. అయి తే ఈ పరిశోధన కేంద్రానికి ఎలాంటి నష్టం జరగలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, పౌరుల నివాసాలపై దాడులు జరగడంతో 100 మందికిపైగా గాయపడ్డారు. శనివారం ఇరాన్‌లోని కీలకమైన అణుశుద్ధి కేంద్రమైన నతాంజ్‌పై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగానే తాజాగా టెహ్రాన్ ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఇరాన్ నుంచి రెండు బాలిస్టిక్ క్షిపణులు రాగా.. వాటిని అడ్డుకోవడంలో ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థలు విఫలమయినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అరాద్, డిమోనా నగరాల్లోని నివాస ప్రాంతాలపై క్షిపణులు పడ్డాయి. దీంతో పెద్ద ఎత్తున మంగలు చెలరేగగా భవనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అరాద్‌లో జరిగిన దాడిలో దాదాపు 88 మంది గాయపడగా వారిలో 10 మంది పరిస్థితి విషమంగా ఉందని రెస్క్యూ సిబ్బంది తెలిపారు. దెబ్బతిన్న భవనాల నుంచి దాదాపు 150 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వెల్లడించారు. ఇజ్రాయెల్‌కు కీలకమైన అణుపరిశోధనా కేంద్రం ఉన్న డిమోనా నరగరంలోని ఒక భవనంపై క్షిపణి దాడి జరిగింది. దీంతో ఆ ప్రాంతంలో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఈ ఘటనలో 40 మందికిపైగా గాయపడగా వారిలో పదేళ్ల బాలుడు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

## ఓ వైపు హెచ్చరికలు.. మరోవైపు యుద్ధ విరమణ చర్చలు!

### కొత్త మధ్యవర్తికోసం అమెరికా అధ్యక్షుడి అన్వేషణ

**వాషింగ్టన్, మార్చి 22:** ఇరాన్‌పై కఠిన హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెరవెనుక శాంతి యత్నాలు ముమ్మరం చేసినట్టు తెలుస్తోంది. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకుని, చర్చలు జరిపేందుకు అమెరికా సిద్ధమవుతోందని సమాచారం. ఇందుకోసం ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన కొత్త మధ్యవర్తి కోసం అన్వేషణ సాగుతున్నట్లు తెలుస్తోంది. యుద్ధ వాతావరణం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతుండటమే ట్రంప్ వైఖరిలో మార్పునకు ప్రధాన కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. పెరుగుతున్న చమురు ధరలతో అమెరికా స్టాక్ మార్కెట్లు అస్థిరంగా మారాయి. ఒకవైపు ఇరాన్‌కు 48 గంటల అల్టిమేటం జారీ చేయడం, మరోవైపు శాంతి మంత్రం జపించడం ట్రంప్ అనుసరిస్తున్న ఒత్తిడి చర్చల వ్యూహంలో భాగమని నిపుణులు చెబుతున్నారు. కఠినమైన హెచ్చరికల ద్వారా ఇరాన్‌పై ఒత్తిడి పెంచి, చర్చల టేబుల్‌పైకి తీసుకురావడమే ఆయన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇరాన్ చమురు రవాణాపై కొన్ని ఆంక్షలను సడలించేందుకు కూడా అమెరికా సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. "మేము మా లక్ష్యాలకు చాలా దగ్గరగా ఉన్నాము అని ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ముగింపు పలకాలనే ఆయన ఆలోచనకు బలం చేకూరుస్తున్నాయి.

## ఆదేశం కోరితే అమెరికానుంచి మేమే రక్షిస్తాం

### గ్రీన్‌ల్యాండ్‌పట్ల అమెరికా నైజంపై ఇరాన్ వెల్లడి

**టెహ్రాన్, మార్చి 22:** అంతర్జాతీయ రాజకీయాల్లో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన వేళ టెహ్రాన్ నుంచి ఓ వినూత్న ప్రతిపాదన వెలువడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి గ్రీన్ లాండ్‌ను తాము కాపాడతామని, ఆ దేశం ఒక్కసారి అభ్యర్థిస్తే చాలు వెంటనే రంగంలోకి దిగుతామని ఇరాన్ ప్రకటించింది. అమెరికాను నేరుగా రెచ్చగొట్టేలా చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. గ్రీన్ లాండ్ ను ఎలాగైనా దక్కించుకోవాలని, అమెరికా జాతీయ భద్రతకు అది అత్యంత కీలకమని డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెపుతున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఆ దీవిని కొనుగోలు చేయడానికి సిద్ధమని అన్నారు. డెన్మార్క్ ప్రభుత్వం ఈ కొనుగోలు ప్రతిపాదనను తోసిపుచ్చినప్పటికీ, అవసరమైతే సైనిక చర్యల ద్వారా గ్రీన్ లాండ్ పై పట్టు సాధించాలని ట్రంప్ యోచిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై ఐరోపా సమాఖ్య, నాటో దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో ఇరాన్ వ్యూహాత్మకంగా ఈ ఆఫర్‌ను తెరపైకి తెచ్చింది. అమెరికాకు వ్యతిరేకంగా ఉన్న దేశాలకు మద్దతు ఇవ్వడం ద్వారా అగ్రరాజ్యాన్ని ఇరుకున పెట్టాలని ఇరాన్ భావిస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. గ్రీన్ లాండ్ కోరితే చాలు, వారికి మేము రక్షణగా నిలుస్తామని ఇరాన్ అధికారులు పేర్కొనడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. అయితే, ఇరాన్ చేసిన ఈ ప్రతిపాదనను పాశ్చాత్య దేశాలు ఓ అపహాస్యంగా కొట్టిపారేస్తున్నాయి.

## హార్ముజ్‌పై దాడిచేస్తే జలశుద్ధి ప్లాంట్లను ధ్వంసం చేస్తాం

### ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ ఘాటైన స్పందన

**టెహ్రాన్, మార్చి 22:** హార్మూజ్ జలసంధిని తెరవాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన 48 గంటల హెచ్చరికలకు ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమ దేశంలోని విద్యుత్ కేంద్రాలపై దాడి చేస్తే, పశ్చిమాసియాలోని శత్రుదేశాల మంచినీటి ప్లాంట్లనే లక్ష్యంగా చేసుకుంటామని ఘాటుగా హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ సైనిక ఉన్నతాధికారులు చేసిన ప్రకటన గల్ఫ్ ప్రాంతంలో కొత్త ఉద్రిక్తతలకు దారితీసింది. పశ్చిమాసియాలోని సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్ వంటి దేశాలు తమ తాగునీటి అవసరాల్లో దాదాపు 90 శాతం సముద్రపు నీటిని శుద్ధి చేసే డీశాలినేషన్ ప్లాంట్లపైనే ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ హెచ్చరికలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ ప్లాంట్లపై చిన్న క్షిపణి దాడి జరిగినా కోట్లాది మంది ప్రజలు తీవ్ర నీటి సంక్షోభంలో చిక్కుకుంటారు. విద్యుత్ ప్లాంట్లతో పోలిస్తే నీటి శుద్ధి కేంద్రాల పునరుద్ధరణ అత్యంత ఖర్చుతో కూడుకున్నది, ఎక్కువ సమయం తీసుకుంటుంది. అందుకే తమపై దాడి జరిగితే శత్రుదేశాల మనుగడనే దెబ్బతీసేలా ఈ ప్రణాళికను ఇరాన్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రకటనతో అమెరికాకే కాకుండా, ఆ దేశ మిత్రపక్షాలైన అరబ్ దేశాలకు కూడా ఇరాన్ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చింది. హార్మూజ్ జలసంధి వివాదం ఇప్పుడు నీటి యుద్ధం వైపు మళ్లుతోందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ, ఇరు దేశాల నుంచి వస్తున్న ఇటువంటి కవ్వింపు చర్యలు, ప్రతిస్పందనలు గల్ఫ్‌లో యుద్ధ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.

## డిగోగార్షియాపై మేం దాడిచేయ లేదు: ఇరాన్

**టెహ్రాన్, మార్చి 22:** అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, హిందూ మహాసముద్రంలోని అమెరికా-బ్రిటన్ సంయుక్త సైనిక స్థావరం డీగో గార్సియాపై క్షిపణి దాడికి ప్రయత్నించామన్న ఆరోపణలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని ఇరాన్ సీనియర్ అధికారి స్పష్టం చేశారు. తమ క్షిపణుల పరిధి 2 వేల కిలోమీటర్లేనని ఉద్ఘాటించారు. ఇరాన్ సుమారు 4 వేల కిలోమీటర్ల దూరంలోని డీగో గార్సియా లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. వాటిలో ఒకటి సాంకేతిక లోపంతో గాల్లోనే విఫలమవ్వగా, మరొకదాన్ని అమెరికా యుద్ధనౌక అడ్డుకున్నట్లు సమాచారం. ఈ దాడి వార్తలు నిజమైతే, ఇరాన్ క్షిపణి సామర్థ్యం అంచనాలను మించి పెరిగినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌లోకి భూతల దళాలను పంపేందుకు పెంటగాన్ సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి.

## 'లిటిల్ ఇండియా'ను తాకిన ఇరాన్ క్షిపణులు

**టెల్అవీవ్, మార్చి 22:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడుతోంది. తాజాగా ఇరాన్ క్షిపణులు అక్కడి డిమోనా నగరాన్ని తాకాయి. ఈ దాడుల్లో 30 మంది గాయపడినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతాన్ని 'లిటిల్ ఇండియా'గా పిలుస్తారు. ఇక్కడి జనాభాలో దాదాపు 30 శాతం భారత సంతతికి చెందినవారు ఉండడమే కారణం. కొన్ని దశాబ్దాల క్రితమే వారు స్థిరపడ్డారు.

**లిటిల్ ఇండియా:**

టెల్అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం. 1950-60లలో భారత్-యూదు కమ్యూనిటీకి చెందిన అనేకమంది ఇజ్రాయెల్‌కు వలస వెళ్లారు. మహారాష్ట్ర, కేరళ, కోల్‌కతాకు చెందిన వారు ఉన్నారు. వారంతా డిమోనా ప్రాంతంలో స్థిరపడ్డారు. దీంతో అది లిటిల్ ఇండియాగా పేరు పొందింది. ఇటీవల మిజోరం, మణిపూర్‌కు చెందిన మరికొంతమంది భారత యూదులు కూడా డిమోనాకు వలస వెళ్లారు. ప్రస్తుతం ఈ నగరంలో దాదాపు 7,500 మంది భారత సంతతి ప్రజలు నివసిస్తున్నారు.

23skl13:23skl13.qxd 22-03-2026 21:58 Page 1



## ప్రజాదర్బార్.. కార్యకర్తే అధినేత కార్యక్రమంలో ఎమ్మెల్యే కోండ్రు



రాజాం, మార్చి 22, ప్రభాతవార్త: రాజాం తెదేపా కార్యాలయంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాజాం నియోజక వర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఆదివారం ప్రజా దర్బార్ కార్యకర్తే అధినేత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటిని పరిష్కరిస్తామన్నారు. కాలువలు, రోడ్లు, రెవెన్యూ, తదితర సమస్యలపై వినతులు అందినట్లు తెలిపారు. అనంతరం సంతకవిటి మండలంకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు 2 లక్షల 479 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో నంది సూర్య ప్రకాశరావు, గురవాణ నారాయణరావు, కిమిడి అశోక్ కుమార్, పిన్నింటి మోహనరావు, దుప్పలపూడి శ్రీను, టి.కన్నం నాయుడు, దూబ ధర్మారావు, వల్లూరి గణేష్, మహేష్, పాలూరి రామినాయుడు, ఎస్.రమేష్ కుమార్, నాగభూషణరావు, ముగడ శ్రీనివాసరావు, ఉషారాణి, మరిపి జగన్, క్రాంతి, చిట్టి, కోటి, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణభారతిలో ఫేర్‌వెల్ డే వేడుకలు



ఇచ్ఛాపురం, మార్చి 22, ప్రభాతవార్త : స్థానిక స్వర్ణభారతి డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని, ఎవరైతే సమయాన్ని సద్వినియోగం చేసుకుంటారో వారే విజేతలుగా ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలియజేశారు. అలాగే డిగ్రీ స్థాయి నుండి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలని, వాటిని సాధించడానికి సరైన ప్రణాళికలు వేసుకొని, శ్రమించాలని, విజయం సాధించాలని ఆకాంక్షించారు. తృతీయ సంవత్సరం మొమెంటోలు అందజేశారు. తదనంతరం విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఆశి గౌరీ శంకర్ రెడ్డి, బర్ల ప్రకాష్, కోఆర్డినేటర్ చాట్ల మహేశ్వరి, ఇంచార్జ్ చాట్ల రామురెడ్డి, విద్యాసంస్థల ప్రిన్సిపల్స్ కే.సందీప్, జే.జయప్రకాష్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిబాబు రెడ్డికి బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు



ఇచ్ఛాపురం, మార్చి 22, ప్రభాతవార్త: ఉమెన్స్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్మెంట్ వరల్డ్ వైడ్ ఫౌండేషన్ ద్వారా ఇచ్ఛాపురం ఎం.తోటూరుకి చెందిన పాతిర్ల గిరిబాబు రెడ్డికి బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు అందజేశారు. ప్రతిక్య బహుదూర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. ఆంధ్ర ఒడిస్సాలలో సామాజిక సేవ చేసే వారందరిని గుర్తించి భువనేశ్వర్ ఆర్ సి ఎం కాలేజీలో ఈ అవార్డులు అందించారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ సేవ అనేది ఒకరి సొంతం కాదని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేస్తే దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక సేవలో పాలు పంచుకోవాలని కోరారు. ఇప్పటి వరకు చాలా అవార్డులు అందుకున్నానని, పది మందికి సేవ చేయటంలో ఎంతో సంతృప్తిగా ఉందని చెప్పారు.

## పార్టీ బలోపేతానికి కృషిచేయాలి : ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, మార్చి 22, ప్రభాతవార్త : గ్రామస్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం టెక్కలి ఐతమ్ కాలేజ్ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలలో సైద్ధాంతిక స్పష్టత, సంస్థాగత బలోపేతం, సేవా భావాన్ని పెంపొందించడానికి చేపట్టిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, ప్రజలతో మమేకం కావడం మరియు దేశ నిర్మాణంలో పండిట్ దీన్ దయాళ్ ఆలోచనలను ముందుకు తీసుకొని వెళ్లడంపై, నాయకత్వం పెంపొందించే ప్రణాళికలను వివరించారు. రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అట్టాడ రవిబాబ్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, సంపతిరావు నాగేశ్వరరావు, బుర్లె నరేంద్ర, రాజేష్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## పాతపట్నం సరిహద్దులో ముమ్మర వాహన తనిఖీలు



పాతపట్నం, మార్చి 22, ప్రభాతవార్త: ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతమైన పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఆదివారం పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. సిఐ ఎన్. సన్యాసి నాయుడు, ఎస్ఐ కె.మధుసూదనరావు తమ సిబ్బందితో కలిసి సరిహద్దు గుండా రాకపోకలు సాగిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి, నిబంధనలు పాటించని వాహనదారులపై జరిమానాలు విధించారు. గతంలో పెండింగ్‌లో ఉన్న చలానాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అన్ని వాహన పత్రాలను ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు.

## అవధానుల చెరువు నుంచి మట్టి అక్రమ రవాణా

### - చోద్యంచూస్తున్న అధికారులు



**ఆమదాలవలస, మార్చి 22, ప్రభాతవార్త :** సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామం ఆనుకొని ఉన్న అవధానుల చెరువు నుంచి అక్రమంగా మట్టి రవాణా జరుగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం పగలనకా రాత్రనక జెసిబి లతో తవ్వి లారీల్లో అక్రమంగా మట్టిని తరలిస్తు న్నా అధికారులు పట్టించుకోవటం లేదని పరిసర ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. ఆ చెరువుకు ఆనుకునే ఉన్న పిల్ల కాలువను తవ్వి మట్టిని తరలిస్తున్న అధికారులకు నిమ్మకు నీరెత్తినట్లు లేదని పలువురు రైతులు గగ్గోలు పెడుతున్నారు. గత రెండు సం వత్సరముల నుండి ఈ రవాణా జరుగుతున్నా సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ చూసిచూడనట్లు మౌనం దాల్చడంపై రైతులు మండిపడు తున్నారు. శ్రీకాకుళం మండలం పొన్నం గ్రామానికి చెందిన వ్యక్తి ఈ అక్రమ మట్టి దందాను కొనసా గిస్తున్నాడు. ఈ ప్రాంతానికి చెందిన మట్టిని శ్రీకాకుళం రూరల్ మండలాల్లో ఉన్న ఇటుక బట్టి యాజ మానులకు అధిక లాభాలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమ మట్టి రవాణాను అరికట్టాలని ఇటీవల ఎమ్మెల్యే రవికుమార్ అధికారులకు సూచించినప్పటికీ అధికారులు మాత్రం మౌనం దాల్చడంపై పలు విమర్శలకు తావిస్తోంది. మట్టిని నిరంతరం తరలించడం ద్వారా పురుషోత్తపురం రోడ్డు మొత్తం గతుకులమై అయ్యింది. ఈ రోడ్డు ఇటీవల లక్షలాది రూపాయలు వ్యయం తో పనులు చేసినప్పటికీ ఈ మట్టి లారీలు అధిక లోడుతో వెళ్లడం ద్వారా ఆ రోడ్లన్నీ గతుకు లమై పో యావని పరిసర ప్రాంత ప్రజలు ఆలోచిస్తున్నారు. ఈ రోడ్లన్నీ ఆ మట్టి లారీల యజమానులచే సొమ్ము వసూలు చేసి ఆ రోడ్లన్నీ బాగు చేయించాలని అధికారులకు పరిసర ప్రాంత ప్రజలు వేడు కుంటున్నారు. ఈ మట్టిని తరలించడానికి ఎటువంటి అనుమతులు లేనప్ప టికీ అధికారులకు లోబరు చుకుని ఈ మట్టి రవాణా గుత్తెదారులు కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారం అంతా అధికారులకు తెలిసి నప్పటికీ చూసిచూడనట్లు వ్యవహరించడంపై పలు విమర్శలకు తావిస్తుంది. ఈ మట్టి రవాణాను జిల్లాలో పలు మండలాల్లో అధికారులు అరికడుతున్నప్పటికీ సరుబుజ్జిలి, ఆముదలవలస మండలాల్లో మాత్రం అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇక్కడ జరుగుతున్న అక్రమ మట్టి దందాను అరికట్టాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుచున్నారు.

## జగతిలో అపూర్వ కలయిక



కవిటి, మార్చి 22 ప్రభాతవార్త: 47 ఏళ్ల క్రితం జగతి జెడ్పీ హైస్కూల్‌లో చదివిన సహపాఠులు ఆరుపదుల వయసులో మళ్లీ కలుసుకుని స్నే హబంధాన్ని పునరుద్ధరించారు. ఆదివారం జగతిలో విశ్రాంత డీఎస్పీ ఎస్వీవీ ప్రసాదరావు వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఈ సమ్మేళనంలో ముందుగా మరణించిన మిత్రులకు నివాళులు అర్పించారు. అనంతరం సేవా కార్యక్రమాలపై చర్చించి, అవసరంలో ఉన్న సహపాఠులకు అండగా నిలవాలని నిర్ణయించారు. తమ గురువు పూడి బాలయ్యను, ప్రసాదరావును సత్కరించారు. ఇలాగే తరచూ కలుసుకుంటూ సమాజానికి సేవ చేయాలని సంకల్పించారు.

## ప్రజల నెత్తిన ధరల పెంపు భారం

కంచిలి, మార్చి 22 ప్రభాతవార్త: ఎక్కడో వేరే దేశంలో యుద్ధాలు జరిగితే ముందుగా వ్యాపారస్తులకు పంట పండుతుంది. యుద్ధాలు సాకు చూపి వస్తువులు ధరలు భారీగా పెంచి సామాన్యుడి నెత్తిపై బాదుడే బాదుడు. ముఖ్యంగా కంచిలిలో కిరాణా వర్తకులు, హోటల్ నడిపేవారు వస్తువులు భారీగా దండుకుంటున్నారు. నిత్యావసరాలు ఒక్కో వ్యాపారస్తుడు ఒక్కో రకంగా అడ్డు ఆపు లేకుండా దోచేసుకుంటున్నారు. కిరాణా సరుకులు, నూనె యుద్ధం పేరుతో భారీగా పెంచి ప్రజలు జేబులకు కన్నాలు వేస్తున్నారు. నియంత్రించాల్సిన అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో అడ్డు ఆపు లేకుండా భారీగా దండుకుంటున్నారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్లో భారీగా ధరల పెంచి దోచుకుంటున్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు



కోటబొమ్మాళి, మార్చి 22 ప్రభాతవార్త : యువతకు ఉద్యోగ కల్పనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని మండలం దంత గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త, ప్రధాన కార్యదర్శి ఎస్ఎ బి సి ఎ శ్రీకాకుళం కాంట్రాక్టర్ల అసోసియేషన్ చల్ల సింహాచలం అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని జాబ్ క్యాలెండర్ ప్రకటించడం హర్షణీయమని అన్నారు. 20 నెలల స్వల్ప కాలంలోనే 6,28,347 మందికి వివిధ రంగాల్లో ఉపాధి కల్పించిందని వివరించారు. ఇందులో ప్రభుత్వ ఉద్యోగాలు 30,607, ఎంఎస్ఎం ఈ రంగం ద్వారా 2,48,906 జాబ్ ఫెయిర్స్, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1,46,627, పరిశ్రమల రంగంలో 95,174 మందికి లబ్ధి చేకూరిందన్నారు. పరాభవ నామ సంవత్సర కానుకగా ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో పరిపాలన విభాగంలో గ్రూప్1, గ్రూప్2 కింద 600 పోస్టులు, శాంతి భద్రతల పరిరక్షణ కోసం 1000 పోలీస్ కానిస్టేబుల్స్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులకు పచ్చజెండా ఊపినట్లు ఆయన వెల్లడించారు. ఇక గ్రంథాలయాల చరిత్రలో చాలా కాలంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గత ప్రభుత్వం భర్తీ చేయలేదని, మంత్రి నారా లోకేష్ యువగళం సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన మాటను నెరవేర్చుకునే దిశలో భాగంగా, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లైబ్రరీ పోస్టులను జాబ్ క్యాలెండర్‌లో పెట్టి గ్రంథాలయాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేసినందుకు సీఎం చంద్రబాబుతో పాటు రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు చల్ల సింహాచలం తెలియజేశారు.

## మున్సిపల్ పాలకవర్గానికి ఘనంగా వీడ్కోలు





ఇచ్ఛాపురం, మార్చి 22 ప్రభాతవార్త: ఇటీవల పదవీకాలం పూర్తయిన మున్సిపల్ పాలక వర్గానికి వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ మాజీ కౌన్సిలర్లుకు మాజీ చైర్ పర్సన్ వైస్ చైర్‌పర్సన్‌లకు ఘనంగా సన్మానించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ, రాష్ట్ర బిసి విభాగం కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, ఎంపిపి బోర పుష్పలు సన్మానించారు. మాజీ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, మాజీ వైస్ చైర్ పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాభాల స్వర్ణ మణి, మాజీ కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, చాట్ల పుష్ప పరపటి మంజు లత, పల్లంటి మధుమూర్తి, బచ్చు జగన్, పొన్న పువ్వల తేజేశ్వరరావు, బుడ్డేపు ఆదిలక్ష్మి, నీలాపు లక్ష్మీ, పిలక విజయ భాస్కర్ రెడ్డి, చిడిపోతు జగన్, గువ్వడ ప్రదీప్ కుమార్ మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సుల్తాన, సాలిన ఢిల్లీ తదితరులను సన్మా నించారు. కార్యక్రమంలో తడక యశోద జోగారావు, కడియాల ప్రకాశ్, బర్ల నాగు, కారింగి మోహన్ రావు దక్కత నూకయ్య, చల్ల దేవరాజు అన్వేష్, ఢిల్లీ, నర్తు ప్రేమ్, భాను, తిరుపతి పాల్గొన్నారు.

## పీఏసీఎస్‌లలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టండి

### ఎమ్మెల్యే, పీయూసీ కమిటీ చైర్మన్ కూన



ఆమదాలవలస, మార్చి 22, ప్రభాతవార్త: గత వైకాపా హయాంలో పిఏసిఎస్‌లలోజరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవి కుమార్ కోరారు. ఆదివారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ హాల్లో జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ అధ్యక్షతన స్థాయి సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ కాలంలో పిఎసిఎస్ లలో జరిగిన అవకతవకలు, స్కామ్‌లు పట్ల విచారణ చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్య, వైద్య రంగాల్లో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమా లను వేగవంతం చేయాలని, ప్రతి పథకం అర్హులందరికీ అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే రవికుమార్ పునరుద్ఘాటించారు. జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధనకు అందరూ సమన్వయంతో పనిచేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. జెడ్పీ సీఈఓ, జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భక్తుల వసతి గృహాన్ని వినియోగించుకోవాలి




జలుమూరు, మార్చి 22 (ప్రభాతవార్త): దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర ఆలయానికి వచ్చే భక్తులు వసతి గృహాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈవో ఏడుకొండలు సూచించారు. సుదూర ప్రాంతాల నుండి ఆలయానికి దర్శనార్థం వచ్చే భక్తులు వసతి సౌకర్యాల లేమితో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఆలయ ఆవరణంలోనే సుమారు 30 మీటర్ల దూరంలో 100 మంది వరకు సరిపడ వసతి గృహం పడక గదులు, స్నానాల గది అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ వసతి గృహాన్ని భక్తుల సౌకర్యార్థం తక్కువ ధరలో అందిస్తున్నామని ట్రస్ట్ బోర్డు చైర్మన్ శివప్రసాద్ పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. భక్తులకు సౌకర్యవంతమైన వసతి కల్పించడం ద్వారా ఆలయ సేవలను మరింత మెరుగుపరచాలని ఆలయ అధికారులు భావిస్తున్నారు.

## తలసేమియా బాధితుడికి ఆర్థిక సాయం



సంతబొమ్మాళి, మార్చి 22, ప్రభాతవార్త : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ఒక బాధితునికి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ఆర్థిక సాయం అందించారు. మండలం గోవిందపురం గ్రామం రెయ్యమ్మ తల్లి యూత్ హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వారు రూ.15 వేలును కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామానికి చెందిన ఇప్పిలి షణ్ముఖ సాయి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ ఆర్థిక సాయం సొసైటీ అధ్యక్షులు, ఉపాధ్యకులు, సంఘం సభ్యులు కోటబొమ్మాళి మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ ఆధ్వర్యంలో అందజేశారు. వారికి మాజీ ఎంపీపీ కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలిపారు.

శ్రీకాకుళం వార్త

## అధ్వానంగా తెంబూరు - పాతపట్నం రోడ్డు

### - రెండు నియోజకవర్గాల ప్రజలకు తప్పని తిప్పలు



పాతపట్నం, మార్చి 22, ప్రభాతవార్త: అధికారుల ఉదాసీనత, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కలగలిస్తే ప్రయాణం ఎంత భయానకంగా మారుతుందో చెప్పడానికి తెంబూరు పాతపట్నం రహదారే నిదర్శనం. పాతపట్నం, టెక్కలి రెండు నియోజకవర్గాలను కలిపే ఈ రహదారి నిత్యం ప్రయాణీకులు, వాహనాలతో రద్దీగా ఉంటుంది. రెండు నియోజకవర్గాల పరిధిలో సుమారు 70కు పైగా గ్రామాల ప్రజలు 27 కిలోమీటర్లకు పైగా ఉన్న ఈ రహదారి గుండా నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అయితే టెక్కలి నుంచి కొత్తపల్లి కూడలి వరకు రోడ్ సదుపాయం బాగా ఉన్నా, తరువాత రోడ్ అధ్వానంగా ఉంటుంది. తెంబూరు నుంచి పాతపట్నం వరకు సుమారు 13 కిలోమీటర్ల మేర ఉన్న ఈ సింగిల్ లైన్ రహదారిలో ప్రయాణం భయానకంగా ఉంటుంది. రెండు నెలల క్రితం మరమ్మతులు పేరుతో మొదలైన ఈ తతంగం, నేడు వేలాది మంది ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. ఉన్న రోడ్డును పీకేసి, కొత్త రోడ్డు వేయడానికి తాత్సారం చేస్తున్న యంత్రాంగం తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రహదారి అభివృద్ధి పనుల కోసం పలు చోట్ల పాడైపోయిన పాత తారురోడ్డును పూర్తిగా తొలగించి రోడ్ పక్కన వదిలేశారు. ఆ సమయంలో త్వరలోనే కొత్త రోడ్డు పడుతుందని ఆశించిన ప్రజలకు ఇప్పుడు నిరాశే మిగిలింది. రోడ్డుపై తారు వేయకపోవడంతో వాహనాలు వెళ్లేటప్పుడు భారీగా దుమ్ము రేగుతోందని, దీనివల్ల వెనుక వచ్చే వాహనదారులకు దారి కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారని వాహన చోదకులు వాపోతున్నారు. తవ్వి వదిలేసిన గుంతలు, పొడుచుకొచ్చిన కంకర, పిక్కరాళ్లతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ గుంతలను గమనించలేక, గుంతల్లో టైర్లు జారీ అదుపుతప్పి పలు ప్రమాదాలకు గురవుతున్నామని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీలు, రోగులను ఈ దారిలో ఆసుపత్రికి తరలించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ రహదారిలో ద్వారకాపురం జంక్షన్ సమీపంలోని రోడ్డు మధ్యలో ఉన్న కల్వర్టుకు రంధ్రం ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ కల్వర్టుకి మరమ్మతులు వెంటనే చేపట్టకపోతే అధిక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రోడ్డు మరమ్మతులు ప్రారంభించే ముందు పనికి సరిపడా జనశక్తి, మెటీరియల్స్ సిద్ధంగా ఉంచుకొని పనిని వేగవంతంగా పూర్తి చేయాలి కానీ ఇక్కడ పాత రోడ్డును తొలగించి రెండు నెలలు గడుస్తున్నా కనీసం మెటీరియల్ వేసే దిశగా కూడా అడుగులు పడలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధుల మంజూరు లేదో? లేక ఇతర సాంకేతిక కారణాలు ఉన్నాయో? కానీ అసలు రోడ్డును ఎందుకు తవ్వాల్సి వచ్చిందన్నది, ఇన్ని రోజులు గడిచినా రోడ్ ఎందుకు వేయడం లేదని ఇక్కడ ప్రజల ప్రశ్న. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ మార్గంలో ప్రయాణిస్తున్నా, ప్రజల ఇబ్బందులు కళ్లముందు కనిపిస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరించడం శోచనీయని, ప్రయాణం సుఖమయం కావాల్సిన చోట ప్రయాణం నరకప్రాయంగా మారిందని వారు వాపోతున్నారు. తెంబూరు పాతపట్నం మధ్య ప్రయాణించాలంటేనే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొందని, కొత్త రోడ్డు పనులు ఎప్పుడు మొదలవుతాయో తెలియక ప్రజలు సతమతమవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ఈ రోడ్డు పనులు పూర్తి చేయాలని, అలాగే రోడ్డు వెడల్పు కూడా పెంచాలని పరిసర గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుకుంటున్నారు. సదరు అంశంపై ఆర్ అండ్ బి అధికారులను అడుగగా తెంబూరు పాతపట్నం రహదారిలో తెంబూరు జంక్షన్ నుండి గంగువాడ మొదటి రైల్వే గేటు వరకు సుమారు 6 కిలోమీటర్లు, సీతారాంపల్లి జంక్షన్ నుండి పాతపట్నం వరకు సుమారు 2 కిలోమీటర్లు మొత్తంగా సుమారు 8 కిలోమీటర్ల మేర రోడ్‌కు 2 కోట్ల 23 లక్షలు మంజూరు అయినట్లు, తారు రోడ్డు మరమ్మ తులు, నూతన రోడ్డు నిర్మాణానికి పనులు జరుగుతున్నాయన్నాయని, మరో మూడు, నాలుగు వారా ల్లోగా ఈ రోడ్ పనులను పూర్తి చేయడం జరుగుతుందని వారు తెలిపారు. అయితే ఇటీవల పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో జరిగిన రాజారాణి రైల్వే హాల్ట్‌ను ప్రారంభించేందుకు కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ గుంతల రహదారి గుండా ప్రయాణించడం కొసమెరుపు.

## బూత్ స్థాయిలో బలోపేతం కావాలి



ఇచ్ఛాపురం, మార్చి 22, ప్రభాతవార్త: పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ రెండు రోజులు కార్యక్రమంలో భాగంగా రెండో రోజు కార్యక్రమం స్థానిక వీకేపీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా వున్న వల్లంపాటి కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పాలవలస వైకుంఠరావు, సైదంతిక భూమిక రౌతు చిరంజీవి, పార్టీ చరిత్ర వికాసం డి.శ్రీకాంత్ రాష్ట్రంలో నాలుగు కార్యక్రమాలు ఎండి ఘని, సర్కాత్ మేనేజ్మెంట్ కార్యవిస్తరణ సవ్వనా వెంకటేశ్వరరావు ప్రసంగించారు. ఇచ్ఛాపురం అర్బన్, రూరల్, కంచిలి, కవిటి, సోంపేట అధ్యక్షులు కార్యకర్తలు స్థానికులు హాజరయ్యారు. రెండు రోజులు కార్యక్రమం ముగిసింది.

## ఘనంగా సీతారాముల
## ఉత్సవ విగ్రహాల ఊరేగింపు



కంచిలి, మార్చి 22, ప్రభాతవార్త: కంచిలి రైల్వే స్టేషన్ వద్ద రామమందిరంలో నూతనంగా తయారుచేసిన ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు చేశారు. ఈశ్వరుని ఆలయ వద్ద నుండి మెయిన్ రోడ్డు మీదుగా వూన సూర్యారావు నూతన గృహం వద్దకు వచ్చే విగ్రహాలను ఊరేగిస్తూ రామనామ సంకీర్తన చేస్తూ కార్యక్రమాన్ని మహిళలచే ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతన గృహంలో విగ్రహాలను ప్రత్యేక పూజలు జరిపి ధాన్యంతో కప్పి ఉంచారు. కార్యక్రమంలో భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

23- 3 pg 9.qxd:23- 3 pg 9.qxd 1/1/02 6:06 AM Page 1



## చేతులు నాజూగ్గా మారాలంటే

బరువు తగ్గాలనేది కొందరి ఆలోచన అయితే... మరికొందరు మహిళలు మాత్రం చేతులు నాజూగ్గా కనిపించాలి. ఇవి సన్నగానే కాదు... బలంగానూ ఉండాలి. అందుకోసమే ఈ వ్యాయామాలు....



**కుర్చీతో...** బలమైన కుర్చీని తీసుకోండి. దాని అంచుల్ని పట్టుకుని మీరూ అక్కడే కూర్చోండి. ఇప్పుడు మీ కాళ్లను ముందుకు చాచి, మెల్లగా కుర్చీ నుంచి కిందకి రావాలి. ఈ సమయంలో మీ బరువంతా చేతుల మీద ఉండాలి. తిరిగి మళ్లీ పైకి లేవాలి. ఇలా రోజులో పది సార్లైనా చేస్తూ ఉండండి. వీటినే చెయిర్ డిప్స్ అంటారు. ఇవి భుజాలు, చేతుల దగ్గర ఉన్న కొవ్వుని తగ్గిస్తాయి. బలంగానూ మారుస్తాయి.

**చున్నీతో....** రెసిస్టెన్స్ బ్యాండ్స్లా చున్నీని ఉపయోగించి చేతులని టోన్ చేయవచ్చు. చున్నీ కొనలను రెండు చేతులతో పట్టుకుని తల వెనక్కి ముందుకీ తీసుకురండి ఇలా కనీసం ఓ పదిహేను సార్లు చేయండి. క్రమంగా ఫలితం మీకే కనిపిస్తుంది.

**నీళ్ల సీసలతో...** రెండు చేతుల్లో లీటరు బరువున్న నీళ్ల సీసాలను పట్టుకుని పక్కకు చాచండి. అలా చాచిన చేతులను చిన్నగా సవ్యదిశలో 50 సార్లు, అపసవ్యదిశలో 50 సార్లు తిప్పాలి. ఇలా తిప్పడం వల్ల మీ భుజాలు, చేతుల దగ్గరున్న కొవ్వు తగ్గి, బలంగా మారుతాయి. □

## బ్రేకప్ అయిందని బాధపడితే ఎలా?

ప్రేమ..

ఇది ఎంతటి మధురానుభూతులను పంచు.. విఫలమైతే అంతకంటే ఎక్కువగా బాధపెడుతుంది. కొంతమంది ఇలాంటప్పుడు మానసికంగా కుంగిపోతుంటారు. ఇదిగో ఇలాంటి ప్రతి కూల పరిస్థితుల్లోనే ఆచితూచి అడుగేయాల రిలేషన్షిప్ నిపుణులు. అప్పుడే జీవితంలో ముందుకెళ్లచ్చంటు న్నారు. అలాకాకుండా క్షణికావేశానికి లోనైనా జీవితమే ప్రశ్నార్థ కమవు తుందంటున్నారు. మరి, విఫలమైన ప్రేమ నుంచి పాఠాలు నేర్చుకొని ముందుకు సాగాలంటే ఏం చేయాలో.. తెలుసుకుందాం..



ప్రేమలో విఫలమైన అమ్మాయిల్లో చాలామంది తమలో లోపాలు వెతుక్కుంటారంటున్నారు నిపుణులు. ఇలాంటి ప్రతికూల ఆలోచనలు వారిని మరింతగా కుంగదీసి క్షణికావేశానికి లోనయ్యేలా చేస్తాయి. వారిని మరింత డిప్రెషన్లోకి నెట్టేస్తాయి. ఇలాంటి సమయంలో ఎలాంటి ప్రమాదకర నిర్ణయం తీసుకోవడానికైనా మనసును ఉసిగొల్పుతాయి. కాబట్టి ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో సానుకూల ఆలోచనలు చేయాలని నిపుణులు భావిస్తున్నారు. నిజానికి మీలోని శారీరక లోపాలే బ్రేక్ కారణమైతే.. అది మీ తప్పు కాదని, అందుకు బాధపడాల్సిన అవసరం అంతకన్నా లేదంటున్నారు. ఎవరూ ఏ విషయంలోనూ సంపూర్ణం కాదని.. మిమ్మల్ని మీరుగా ప్రేమించే వ్యక్తి భవిష్యత్తులో తప్పకుండా తారపడతారన్న సానుకూల దృక్పథం, స్వీయ ప్రేమను అలవర్చుకోమంటున్నారు. మనల్ని వద్దని వదిలేసి వెళ్లిపోయిన వాళ్ల గురించి కోపంతోనైనా ఎక్కువగా ఆలోచించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదంటున్నారు నిపుణులు. అదే జరిగిందేదో జరిగిపోయింది.. ఇక ఈ విషయం ఇక్కడితో వదిలేసి. జరగబోయే సంగతి చూద్దాం..! అంటూ వాళ్లను క్షమించండి.. వాళ్ల ఆలోచనలు క్రమంగా మనసు నుంచి దూరమవుతాయి. కాబట్టి ఇలాంటి సానుకూల దృక్పథం వల్ల కొన్నాళ్లకు మీరు మీకు నచ్చిన దృష్టి పెట్టగలుగుతారు. భవిష్యత్తులో ముందుకెళ్లడానికి ఇంతకంటే ఇంకేం కావాలి చెప్పండి!!

**దినచర్యే.. గొప్ప రిలీఫ్!** మనసు బాగోలేనప్పుడు ఏ పని పైనా దృష్టి పెట్టలేం. అలాగని రోజూ గత జ్ఞాపకాలను తలచు కుంటూ కూర్చుంటే జీవితంలో ముందు కెళ్లలేం. కాబట్టి ఇలాంటి ప్రతికూల తల నుంచి బయట పడాలంటే చక్కటి దిన చర్యను అలవర్చు కోవాలంటున్నారు నిపు ణులు. ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునే వరకు మీ పనులన్నీ ప్రాధాన్య తల ప్రకారం చేసేలా ప్రణాళిక వేసుకోం. మధ్య మధ్యలో మీ కిష్టమైన వ్యాప కాలపై దృష్టి పెట్టండి వారంతా గడిపేలా ప్లాన్ చేసుకోండి. ఇక మనసును ప్రశాంత పరిచే యోగా, ధ్యానం.. వంటి అల వాట్లకు మీ జీవనశైలి లోచోటు కల్పిం చండి.. కాస్త కష్టమైనా ఇలా ఓ రెండు వారాలు లేదంటే ఓ నెల రోజుల పాటు కచ్చితంగా రొటీన్ ప్రకారం ఫాలో అయ్యారంటే ఎలాంటి చెడు ఆలోచనలు మీ మనసులోకి రావు. □

## ఆమెకు సాహసాలంటే ఇష్టం..



ఆర్మీలో చేరడం ఆమె కల... భయాన్ని వదిలి.. గెలుపు దిశగా కదిలి అందుకోసమే ఆటల్నీ, సాహసా లను ఇష్టపడటం ఆరంభిం చారు. కానీ, అన్నీ అనుకున్నట్లే జరగవు కదా! కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోయారు. అయినా నిరాశపడలేదు. మనసుకు ఉన్నట్లుగా నడుస్తూ వైవిధ్యాన్ని చూపుతోంది. హైదరాబాద్‌కు చెందిన అంజనీ, అడ్వెంచర్ స్పోర్ట్స్ సాధన చేశారు మారథాన్లలో పోటీపడుతున్నారు. సైక్లింగ్ రెవల్యూ షన్ క్లబ్‌ని ఏర్పాటుచేసి అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల గోవాలో జరిగిన అంతర్జాతీయ ఐరన్మ్యాన్ 70.3 పోటీలో పాల్గొని 7.49 గంటల్లో పూర్తి చేశారు.

నేను పంజాబ్లోని ఫరీద్‌కోట్‌లో పుట్టా. అలాగని నేను తెలుగమ్మాయిని కాదనుకునేరు. మా స్వస్థలం కాకినాడ. నాన్న సత్యనారాయణ ఆర్మీ అధికారి కావడంతో తరచూ బదిలీలు జరిగేవి. అలా దేశం లోని వివిధ కేంద్రీయ విద్యాలయాల్లో నా చదువు సాగింది. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీలో గ్రాడ్యుయేషన్, ఉస్మా నియా యూనివర్సిటీలో పిజి చేశా. ఆర్మీలో చేరాలను కుని ఎస్బీ ఇంటర్వ్యూ కోసం శిక్షణ తీసుకున్నా, అది సాధ్యపడలేదు. దీనితో నా అడుగులు ప్రపం చం వైపు మళ్లాయి. ఐదు కిలోమీటర్లు పది అయ్యాయి. తర్వాత హాఫ్ మారథాన్ చేశా. అది మొదలు ఎన్నో మార థాన్లు, అలా మారథాన్లు పూర్తిచేశా. అయితే, సైక్లింగ్ మొదలుపెట్టింది మాత్రం కోవిడ్ సమయం లోనే 'హ్యాపీ హైదరాబాద్' అనే కమ్యూనిటీలో కోర్ మెంబర్ అయ్యాను. మొదట్లో ఓ పాత సైకిల్‌తో సరదాగా పోటీల్లో పాల్గొనే దాన్ని తర్వాత అది అభిరుచిగా మారడంతో పలుమార్లు 100, 200,300 సైక్లింగ్ రైలులో పాల్గొని లక్ష్యాన్ని చేరుకున్నారు. తర్వాత కొంతమంది. కలిసి హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్ ప్రారం భించా, ఇప్పుడిప్పుడే హైదరాబాద్ సైక్లింగ్ రెవల్యూషన్ క్లబ్‌గా మారింది.

**పర్వతాలపై భయాన్ని వదిలి...** నాకు సాహసాలంటే ఇష్టం. ముఖ్యంగా పర్వతారోహణ చేయాలనే ఆసక్తి, దానితో ఉత్తర కాశీలో ఉన్న నెహ్రూ ఇన్ డిగ్రీ ఆఫ్ మోంటెనీరింగ్‌లో శిక్షణ తీసుకున్నా. ఎవరెస్ట్ బేస్ క్యాంపును పూర్తిచేశాను. ఆపై 2023లో ఆఫ్రికాలోని కిలిమంజారో, 2024లో యూరప్‌ని ఎల్ బ్రస్లను అధి రోహించా, ఇదంతా ఒకెత్తయితే... గోవాలో జరిగిన ఐరన్మ్యాన్ 70.3 పోటీలు మరో ఎత్తు. ఇందులో సైక్లింగ్, రన్నింగ్‌లతో పాటు స్విమ్మింగ్ కూడా వచ్చి ఉండాలి. నాకేమో ఈత రాదు... దీనికోసమే శిక్షణ తీసుకున్నా. ఈ పోటీల్లో సాధన కోసం ఓ సారి చెన్నైలో సముద్రంలోకి దిగి కొంత దూరం వెళ్లాక మునిగిపోయాను. చనిపోయాననే అనుకున్నా స్థానికులు కొందరు బయటికి తీసుకురావడంతో బతికి బయటపడ్డా. తర్వాత నేను చేస్తున్న తప్పులను సరిచేసుకుంటూ నేర్చుకున్నాను. నవంబరులో ఈ పోటీలు జరిగాయి. ఇందులో 1.9 కిటికీలు ఓపెన్ స్విమ్మింగ్, 90కిలోమీటర్లు సైక్లింగ్, 21.1 కిటికీలు రన్నింగ్ పూర్తి చేయాలి. ఆ పోటీని 7.49 గంటల్లో పూర్తి చేసి విజయం సాధించాను. □

## నీటి మీద రాతలు

గురుకులంలో అజేయుడు, విజేయుడు పోటీ పడుతూ చదివేవారు. ఒకరోజు వాళ్లిద్దరి మధ్య వాదన వచ్చింది. ఎవరికి వారు గురువుకు తానంటే ఇష్టం అంటున్నారు. కాసేపటికి అది గొడవగా మారడంతో గురువు వారిని పిలిచి శాంతించండి ఇక్కడ విద్యనభ్యసించే ప్రతి ఒక్కరూ నాకు ప్రియమైనవారే అందరినీ సమానంగా చూస్తాను. నెన్నయినా స్వీకరించటంలోనే ఒక్కొక్కరి స్థాయి ఒక్కో విధంగా ఉంటుంది. అంతమాత్రాన నాకు ఒకరు ఎక్కువ, ఒకరు తక్కువ కాదు, ఇంత చిన్న విషయం. గురించి తర్కించుకుని ఆవేశపడతారా? గొప్పవాళ్లు కోపానికి ఆమడదూరంలో ఉంటారు. ఉత్తముల కోసం నీటిమీద రాత లాంటిది, అది క్షణంలో చెరిగిపోతుంది మధ్యముల కోపం ఇసుక మీద రాత వంటిది. చిన్న అల వచ్చినా చెదిరిపోయినట్టు కొద్ది సేపటికి మాయమైపోతుంది. అధముల కోసం రాయి మీద చెక్కిన రాత లాంటిది. అది కలకాలం నిలిచిపోతుంది కనుక ఎలా ఉండాలో మీరే తేల్చుకోండి. అతి చిన్న విషయాలకు మీరు ముందుకు పోతూ ఇతరులను దహించటం అవసరమా! వేదోపనిషత్తులు, రామాయణ భారతాలు అభ్యసించి మహోన్నతంగా ఎదగాల్సిన మీరు అల్ప విషయాలతో కలత చెంది కల్లోలం సృష్టించటం సముచితమేనా? ఎప్పుడైనా చిరుకోపాలు వస్తే కావచ్చు. అవి నీటి మీద రాతల్లా ఇట్టే సమసిపోవాలే కానీ శలాక్షరాల్లా శాశ్వతంగా నిలిచిపోతే పాటు తక్కినవారికి అది ఇద్దరు పారమైంది. □



## అరె.. తప్పులున్నాయా?



అరె... నేను ఒకటికి రెండుసార్లు చదివాను. నాకు తప్పులేవీ కనిపించలేదు. ఇంకొకరు చదివితే కానీ తెలియట్లేదు నేను రాసిన దాంట్లో తప్పులున్నాయని. ఇది పెద్దవాళ్లతోపాటు తరచూ విద్యార్థుల నుంచీ వింటుంటాం కాదా! దీన్నే 'కాగ్నెటివ్ బయాస్' అంటున్నారు నిపుణులు. అంటే మనం చదవాలనుకున్న అక్షరం లేదా పదం, వాక్యం కాబట్టి మన మెదడు దాన్ని ముందుగానే ఊహించి చదువుతుందట. అంతేకాదు, అక్షరాలను విడివిడిగా కాకుండా పదాన్ని కలిపి చూస్తుంది. ఇలాపాటు చదివేటప్పుడు మన బ్రెయిన్ వేగంగా కనిపించేటప్పుడు. ఆ ప్రయత్నంలోనే తప్పులున్నప్పటికీ ఇలా గుర్తించలేకపోతారట. చదవడం కొత్తగా నేర్చుకుంటున్నప్పుడు, పరీక్షల సమయంలో వేగంగా చదవడం, నిద్రలేమి, అలసట వల్ల కూడా ఇలా జరుగుతుందట. ఇవేకాదు, పనులు వేగంగా పూర్తి చేయాలి, తొందరగా నిర్ణయాలు తీసుకోవాలి అనుకునేలా బ్రెయిన్‌లోని లాజికల్ భాగాలు లోతుగా ఆలోచిస్తాయి. అంటే ఫాస్ట్ థింకింగ్, స్లో థింకింగ్... ఈ రెండిటిని ఏకకాలంలో చేస్తుంది. అందువల్లే ఇలా జరుగుతుందని కాహ్నెమాన్ సర్వేలో వెల్లడైంది. అయితే దీనికి పరిష్కార మార్గాలు ఉన్నాయి. మనం రాసిన ఐదూపది నిమిషాల్లో చదవడం, అక్షరాల్ని విడివిడిగా పైకి చదవడం, రాసింది మరొకరికి చదివి వినిపించడం వంటి నిపుణులు. □

## ఆలు కీమా



**కావలసిన పదార్థాలు:**

మటన్ కీమా: అర కిలో, ఆలు గడ్డలు: రెండు(పెద్దవి), నూనె: రెండు టేబుల్ స్పూన్లు, ఎండు మిర్చి: ఎనిమిది, పచ్చిమిర్చి: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి, టమాట: రెండు, గడ్డపెరుగు: పావుకప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్: ఒక టేబుల్ స్పూన్, మిరియాల పొడి: అర టీస్పూన్, పసుపు: పావు టీస్పూన్, ధనియాల పొడి: ఒకటిన్నర టీస్పూన్, గరం మసాల: ఒక టీస్పూన్, వేయించిన జీలకర్ర పొడి: అర టీస్పూన్, యాలకులు: రెండు, దాల్చిన చెక్క: చిన్న ముక్క, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా.

**తయారీ విధానం:**

కడాయిలో నూనె వేడయ్యాక ఎండు మిర్చి వేయించాలి. వేగిన మిర్చిని పక్కన పెట్టి, అదే నూనెలో దాల్చిన చెక్క, యాలకులు, సన్నగా తరిగిన ఉల్లిగడ్డ వేయించుకోవాలి. దోరగా వేగాక అల్లం వెల్లుల్లి పేస్ట్, మటన్ కీమా, ధనియాల పొడి, మిరియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, పసుపు వేసి పది నిమిషాల పాటు సన్నని మంటపై ఉడికించాలి. టమాట ముక్కలు, పెరుగు, చిన్నగా తుంచిన వేయించిన ఎండు మిర్చి వేసి తగినన్ని నీళ్లు పోసి మూతపెట్టి నలభై నిమిషాలపాటు సన్నని మంటపై ఉడికించాలి. నూనె పైకి తేలాక తొక్కతీసిన ఆలుగడ్డ ముక్కలు, తగినంత ఉప్పు, పచ్చిమిర్చి ముక్కలు వేసి మరిన్ని నీళ్లుపోసి మరో పావుగంటపాటు ఉడికించాలి. చివరగా కొత్తిమీర తురుము వేసిదించుకుంటే నోరూరించే ఆలూ కీమా సిద్ధం. □

## శంబాల తరువాత సందీప్ కిషన్‌తో షైనింగ్ పిక్చర్స్



శంబాల బ్లాక్ బస్టర్ తరువాత దర్శకుడు యుగంధర్ ముని, నిర్మాతలు మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు మళ్లీ ఓ అద్భుతాన్ని సృష్టించేందుకు రెడీ అయ్యారు. శంబాల తరువాత దర్శక, నిర్మాతలు కలిసి ఎటువంటి ప్రాజెక్ట్ చేస్తారా? అని అంతా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. ఆ ఎదురుచూపుకి సమాధానంగా సందీప్ కిషన్‌తో ఓ భారీ పాన్ ఇండియా సోషియో ఫాంటసీ మూవీని మేకర్స్ ప్లాన్ చేశారు. ఈ సినిమా ప్రకటన కోసం ఓ క్రేజీ కాన్సెప్ట్ పోస్టర్‌ను వదిలారు. ఈ పోస్టర్‌లో ఒక సింహం, తోడేలు కనిపిస్తున్నాయి. యుద్ధభూమి బ్యాక్ గ్రౌండ్‌లో సింహం, తోడేలు మధ్య ఒక పురాతన ఖడ్గం ప్రకాశిస్తూ అలా నిటారుగా నిల్చుని ఉంది. కొన్ని యుద్ధాలు ఎప్పటికీ ముగియవు. కొంతమంది రాజులు ఎప్పటికీ మరణించర్సు అనే క్యాప్షన్ చూస్తే ఈ చిత్రం ఏ రేంజ్‌లో ఉండబోతోందో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం దర్శక, నిర్మాతలు సక్సెస్ ఫుల్ హీరో సందీప్ కిషన్‌ను ఎంచుకున్నారు. ఈ సోషియోఫాంటసీ థ్రిల్లర్‌తో ఒక సరికొత్త ప్రపంచంలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. ఇది దర్శకుడు యుగంధర్ ముని, నిర్మాతలు మహీధర్ రెడ్డి, రాజశేఖర్ కలిసి చేస్తున్న రెండో ప్రాజెక్ట్. ఈసారి సృజనాత్మక, సాంకేతిక ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా ఈ సినిమాని రూపొందించేందుకు రెడీగా ఉన్నారు. ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారు. ఇది సందీప్ కిషన్ కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని అంటున్నారు.

## ఏప్రిల్ 17న వస్తున్న తిమ్మరాజుపల్లి టీవీ



న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్ తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా తిమ్మరాజుపల్లి టీవీ. తేజ వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్స్ గా పరిచయమవుతున్నారు. తిమ్మరాజుపల్లి టీవీ చిత్రంతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా ఏప్రిల్ 17న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్‌లో ఖిఖితిమ్మరాజుపల్లి టీవీఖిఖి సినిమా గ్రాండ్ రివీల్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటుడు తేజ విహాన్ మాట్లాడుతూ ఇలా కొత్త వాళ్లతో మూవీ చేసి వాళ్లను ప్రోత్సహించాలనేది కిరణ్ అన్న కల. ఆయన ఎస్ ఆర్ కల్యాణమండపం సినిమా రిలీజ్ ముందే కొత్త వాళ్లతో మూవీ చేయాలని నిర్ణయించుకున్నారు. నటుడు అనిల్ మాట్లాడుతూ తిమ్మరాజుపల్లి టీవీ చిత్రంలో వరదరాజులు అనే క్యారెక్టర్ చేశాను. ఇది నెగెటివ్ గా ఉండే పాత్ర. ఈ సినిమాలో నటించే అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్స్‌కు, కిరణ్ గారికి థ్యాంక్స్ అన్నారు.

## తెర

## డైమండ్ డెకాయిట్ ఆడియో ఫంక్షన్



తెలుగు తెరపై సరికొత్త కాన్సెప్ట్‌తో రూపొందిన ఎమోషనల్ రివెంజ్ డ్రామా డైమండ్ డెకాయిట్. పార్థ గోపాల్ నిర్మాణంలో, దర్శకుడు సూర్య జి యాదవ్ దర్శకత్వంలో, పార్థ గోపాల్ మేఘన జంటగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆడియో విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ఓ వినూత్న పోటీకి తెర లేపింది.

అత్యుత్తమ ప్రదర్శన చేసిన వారికి:
మొదటి బహుమతి – 1,00,000
రెండవ బహుమతి – 50,000

కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించదానికి ఈ ఛాలెంజ్ ను ప్రకటించామని చిత్ర యూనిట్ తెలిపింది.

ఈ సందర్భంగా తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ఎన్. ఆదిత్య మాట్లాడుతూ.. సినిమా పాటలు ఎంతో ఆకట్టుకున్నాయి. చిత్ర నిర్మాత, హీరో పార్థ గోపాల్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

## విష్ణు మంచు రిలీజ్ చేసిన విజయ్ ఆంటోని వంద దేవుళ్లు ఫస్ట్ లుక్



మల్టీ టాలెంటెడ్ విజయ్ ఆంటోని, దర్శకుడు శశి కాంబోలో వచ్చిన బిచ్చగాడు చిత్రం ఎన్ని రికార్డుల్ని క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మళ్లీ ఇన్నేళ్ల తరువాత ఈ కాంబో కలిసి వచ్చింది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వంద దేవుళ్లు అనే చిత్రం రాబోతోంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజనేయులు జవ్వాజి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. తాజాగా డైనమిక్ స్టార్ విష్ణు మంచు ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ ఎంతో ఇంటెన్స్‌గా కనిపిస్తోంది. చెరుకు తోటలో విజయ్ ఆంటోనీ కత్తి పట్టుకున్న తీరు, వెనకాలే స్వాసిక మాసీ లుక్ అదిరిపోయింది. విజయ్ ఆంటోని ఇందులో రా అండ్ రస్టిక్ పాత్రని పోషిస్తున్నట్టుగా అనిపిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేస్తూ చిత్రయూనిట్‌కు విష్ణు మంచు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

## ఘనంగా అరెరే.. అరెరే.. మ్యూజిక్ వీడియో ఆల్బమ్ విడుదల



హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో సింగర్, నటి దియా అందించిన అరెరే.. అరెరే..మ్యూజిక్ వీడియో ఆల్బమ్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. బటర్‌ఫ్లై మ్యూజిక్ బ్యానర్‌పై రూపొందిన ఈ మ్యూజిక్ వీడియో విడుదల వేడుకకు సినీ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ఎన్. ఆదిత్య, హీరో పూరి ఆకాష్, సినీ ప్రముఖులు సమీర్, సాగర్, ప్రముఖ సంగీత దర్శకుడు రఘు కుంచె, నటుడు, మిమిక్రి శివారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు ఆడియోను విడుదల చేసి చిత్రబృందానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ఎన్. ఆదిత్య మాట్లాడుతూ..దియా ఒక వండర్‌ఫుల్ టాలెంట్. ఈ అరెరే.. అరెరే.. మ్యూజిక్ ఆల్బమ్ చాలా హృద్యంగా ఉంది. ఆమె గాత్రం, నటన రెండింట్లోనూ ప్రతిభ స్పష్టంగా కనిపిస్తోంది.

రఘు కుంచె మాట్లాడుతూ..ఇది డిజిటల్ యుగం. ప్రతిభ ఉన్నవారు అవకాశాల కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదు. తమ టాలెంట్‌తోనే ముందుకు రావచ్చు. దియా అలాంటి ప్రతిభావంతురాలు. నటి, సింగర్ దియా మాట్లాడుతూ..

ఈ ఆల్బమ్ రూపుదిద్దుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నా మీద నమ్మకం ఉంచి ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసిన టీమ్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

## డెకాయిట్ జైన్ మేరీ ఖాన్ ఫస్ట్ లుక్



బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ ఇప్పుడు కొత్త అవతార్ లో డెకాయిట్‌ఖితో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో శేష్ తొలిసారిగా మాస్, రగ్గడ్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నారు. షానియల్ డియో ఈ సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ కజిన్ బ్రదర్ కుమార్తె జైన్ మేరీ ఖాన్ తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేస్తోంది. జైన్ మారీ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఖాకీ యూనిఫామ్‌లో భుజాలపై స్టార్ ఎపాలెట్స్, హోల్స్టర్ బెల్ట్‌తో తుపాకీ పట్టుకుని ముందుకు గురిపెట్టిన ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా కనిపిస్తోంది. ఈ పోస్టర్‌ను చూసిన ఆమిర్ ఖాన్ వెంటనే స్పందించి అభినందనలు తెలుపుతూ మొత్తం టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మెసేజ్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హిందీ ప్రేక్షకుల్లో సినిమాకు మరింత హైప్‌ను తెచ్చింది. సుప్రియా యార్లగడ్డ నిర్మాణంలో, సునీల్ నారంగ్ సహనిర్మాతగా అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందుతున్న డెకాయిట్‌కి స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. సినిమాటో గ్రాఫర్ దనుష్ భాస్కర్ రగ్డ్ విజువల్స్‌ను అందిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో బ్లాక్ బస్టర్ ఆల్బమ్ అందిస్తున్నారు. గ్యాని అందించే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకు ఎమోషన్ మరింతగా పెంచనుంది.

ఆట

# సన్ రైజింగ్ హైదరాబాద్




ఇషాన్ కిషన్

*ఇండియన్ రిచ్ క్రికెట్ లీగ్ ఐపీఎల్ టైటిల్ ఫేవరెట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒకటి. 2013లో లో ఇంట్రీ ఇచ్చిన సన్ రైజర్స్ 2016లో ఛాంపియన్‌గా నిలిచింది. 2018, 2024లో ఫైనల్ చేరినా తృటిలో కప్ మిస్సయింది. టాప్ సిక్స్‌లో అందరూ మ్యాచ్‌విన్నర్లే కాబట్టి ఈసారి భారీ ఆశలతో బరిలోకి దిగుతున్నది. ట్రావిడ్ హెడ్, అభిషేక్, ఇషాన్ కిషన్‌తో టాప్ ఆర్డర్... క్లాసెన్, నితీష్ రెడ్డి, లివింగ్ స్టోన్ రూపంలో మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. ఆల్‌రౌండర్లు అదనపు బలం. బౌలింగ్ కొంచెం బలహీనంగా ఉన్నా సన్ రైజర్స్ హైరదాబాద్‌ను ప్రమాదకర జట్లలో ఒకటిగా పరిగణిస్తున్నారు.*

## దుమ్మురేపే బ్యాటింగ్ బౌలింగే అసలు పరీక్ష

**(వార్త క్రీడా విభాగం)** సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఈసారి అత్యంత ప్రమాదకర జట్లలో ఒకటిగా పేరుగాంచింది. దూకుడు బ్యాటింగ్, మ్యాచ్‌గెలిపించే బౌలింగ్ సమన్వయంతో జట్టు సమతుల్యంగా ఉంది. ఈ జట్టులో 3 కీలక ఆటగాళ్లు ప్రత్యేకంగా నిలుస్తున్నారు. వీరే జట్టుకు ప్రధాన బలం.

**అగ్రెసివ్ ఓపెనింగ్**

సన్‌రైజర్స్‌కు ఏ జట్టుకు లేని విధంగా అగ్రెసివ్ ఓపెనర్లు సొంతం. అభిషేక్ శర్మ ప్రస్తుతం అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. ప్రారంభంలోనే వేగంగా పరుగులు సాధించి ప్రత్యర్థి జట్టుపై ఒత్తిడి పెంచుతాడు. తన దూకుడు ఆటతీరుతో మ్యాచ్ గమనాన్ని పూర్తిగా మార్చగలడు. అతని ధైర్యం, స్థిరత్వం జట్టుకు గొప్ప బలం. గత ఐపీఎల్ సీజన్‌లో 193కు పైగా స్ట్రయిక్ రేట్‌తో 439 రన్స్ సాధించాడు. పంజాబ్ కింగ్స్‌పై 55 బంతుల్లో 141 రన్స్ ఇన్నింగ్స్ ఐపీఎల్ 2025కే హైలైట్. ప్రపంచకప్ ఫైనల్‌తో మునుపటి ట్రాక్ అందుకున్న అభిషేక్ బ్యాట్ ఝుళిపిస్తే ఎంతటి బౌలరైనా ఢమాలే. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్. ఈ ఆస్ట్రేలియన్ క్రీజ్‌లో కుదురుకుంటే ఇక అంతే. వేగంగా పరుగులు వచ్చి పడాల్సిందే. గత ఐపీఎల్‌లో 162 స్ట్రయిక్ రేట్‌తో 374రన్స్ సాధించాడు. టాప్ త్రిలో ఉన్న మరో బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్. గత ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై సెంచరీతో సహా మొత్తం 354రన్స్ చేశాడు. ప్రపంచకప్‌లో ఇషాన్ జోరు చూసిన వారందరూ ఐపీఎల్‌లో ఇషాన్‌ను ఆపడం కష్టమేనని తేల్చేస్తున్నారు. కెప్టెన్‌గా కొత్త బాధ్యతలు మోస్తున్న ఇషాన్.. ఫస్ట్‌డౌన్‌లో సుటబుల్. మిడిల్ ఓవర్లలో నిలబడి అవసరమైన సమయంలో వేగంగా పరుగులు సాధించగలడు. జట్టును ముందుకు నడిపించే శక్తి అతనికి ఉంది.

**క్లాసెన్ కొండంత అండ**

మోస్ట్ వాల్యూబుల్ సౌతాఫ్రికాప్లేయర్ హెన్రిచ్ క్లాసెన్... స్లాగ్ ఓవర్లలో మ్యాచ్‌ను మార్చగల ఆటగాడు. స్పిన్‌ను చీల్చి చెండాడగలడు. కొన్ని బంతుల్లోనే భారీ పరుగులు సాధించగలడు. అతని దూకుడు ఆటతీరు జట్టుకు విజయాన్ని అందించే కీలక అంశం. క్లాసెన్ గత ఐపీఎల్‌లోనూ జోరు చూపాడు. 172 స్ట్రయిక్ రేట్‌తో ఏకంగా 487 రన్స్ సాధించాడు. సన్ రైజర్స్‌కు క్లాసెన్, నితిష్ రెడ్డి, లివింగ్ స్టోన్ రూపంలో పటిష్టమైన మిడిల్ ఆర్డర్ ఉంది. గత ఐపీఎల్‌లో ఆర్సీబీకి ఆడిన ఇంగ్లాండ్ ప్లేయర్ లివింగ్‌స్టోన్ ను వేలంలో సన్‌రైజర్స్ 13కోట్లు వెచ్చింది తీసుకుంది. సూపర్ ఆల్‌రౌండర్ అయిన లివింగ్‌స్టోన్ ధనాధన్ బ్యాటింగ్‌తో పాటు ఉపయుక్త స్పిన్నర్‌కు జట్టుకు లాభం.

**ఎస్‌ఆర్‌హెచ్ జట్టు(అంచనా)**

ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్(కెప్టెన్, హెన్రిచ్ క్లాసెన్, నితిష్ కుమార్‌రెడ్డి, లివింగ్‌స్టోన్, అనికేత్ వర్మ, హర్షల్ పటేల్, జైదేవ్ ఉనద్కత్, ఇషాన్ మలింగ, హర్ష్ దూబే.

**బౌలింగ్‌పైనే బెంగ**

సన్‌రైజర్స్ బ్యాటింగ్ పటిష్టంగానే ఉన్నా బౌలింగ్ ఆందోళన రేపుతోంది. పాట్ కమిన్స్ గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడంతో పేస్ అటాక్ బలహీనంగా మారింది. వెటరన్ పేసర్ జయ్‌దేవ్ ఉనద్కత్, శ్రీలంక ప్లేయర్ మలింగపైనే బౌలింగ్ భారం. బౌలింగ్ డిపార్ట్‌మెంట్ మెరుగవాల్సి ఉంది.

**స్థిరంగా రాణిస్తేనే కప్**

ఐపీఎల్ 2026 ప్రారంభం నుంచి స్థిరమైన ప్రదర్శన జట్టును సన్‌రైజర్స్‌ను విజేతగా నిలబెట్టే అవకాశం ఉంది. ఈసారి గత తప్పులను సరిదిద్దుకుని ముందుకు సాగితే జట్టు కప్ గెలిచే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. హైదరాబాద్ జట్టు ఈసారి ఆశాజనకంగా కనిపిస్తోంది. టాప్ ఆర్డర్ ఫామ్ కొనసాగిస్తే జట్టు విజయం సాధించడం కష్టమేమీ కాదు.




అభిషేక్ శర్మ ధనాధన్‌పై ఆశలు



# కివీస్‌పై సౌతాఫ్రికా గెలుపు

**వెల్లింగ్టన్:** న్యూజిలాండ్, సౌతాఫ్రికాల మధ్య జరుగుతున్న టీ20 సిరీస్ రసవత్తరంగా మారింది. వెల్లింగ్టన్‌లో జరిగిన నాలుగో టీ20లో దక్షిణాఫ్రికా 19 పరుగులతో గెలుపొందింది. దీంతో 5మ్యాచ్‌ల సిరీస్‌లో 2-2తో రెండు జట్లు సమంగా నిలిచాయి. తొలుత బ్యాటింగ్‌చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 164 రన్స్ చేసింది. ఎస్తర్‌హూజెన్ (36బంతుల్లో 57) 7 ఫోర్లు, 3 సిక్సర్లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, రుబిన్ హెర్మన్ (28 నాటౌట్), టోనీ డి జోర్జి (23) రాణించారు. కివీస్ బౌలర్లలో కైల్ జేమీసన్2వికెట్లు పడగొట్టాడు. అనంతరం 165 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 18.5 ఓవర్లలో145 పరుగులకు ఆలౌటైంది. టిమ్ రాబిన్‌సన్ (22 బంతుల్లో 32) టాప్ స్కోరర్‌గా నిలవగా, డేన్ క్లైవర్ (26) పర్వాలేదనిపించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో గెరాల్డ్ కొయెట్జీ 3 వికెట్లు పడగొట్టగా, బార్ట్‌మన్, సుబ్రెయన్, కేశవ్ మహరాజ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు. అర్ధ సెంచరీతో మెరిసిన ఎస్తర్ హుజెన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నాడు.

టాస్ గెలిచిన సౌతాఫ్రికాకు ఆదిలోనే షాక్ తగిలింది. వియాన్ ముల్డర్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత టోనీ డిజార్జి, హుజిన్‌లు రెండో వికెట్‌కు 81పరుగులు జోడించి సఫారీ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. టోనీ ఔటైన తర్వాత ఈజులోకి వచ్చిన రుబిన్ హెర్మన్ ధాటిగా ఆడాడు. ఎస్తర్‌హుజిన్ పెవిలియన్ చేరిన తర్వాత ఇన్నింగ్స్ చివర్లో జాసన్ స్మిత్, డియాన్ ఫెరస్టర్‌లు బ్యాట్ ఝులిపించడంతో సౌతాఫ్రికా గౌరప్రదమైన స్కోరు సాధించింది. అనంతరం ఛేదనలో ఆది నుంచే తడబడిన న్యూజిలాండ్ ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య నిర్ణయాత్మక చివరి టీ20 మ్యాచ్ బుధవారం జరగనుంది.




కొయెట్జీ 3 వికెట్లు

# రివ్వున దూసుకుపోతున్న అతికా

**ఢిల్లీ:** వేగంగా దూసుకుపోయే ఫార్ములావన్‌లో పురుషులదే ఆధిక్యం. ఈ రంగంలోనూ మహిళా రేసర్లు దూసుకువస్తున్నారు. అందునా భారత్‌కు చెందిన 11 ఏళ్ల అతికామిర్ కార్‌రేసింగ్‌లో సంచలనాలు సృష్టిస్తోది. తన తొలి ప్రయత్నంలోనే రేస్ కార్టింగ్‌లో అంచనాలకు మించి రాణించింది. అద్భుతమైన రేసింగ్‌నైపుణ్యంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం భారత్ తరఫున అతికా మిర్ ప్రపంచ వేదికపై అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న భారతీయ కార్టర్‌గా నిలుస్తోంది. జమ్మూకశ్మీర్‌కు చెందిన అతికా మిర్ ప్రస్తుతం దుబాయ్‌లో నివసిస్తోంది. అతికా రేసింగ్ కుటుంబం నుంచి వచ్చింది. ఆమె తండ్రి ఆసిర్ మిర్ భారత మొట్టమొదటి జాతీయ కార్టింగ్ చాంపియన్. 2021లో అబుదాబిలో జరిగిన ఫార్ములా వన్ సీజన్ ఫైనల్లో లూయిస్ హామిల్టన్, వెర్ స్టాపెన్‌ల మధ్య జరిగిన టైటిల్ పోరును చూసిన తర్వాత అతికా మిర్ రేసింగ్‌పై ఇష్టాన్ని పెంచుకుంది. తండ్రి ప్రోత్సహంతో కార్టింగ్‌లో రివ్వున దూసుకువచ్చింది. నమ్మకం, ఆత్మవిశ్వాసం ఇవాళ తనను రేసింగ్‌ను కెరీర్‌గా ఎంచుకునేలా చేశాయి. ఫార్ములా 1ను చేరుకోవడమే అంతిమ లక్ష్యమని అతికా మిర్ పేర్కొంది. ప్రస్తుతం ఇటలీలో రేసింగ్ చేస్తున్నట్లు అతికా మిర్ తెలిపింది.




# టాప్ కంపెనీల్లో లక్ష కోట్ల మార్కెట్ క్యాప్ కోత

**ముంబయి, మార్చి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు గడిచిన వారం ఫ్లాట్‌గా ముగిసినప్పటికీ దేశంలోని అత్యంత విలువైన కంపెనీలలో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ భారీ నష్టాలను చవిచూసింది. టాప్10 కంపెనీలలో ఐదు సంస్థలు కలిపి ఏకంగా లక్ష కోట్ల రూపాయలకు పైగా మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను కోల్పోయాయి. ఈమొత్తంలో అధికవాటా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌దే కావడం గమనార్హం. గత వారంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ విలువ ఏకంగారూ. 56,124.48 కోట్లు పతనమైంది. దీంతో ఆ సంస్థ మార్కెట్ క్యాప్ రూ.12,01,267.28 కోట్లకు తగ్గింది. ఇదే బాటలో హిందుస్థాన్ యూనిలీవర్ రూ. 18,009.62 కోట్లు, బజాజ్ ఫైనాన్స్ రూ. 15,338.42కోట్లు నష్టపోయాయి. వీటితో పాటు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రూ.7,127.63 కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్ రూ. 6,171.72 కోట్లు చొప్పున తమ మార్కెట్ విలువను కోల్పోయాయి. ఈ ఐదు కంపెనీల మొత్తం నష్టం రూ. 1,02,771.87 కోట్లుగా నమోదైంది. బీఎస్‌ఈ సెన్సెక్స్ కేవలం 30.96 పాయింట్లు (0.04 ), ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 36.6 పాయింట్లు (0.15 ) మాత్రమే నష్టపోయి ఫ్లాట్‌గా ముగిశాయి. మార్కెట్ ట్రెండ్‌పై రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (రీసెర్చ్) అజిత్ మిశ్రా స్పందిస్తూ మార్కెట్లు నెగటివ్ ధోరణితో ఫ్లాట్‌గా ముగిశాయని తెలిపారు. వారం మొదటి మూడు సెషన్లలో సానుకూలంగా ఉన్నప్పటికీ, గురువారం నాటి భారీ పతనం ఆ లాభాలను తుడిచిపెట్టిందని, చివరి రోజు మార్కెట్ ఒడుదొడుకులకు లోనైందని ఆయన వివరించారు. ఒకవైపు కొన్ని దిగ్గజాలు నష్టపోగా, మరోవైపు కొన్ని కంపెనీలు బలమైన లాభాలను ఆర్జించాయి. భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ గరిష్ఠంగా రూ. 24,462.03 కోట్లు పెరిగి రూ. 10,52,893.75 కోట్లకు చేరింది. ప్రభుత్వరంగ దిగ్గజం ఎస్‌బీఐ కూడారూ. 10,707.52కోట్లు లాభపడి, తన మార్కెట్‌క్యాప్‌ను రూ. 9,76,968.57 కోట్లకు పెంచుకుంది.




# ట్రంప్ క్రిప్టో బిజినెస్ రూ.6700 కోట్ల లాభాలు

**వాషింగ్టన్, మార్చి 22:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుటుంబానికి చెందిన క్రిప్టోకరెన్సీ వ్యాపారం కేవలం ఆరు నెలల వ్యవధిలోనే కళ్లు చెదిరే లాభాలు ఆర్జించింది. సుమారు 6,700 కోట్లు ఆర్జించినట్లు బిజినెస్ నిపుణులు చెపుతున్నారు. దశాబ్దాలుగా ట్రంప్ ఆర్గనైజేషన్‌కు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న రియల్ ఎస్టేట్, గోల్ఫ్ కోర్సుల ఆదాయాన్ని కూడా ఈ క్రిప్టో వ్యాపారం అధిగమించింది.

ట్రంప్ కుటుంబానికి చెందిన వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ అనే సంస్థ ఈ ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో 463మిలియన్ డాలర్లు కంపెనీ టోకెన్ల విక్రయాల ద్వారా రాగా, ట్రంప్ పేరుతో ఉన్న ఒక మెమెకాయిన్ ద్వారా మరో 336 మిలియన్ డాలర్లు సమకూరాయి. ఈ టోకెన్ల అమ్మకాల ద్వారా వచ్చే నికర లాభంలో ట్రంప్ కుటుంబ సంస్థకు 75 శాతం వాటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భారీ లాభాల కన్నా ఈ సంస్థలో పెట్టుబడులు పెట్టిన వారి వివరాలు ఇప్పుడు తీవ్ర వివాదానికి, అనుమానాలకు దారితీస్తున్నాయి. ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ముందే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జాతీయ భద్రతా సలహాదారు షేక్ తహ్నూన్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు చెందిన ఒక సంస్థ ఇందులో 49 శాతం వాటాను 500 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడం సంచలనం సృష్టిస్తోంది. క్రిప్టో వ్యాపారి జస్టిన్ సన్ భారీగా ట్రంప్ టోకెన్లు కొనడం, ఆ తర్వాత ఆయనపై అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ దర్యాప్తును నిలిపివేయడం కూడా చర్చనీయాంశంగా మారింది. అధ్యక్షుడిగా ఉంటూనే, తన కుటుంబ వ్యాపారంలోకి విదేశీ ప్రభుత్వాలు, ప్రముఖుల నుంచి భారీగా నిధులు రావడం ప్రయోజనాల ఘర్షణకు దారితీస్తుందని నైతిక నిపుణులు, ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ట్రంప్ ప్రభుత్వం క్రిప్టో రంగానికి అనుకూలంగా తీసుకుంటున్న నిర్ణయాల వెనుక ఈ పెట్టుబడుల ప్రభావం ఉండొచ్చని సెనేటర్ ఎలిజబెత్ వారెన్ వంటి నేతలు విమర్శిస్తున్నారు.






'పాన్' తప్పనిసరిచేస్తూ..

# కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, మార్చి 22:** ఆదాయపు పన్ను నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. ముఖ్యంగా సామాన్యులకు, మధ్యతరగతి వర్గాలకు ఊరటనిస్తూ స్థిరాస్తి కొనుగోళ్లలో పాన్ కార్డు కనీస పరిమితిని భారీగా పెంచింది. ఇప్పటివరకు రూ.10 లక్షలు దాటిన ప్రతి ఆస్తి లావాదేవీకి పాన్ తప్పనిసరి కాగా మారిన నిబంధనల ప్రకారం ఆ పరిమితిని రూ.20 లక్షలకు పెంచుతున్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తెలిపింది.

నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు, ఫ్లాట్లు లేదా ఉమ్మడి అభివృద్ధి ఒప్పందాలు (రిడీతి) చేసుకునే వారికి ఈ నిర్ణయం పెద్ద ఊరటనిస్తుంది. పెరిగిన భూముల ధరలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఏప్రిల్ 1, 2026 నుంచి ఈ కొత్త ఆదాయపు పన్ను నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఆస్తి కొనుగోళ్లతో పాటు ఇతర ఆర్థిక లావాదేవీల్లోనూ కీలక సవరణలు జరిగాయి. ఇదివరకు కార్లు కొంటే ధరతో సంబంధం లేకుండా పాన్ అడిగేవారు.

ఇకపై ద్విచక్ర వాహనాలతో సహా ఏ మోటారు వాహనమైనా దాని ధర రూ.5 లక్షలు మించితేనే పాన్ ఇవ్వాల్సి ఉంటుంది. బ్యాంక్ ఖాతాల్లో ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలు అంతకంటే ఎక్కువ నగదు జమ చేసినా లేదా విత్‌డ్రా చేసినా ఇకపై పాన్ వివరాలు సమర్పించాలి. హోటల్ బిల్లులు, రెస్టారెంట్లు లేదా ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు చేసే చెల్లింపుల పరిమితిని రూ.50 వేల నుంచి రూ.1 లక్షకు పెంచారు. ఇన్సూరెన్స్ రంగంలో పారదర్శకత కోసం ఇకపై ప్రతి పాలసీ కొనుగోలుకు పాన్ తప్పనిసరి చేశారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.